ప్రకటనల కోసం సంప్రదించండి
98483 28698

తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
Estd : 2002
# జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం 31.12.2024 | సంపుటి : 11 సంచిక : 173 | పేజీలు : 12 వెల: రూ. 4/-
RNI NO.TELTEL / 2013 /50370




తెలంగాణ | Simultaneously Published from Hyderabad & Karimnagar | ఎడిటర్ : ఎం.ఎం. రహమాన్



# మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి



## తెలంగాణ శాసనసభ ఏకగ్రీవ తీర్మానం.. మాజీ ప్రధానికి ఘన నివాళి

### ఫైనాన్షియల్ డిస్ట్రిక్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం: సీఎం రేవంత్

- దేశ ఆర్థిక వ్యవస్థకు మన్మోహన్ ఊపిరులూదారు
- ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు
- శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడి
- ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసింది : డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క
- రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ : మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి
- భారత దేశాభివృద్ధికి అనేక గొప్ప ఆర్థిక విధానాలు తెచ్చిన ఘనత ఆయనది : శ్రీధర్‌బాబు



హైదరాబాద్(జనంసాక్షి):దివంగత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ ఆర్థిక సంస్కరణల రూపశిల్పి అని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కొనియాడారు. మన్మోహన్ మృతి నేపథ్యం లో తెలంగాణ శాసనసభ ప్రత్యేక సమావేశంలో ఆయన సంతాప తీర్మానం ప్రవేశపెట్టి మాట్లాడారు.మన్మోహన్ సింగ్ దేశానికి విశిష్ట సేవలు అందించారని రేవంత్ గుర్తుచేశారు. కేంద్ర ఆర్థిక శాఖ సలహాదారుగా, ఆర్బీఐ గవర్నర్‌గా పని చేశారని చెప్పారు. ప్రణాళిక సంఘం డిప్యూటీ ఛైర్మన్‌గా, కేంద్ర ఆర్థిక మంత్రిగా, ప్రధానిగా దేశానికి సేవలందించారని పేర్కొన్నారు. 1991-96 మధ్య దేశ ఆర్థిక వ్యవస్థకు ఆయన ఊపిరిలూదారని సీఎం వివరించారు."మన్మోహన్ సింగ్ ప్రధానిగా ఉన్నప్పుడు తెలంగాణ ఏర్పాటుకు మార్గం సుగమం అయింది. 2014లో ఆంధ్రప్రదేశ్ పునర్వ్యవస్థీకరణ చట్టాన్ని పార్లమెంటు ఆమోదించింది. ఎన్నో ఏళ్ల పోరాట ఫలితంగా తెలంగాణ ఏర్పడింది. మన్మోహన్ సింగ్ ఎల్‌పీజీ విధానాలతో భారత ఆర్థిక వ్యవస్థను స్థిరంగా నిలిపారు. 2004-14 మధ్య ప్రధానిగా అనేక సామాజిక కార్యక్రమాలు మిగతా 2లో..

### ఒత్తిళ్లకు తలొగ్గక ఉద్యమానికే మద్దతిచ్చారు: కేటీఆర్

**దేశ ఆర్థిక వ్యవస్థకు దశ,దిశ చూపిన దార్శనికుడు**

హైదరాబాద్(జనంసాక్షి): మన్మోహన్ సింగ్ గొప్పతనం, సామర్థ్యం, జ్ఞానాన్ని ముందుగా గుర్తించిన వ్యక్తి తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు అని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, సిరిసిల్ల ఎమ్మెల్యే కేటీఆర్ అన్నారు. గొప్ప మిగతా 2లో..

# తెలంగాణ ప్రభుత్వ కార్యక్రమాల్లో భాగస్వామ్యమవుతాం

**మైక్రోసాఫ్ట్ సీఈవో సత్యనాదెళ్ల • హైదరాబాద్ ఐటీ అగ్రగామికి మైక్రోసాఫ్ట్ మద్దతివ్వాలి**
**ఐటీ దిగ్గజాన్ని కోరిన సీఎం రేవంత్ రెడ్డి • ఫ్యూచర్‌సిటీలో పెట్టుబడులకు వినతి**



హైదరాబాద్(జనంసాక్షి): తెలంగాణలో ముఖ్యంగా హైదరాబాద్‌లో మరిన్ని పెట్టుబడులు పెట్టాలని మైక్రోసాఫ్ట్ సిఇవో సత్యనాదెళ్లను సిఎం రేవంత్ రెడ్డి కోరారు. మైక్రోసాఫ్ట్ సీఈవో సత్య నాదెళ్లతో సీఎం రేవంత్‌రెడ్డి సమావేశమయ్యారు. సత్య నాదెళ్లను ఆయన నివాసంలో మంత్రులు శ్రీధర్‌బాబు, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, సీఎస్ మర్యాదపూర్వకంగా కలిశారు. స్కిల్ యూనివర్సిటీలో మైక్రోసాఫ్ట్ భాగస్వామ్యం, ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ ప్రతిపాదనలు.. ఏఐ సిటీలో ఆర్‌అండ్‌డీ ఏర్పాటుకు సహకారంపై చర్చించారు. క్లౌడ్ కంప్యూటింగ్‌లో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చర్చిస్తూ.. క్లౌడ్ కంప్యూటింగ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్‌లో కీలక పాత్ర పోషించాలని సీఎం కోరారు. ఓపెన్ ఏఐ నుంచి ఉచిత క్రెడిట్ ఇవ్వాలని మైక్రోసాఫ్ట్ సీఈవోకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో నాలుగు డేటా సెంటర్లు, హైదరా బాద్ కేంద్రంగా విస్తరణ తదితర అంశాలపై సీఎం చర్చించారు. ఐటి సెక్రటరీ జయేష్ రంజన్ కూడా వీరివెంట సీఈవో సత్యనాదెళ్లను కలిశారు. సత్య నాదెళ్ల వ్యక్తిగత పర్యటన కోసం ఇండియాకు వచ్చారు. ఆయన స్వస్థలం హైదరాబాద్. బంజారాహిల్స్ లోని ఆయన నివాసంలో ఉన్న సత్య నాదెళ్ల ఉన్నారు. ఆయ నను అధికారికంగా కాకుండా మర్యాదపూర్వకంగా ప్రభుత్వ పెద్దలు కలిసినట్లుగా తెలుస్తోంది. హైదరాబా ద్‌లో సాఫ్ట్ వేర్ రంగ అభివృద్ధి కోసం సత్యనాదెళ్ల సూచనలు, సలహాలను ముఖ్యమంత్రి అడిగినట్లుగా తెలుస్తోంది. సత్య నాదెళ్ల హైదరాబాద్‌లో చదువుకుని ఉన్నత చదువుల కోసం అమెరికా వెళ్లారు. హైదరాబాద్ మైక్రోసాఫ్ట్ .. మిగతా 2లో..

**భారత అంతరిక్ష రంగంలో నూతన ఒరవడికి శ్రీకారం..**

# స్పేడెక్స్ ప్రయోగం విజయవంతం

**నిప్పులు చిమ్ముతూ నింగికెగసిన పీఎస్ఎల్వీ- సీ60 రాకెట్**
**విజయవంతంగా నిర్ణీత కక్ష్యలోకి టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాలు**



**రెండు వ్యోమ నౌకలు స్వతంత్రంగా ఏకకాలంలో డాకింగ్ అయ్యేలా ఇస్రో బృహత్తర ప్రణాళిక**




రెండు ఉపగ్రహాలు స్వతంత్ర్యంగా డాకింగ్(కలిసే) దృశ్యం

శ్రీహరికోట(జనంసాక్షి): భారత అంతరిక్ష పరిశోధన సంస్థ (ఇస్రో) చేపట్టిన పీఎస్ఎల్వీ-సీ60 ప్రయోగం విజయవంతమైంది. శ్రీహరికోట లోని సతీశ్ ధవన్ స్పేస్ సెంటర్ నుంచి నింగిలోకి దూసుకెళ్లిన వాహ కనౌక.. టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాలను నిర్ణీత కక్ష్యలోకి ప్రవేశపెట్టింది. సరిగ్గా సోమవారం రాత్రి 10 గంటల 15 సెకెన్లకు నిప్పులు చిమ్ముతూ మొదటి ప్రయోగ వేదిక నుంచి నింగిలోకి దూసుకెళ్లింది. స్పేస్ డాకింగ్ ఎక్స్‌పెరిమెంట్ (స్పేడెక్స్) పేరిట జంట ఉపగ్రహాలను భూ కక్ష్యలో అనుసంధానం చేసే బృహత్తర ప్రయోగాన్ని ఇస్రో చేపట్టింది. అంతరిక్షంలోనే వ్యోమనౌకలను డాకింగ్, అన్ డాకింగ్ చేయగల సాంకేతిక అభివృద్ధే లక్ష్యంగా ఈ ప్రయోగం చేపట్టింది. పీఎస్ఎల్వీ ద్వారా ప్రయోగించిన రెండు చిన్న వ్యోమ నౌకలను అంతరిక్షంలోనే ఒక దానితో ఒకటి డాకింక్ చేయించడం మిగతా 2లో..

**అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్..**

# తీర్పు జనవరి 3కి వాయిదా




హైదరాబాద్(జనంసాక్షి): సంధ్య థియేటర్ తొక్కిసలాట కేసులో సినీనటుడు అల్లు అర్జున్ దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌పై నాంపల్లి కోర్టులో విచారణ జరిగింది.బెయిల్ ఇవ్వొద్దంటూ చిక్కడపల్లి పోలీసులు కౌంటర్ దాఖలు చేశారు. అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు బెయిల్ మంజూరు చేయాలంటూ వాదనలు వినిపించారు. ఇరుపక్షాల వాదనలను ముగించిన కోర్టు.. తీర్పును జనవరి 3కి వాయిదా వేసింది. వాదనల సందర్భంగా పలు అంశాలను అల్లు అర్జున్ తరపు న్యాయవాదులు కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. సంధ్య థియేటర్ ఘటనకు, అల్లు అర్జున్‌కు ఎలాంటి సంబంధం లేదని తెలిపారు. మిగతా 2లో..

# ఈడీ నోటీసు అందింది

**ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటాం:కేటీఆర్**



హైదరాబాద్(జనంసాక్షి): ఈడీ ద్వారా నోటీస్ వచ్చింది.. దానిలో ఏమి అనుమానం లేదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. రేపు కోర్టు లో చెబుతాం.. ఏ కేసులో దూకుడుగా లేని ఈడీ? ఈ కేసులో మాత్రం అత్యుత్సాహం చూపిస్తుందని కేటీఆర్ మండిపడ్డారు. నేను ఎఫ్ ఐఆర్ ను సవాల్ చేస్తున్నాను.. కోర్టు ఏమి చెబుతోంది.. కోర్టు చెబితే ఈడీ, ఏసీబీ ఇక ఏది కూడా ఉండదు కదా అన్నారు. మన్మోహన్ సింగ్ కోసం ప్రత్యేక సమావేశం పెట్టారు..పీవీ ని కూడా గౌరవిం చాలన్నారు. పీవీ కి కూడా న్యాయం జరిగే దాకా కొట్లాడతామన్నారు. బహిరంగ సభపై ఇంకా నిర్ణయం తీసుకోలేదన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వానికి రక్షణ కవచం లాగా ఇక్కడ బీజేపీ ఎంపీ లు, కేంద్ర మంత్రులు ఉన్నారని తెలిపారు. అం దుకే అమృత్ టెండర్ లపై కేంద్రం నోరు విప్పట్లేదన్నారు. అక్రమ కేస్‌లు పెట్టి బెదిరించాలని చూస్తున్నారని అన్నారు. మంత్రి గా నిర్ణయం తీసుకున్నాను అని మొ దటి రోజు చెప్పానని ..ఇప్పుడు కూడా అదే మాటకు చెప్తున్నానని తెలిపారు. ప్రొసీజర్ లో తప్పులు ఉంటే ఎన్నికల కమిషన్ ని అడగండి అన్నారు. మిగతా 2లో..

# గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు

**సంధ్య థియేటర్ ఘటన విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ వైఖరి సరైనదే..**

- ఆయనో గొప్ప నాయకుడు,
- కిందిస్థాయి నుంచి ఉన్నతంగా ఎదిగారు
- చిత్రపరిశ్రమకు చాలా సహకరించారు
- ఏపీ డిప్యూటీ సీఎం పవన్

గుటూరు,డిసెంబర్30(జనంసాక్షి): గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారని ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ వ్యాఖ్యానించారు. సంధ్య థియేటర్ వద్ద జరిగిన తొక్కిసలాట ఘటన, సినీనటుడు అల్లు అర్జున్ అరెస్ట్‌పై మిగతా 2లో..



**న్యూ ఇయర్ వేడుకలకు ముందే**

# డ్రగ్స్ కలకలం

**పబ్‌లో పట్టుబడ్డ 8మంది**

హైదరాబాద్(జనంసాక్షి)హైదరాబాద్‌లో న్యూ ఇయర్ వేడుకలకు అంతా సిద్ధమవుతున్న వేళ.. మరో సారి డ్రగ్స్ మహమ్మారి వెలుగు చూసింది. న్యూ ఇయర్ టార్గెట్ గా విచ్చల విడిగా మిగతా 2లో..

**తిరుమలలో తెలంగాణ భక్తులకు**

# ప్రత్యేక దర్శనం

**సీఎం రేవంత్ నేతృత్వంలో ఫలించిన కృషి**
**ఏపీ సీఎంకి మంత్రి కొండా సురేఖ కృతజ్ఞతలు**



హైదరాబాద్ (జనంసాక్షి) తిరుమలలో తెలంగాణ భక్తులకు దర్శనం, వసతి కల్పన విషయంలో తెలం గాణ ప్రజాప్రతినిధుల లేఖలను పరిగణలోకి తీసుకునేందుకు అంగీకారం మిగతా 2లో..

**మరో దక్షిణ కొరియా విమానానికి**

# తప్పినముప్పు

**మళ్లీ ల్యాండింగ్ గేర్‌లోనే సమస్య**

సియోల్(జనంసాక్షి):దక్షిణ కొరియాలో జెజు ఎయిర్‌కు చెందిన మరో విమానంలో ల్యాండింగ్ గేర్ సమస్య రావడంతో ప్రయాణికులు భయభ్రాంతులకు గురయ్యారని అం తర్జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి.జెజు ఎయిర్‌ఫ్లైట్ 7అ101 సోమవారం సియోల్‌లోని గింపో అంతర్జాతీయ విమానాశ్రయం నుంచి జెజు ద్వీపానికి బయల్దేరింది. అయితే కొద్దిసేపటికే గింపోలో మిగతా 3లో..

# చలికాలంలో విద్యార్థులపైకి జల ఫిరంగులు ప్రయోగిస్తారా!

**బీహార్ లాఠీఛార్జి ఘటనను ఖండించిన ఎంపీ ప్రియాంక**



న్యూఢిల్లీ(జనంసాక్షి):బీహార్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇంజిన్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఈ చలిలో విద్యార్థులపై జలఫిరంగులు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తంచేశారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. వారిని అడ్డుకోవడానికి పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. బిహార్‌లో మూడు రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండుసార్లు విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్‌లు, పేపర్ లీక్‌లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం మరిచిపోయిందన్నారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతుంటే సహించలేక వారిని అణచివేయడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వి యాదవ్ మాట్లాడుతూ.. అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా బాధాకరమని అన్నారు. 'బీపీఎస్సీ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా దారుణం. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. బయటకు వచ్చిన వీడియోలను చూస్తుంటే వారెంత బాధను అనుభవించారో అర్థమవుతోంది' అని ఆవేదన వ్యక్తంచేశారు.ఇది నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణ అన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ సంఘటనను నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యువతతో పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం ప్రభుత్వ నియంతృత్వాన్ని మరోసారి ప్రజలకు తెలియజేసిందని అన్నారు. విద్యార్థిగా ఎన్నో మిగతా 2లో..

**సీఎం యోగి నివాసం కింద**

# శివలింగం ఉంది

**అక్కడ కూడా తవ్వకాలు జరపండి**

**రాష్ట్ర ప్రభుత్వంపై మండిపడ్డ అఖిలేష్ యాదవ్**
**ప్రజా సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికే రాష్ట్ర ప్రభుత్వం కొత్త డ్రామాలు మొదలు పెట్టింది**
**అమాయకుల ఇళ్లను బుల్డోజర్లతో అక్రమంగా కూల్చివేస్తున్నారని ఆగ్రహం**

లక్నో(జనంసాక్షి):ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికార నివాసం కింద శివలింగం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా తవ్వకాలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని రోజుల కిందట సంభాల్‌లో మొఘల్ కాలం నాటి మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు జరిగాయి. మిగతా 2లో..



# చర్చించుకోండి


**జనవరి 3న సమావేశం కావాలని రైతులకు సుప్రీం ఆదేశాలు**
**చర్చలకు కేంద్రం సంసిద్ధం • సమ్మతి తెలిపిన ఎస్‌కేఎం**



న్యూఢిల్లీ(జనంసాక్షి): రైతులతో చర్చలు జరిపేందుకు కేంద్రం సిద్ధమైంది. ఎంఎస్‌పిపై మొదటి రౌండ్ చర్చల కోసం జనవరి 3న సుప్రీం కమిటీ సంయుక్త కిసాన్ మోర్చా (ఎస్‌కెఎం)ని ఆహ్వానించింది. రిటైర్డ్ జస్టిస్ నవాబ్ సింగ్ అధ్యక్షతన ఏర్పడిన ఈ సుప్రీంకోర్టు కమిటీ రైతులతో చర్చలు జరపనుంది. ఎస్‌కెఎం ఈ ఆహ్వానాన్ని అంగీకరించిందని ఎస్‌కెఎం జాతీయ సమన్వయ కమిటీ సభ్యులు రమిందర్ సింగ్ పాటియాలా తెలిపారు. పంటలకు ఎంఎస్‌పి (కనీస మద్దతు ధర)కి కేంద్ర ప్రభుత్వం చట్టబద్ధ హామీ కల్పించాలంటూ పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు గత కొన్ని రోజులుగా ఆందోళన చేపడుతున్న సంగతి తెలిసిందే. మరోవైపు సంయుక్త కిసాన్ మోర్చా (రాజకీయేతర విభాగం), కిసాన్ మజ్దూర్ మోర్చాలు డిసెంబర్ 30 బంద్‌కు పిలుపునిచ్చాయి. సోమవారం ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 4.00 గంటల వరకు బంద్ కొనసాగనుంది. బంద్‌తో వందే భారత్ సహా 150 రైళ్లు రద్దయ్యాయి. 200కి పైగా ప్రదేశాలలో చక్కాజామ్‌ల కారణంగా బస్సులు నిలిచిపోయాయి. విద్యా సంస్థలు, వాణిజ్య సముదాయాలు మూతపడ్డాయి. ఎంఎస్‌పి సహా రుణమాఫీ, విద్యుత్ చార్జీలు, రైతులకు, రైతు కూలీలకు పింఛన్ల వంటి 13 డిమాండ్లను పరిష్కరించాలంటూ రైతు నేత దల్లేవాలే గత 35 రోజులుగా నిరాహార దీక్ష చేపడుతున్నారు.

**పంజాబ్ వ్యాప్తంగా కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా బంద్**

రైతు డిమాండ్ల పరిష్కారంలో కేంద్రం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ రైతు సంఘాలు సోమవారం పంజాబ్ బంద్‌కు పిలుపునిచ్చాయి. అన్నదాతల డిమాండ్లను నెరవేర్చాలంటూ పంజాబ్ వ్యాప్తంగా కిసాన్ మజ్దూర్ మోర్చా, సంయుక్త కిసాన్ మోర్చా బంద్ చేపట్టింది. ఈ బంద్‌తో రాష్ట్రం మొత్తం మిగతా 3లో..





## స్పేడెక్స్ ప్రయోగం విజయవంతం

ఈ మిషన్ ప్రధాన లక్ష్యం. ఆ టార్గెట్, ఛేజర్ ఉపగ్రహాల బరువు 440 కిలోలు ఉంటుందని ఇస్రో తెలిపింది. భూ ఉపరితలం నుంచి 470 కిలోమీటర్ల ఎత్తున వృత్తాకార కక్ష్యలో 2 వ్యోమ నౌకలు స్వతంత్రంగా ఏకకాలంలో డాకింగ్ అయ్యేలా ప్రణాళిక సిద్ధం చేశారు. చంద్రుడిపై వ్యోమగామిని దించడం, జాబిల్లి నుంచి మట్టిని తీసుకురావడం, సొంత అంతరిక్ష కేంద్రం నిర్మించాలన్న భారత్ కల సాకారం కావాలంటే.. వ్యోమ నౌకల డాకింగ్, అన్ డాకింగ్ సాంకేతికత ఎంతో అవసరమని ఇస్రో పేర్కొంది. ఈ ప్రయోగం విజయవంతం కావడంతో.. ఇక డాకింగ్ ప్రక్రియ పూర్తయితే ఈ సాంకేతికతను కలిగిన నాలుగో దేశంగా భారత్ నిలవనుంది. ఇప్పటికే అమెరికా, రష్యా, చైనా దేశాలు ఈ సాంకేతికతను కలిగి ఉన్నాయి.

## తెలంగాలో పదిమంది ఐపిఎస్‌ల బదిలీ

**హైదరాబాద్(జనంసాక్షి)**తెలంగాణలో 10 మంది ఐపీఎస్ ఆఫీసర్లు బదిలీ అయ్యారు. 2021, 2022 బ్యాచ్‌లకు చెందిన ఐపీఎస్ ఆఫీసర్లను ప్రభుత్వం బదిలీ చేసింది. ఆదిలాబాద్ జిల్లాలోని ఉట్నూర్ ఏఎస్పీగా కాజల్, రాచకొండ పోలీసు కమిషనరేట్ పరిధిలోని భువనగిరి ఏఎస్పీగా కంకణాల రాహుల్ రెడ్డి, ఆసిఫాబాద్ ఏఎస్పీగా చిత్తరంజన్, కామారెడ్డి ఏఎస్పీగా బొక్కా చైతన్య, జనగామ ఏఎస్పీగా పందిరే చైతన్య రెడ్డి, భద్రాచలం ఏఎస్పీగా విక్రాంత్ కుమార్ సింగ్, కరీంనగర్ రూరల్ ఏఎస్పీగా శుభం ప్రకాశ్, నిర్మల్ ఏఎస్పీగా రాజేశ్ మీనా, దేవరకొండ ఏఎస్పీగా పీ మౌనిక బదిలీ అయ్యారు.

## చలికాలంలో విద్యార్థులపైకి జల ఫిరంగులా!

ఉద్యమాలు చేసి.. సీఎం స్థాయికి ఎదిగిన నీతీశ్ కుమార్ ప్రభుత్వం నుంచి ఈ ప్రవర్తనను తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. విద్యార్థులతో అధికారులు చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ల్లో అవకతవకల విషయంలో ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగారు. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ విద్యార్థులకు పూర్తి మద్దతును ప్రకటించారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో కిశోర్‌తోపాటు పలువురు విద్యార్థులపైనా పోలీసులు కేసులు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు.

## ఇథియోపియాలో ఘోర ప్రమాదం..

### అదుపుతప్పి నదిలో పడ్డ ట్రక్కు..71 మంది మృతి

**ఆడిస్ ఆబాబ (జనంసాక్షి):** ఇథియోపియాలోని బోనాల జిల్లాలో ఘోర ప్రమాదం చోటుచేసుకుంది. సిదామా ప్రాంతంలో ప్రయాణికులతో వెళ్తున్న ట్రక్కు అదుపుతప్పి నదిలో పడటంతో 71మంది మృతి చెందినట్లు అధికారులు తెలిపారు.



డామా ప్రాంతంలోని అధికారులు విడుదల చేసిన ప్రకటన ప్రకారం.. ఆదివారం సాయంత్రం 5:30 గంటల సమయంలో ప్రయాణికులతో సిదామా ప్రాంతంలో వెళ్తున్న ట్రక్కు అదుపు తప్పడంతో రోడ్డుపై నుంచి నదిలోకి దూసుకెళ్లింది. ఈ ప్రమాదంలో 68 మంది పురుషులు, ముగ్గురు స్త్రీలు మృతి చెందినట్లు అధికారులు వెల్లడించారు. గాయపడిన వారిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నామన్నారు. మృతుల్లో కొందరు స్థానికంగా ఓ వివాహానికి హాజరై, తిరుగు ప్రయాణమైనట్లు సమాచారం. పేద దేశమైన ఇథియోపియాలో సరైన రోడ్డు సదుపాయాలు లేవు. అక్కడ రోడ్డు ప్రమాదాలు తరచూ జరుగుతుండడంతో వందల సంఖ్యలో ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్నాయని స్థానిక పోలీసు అధికారులు పేర్కొన్నారు.

## ఢిల్లీ ప్రజలపై కేజ్రీవాల్ వరాల జల్లు

### అర్చకులకు రూ. 18 వేల వేతనం ఇస్తామని ప్రకటన

ఢిల్లీ(జనంసాక్షి):ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలను ఆకట్టుకునేందుకు కీలక హామీలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కీలక ప్రకటన చేశారు. ఆలయాలు, గురుద్వారాల్లో పనిచేసే పూజారులు, గ్రంథీలకు కేజ్రీ వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే.. వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందజేస్తామని ప్రకటించారు. సోమవారం కేజ్రీవాల్ విలేకరులతో మాట్లాడుతూ.. 'పురోహితులు, గ్రంథీలు మన ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజానికి వారు నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోవడం లేదు. మేం అధికారంలోకి వస్తే వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందిస్తాం' అని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి నుంచే ప్రారంభం అవుతుందని కేజ్రీ వెల్లడించారు. హనుమాన్ ఆలయంలో తానే స్వయంగా ఈ ప్రక్రియను ప్రారంభిస్తానని తెలిపారు. ఈ ప్రక్రియకు అడ్డుపడొద్దని ఈ సందర్భంగా బీజేపీని కేజ్రీ అభ్యర్థించారు. 'రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అడ్డంకులు సృష్టించవద్దని నేను బీజేపీని అభ్యర్థిస్తున్నానన్నారు.

## యూనియన్ కార్బైడ్ ఫ్యాక్టరీ నుంచి విషపదార్థాల తరలింపు మొదలు

చేరుకొన్నారు. ఫ్యాక్టరీ ఆవరణలో పోలీసు బలగాలను మోహరించారు. వీటిని ఇండోర్ సమీపంలోని పీతంపుర్ ప్రాంతానికి తరలించనున్నట్లు అధికార వర్గాలు తెలిపాయి. ఇప్పటికే ఈ వ్యర్థాల తరలింపులో జాప్యంపై రాష్ట్ర అధికారులకు హైకోర్టు మొట్టికాయలు వేసింది. కోర్టు ధిక్కార నేరం కింద కేసులు నమోదు చేయిస్తామని హెచ్చరించడంతో అధికార వర్గాల్లో చలనం వచ్చింది. న్యాయస్థానం కూడా వీటిని తరలించడానికి నాలుగువారాల డెడ్‌లైన్‌ను విధించింది. అధికారుల జడత్వం మరో విషాదానికి కారణం కావచ్చని ఆందోళన వ్యక్తం చేసింది. భోపాల్ గ్యాస్ విషాదఛాయలు దాదాపు 40 ఏళ్ల తర్వాత కనుమరుగుకానున్నాయని.. వాటిని సురక్షితంగా పీతంపుర్‌కు తరలించనున్నట్లు రాష్ట్ర గ్యాస్ రిలీఫ్ అండ్ రిహాబిలిటేషన్ డిపార్ట్‌మెంట్ డైరెక్టర్ స్వతంత్రకుమార్ సింగ్ వెల్లడించారు. ఈక్రమంలో వీలైనంత వేగంగా వ్యర్థాలను తరలించేందుకు గ్రీన్ కారిడార్ ఏర్పాటుచేశామన్నారు. అక్కడి డిస్పోజల్ యూనిట్‌లో తొలుత కొంత మొత్తాన్ని ప్రత్యేకంగా దహనం చేస్తామని వెల్లడిచారు. తర్వాత వచ్చే బూడిదలో కూడా ఏమైనా రసాయనాలు ఉన్నాయేమో శాస్త్రీయంగా పరీక్షలు జరుపుతామన్నారు. అంతా సురక్షితమని నిర్ధరించుకొన్న తర్వాతే మిగిలినవాటిని దహనం చేస్తామని తెలిపారు. వచ్చిన బూడిదను రెండంచెల్లో భద్రపరిచి భూస్థాపితం చేస్తామని చెప్పారు. ఈ బూడిద ఎక్కడా భూమిని తాకకుండా జాగ్రత్తలు తీసుకొంటా మన్నారు. 2015లో యూనియన్ కార్బైడ్ నుంచి తరలించిన 10 టన్నుల వ్యర్థాలను పీతంపుర్ తీసుకెళ్లి దహనం చేసి ఆ బూడిదను మట్టిలో కలపడంతో కొన్నాళ్లకు అక్కడి జలాలు కలుషితమైనట్లు ప్రచారం జరిగింది. తాజాగా సింగ్ ఆ ఆరోపణలను తోసిపుచ్చారు. 2015లో జరిగిన పరీక్షల ఆధారంగానే తాజాగా వాటిని తరలిస్తున్నట్లు చెప్పారు. పీతంపుర్‌లో దాదాపు 1.75 లక్షల జనాభా ఉంది. వారు ఆదివారం ఆందోళన చేపట్టారు.

# మన్మోహన్‌కు భారతరత్న ఇవ్వాలి



చేపట్టారు. ఉపాధిహామీ, ఆర్టీఐ, ఎన్‌హెచ్ఆర్ఎంను ప్రారంభించారు. ఆర్థిక స్థితిగతులు మార్చే నిర్మాణాత్మక సంస్కరణలు ప్రవేశపెట్టారు. సామాజిక విప్లవ కార్యక్రమమైన ఆధార్‌ను మన్మోహన్ ప్రారంభించారు. సరళీకృత ఆర్థిక విధానాలు తెచ్చి ప్రపంచంతో పోటీపడేలా పునాది వేశారు. ఆయన సేవలు భావితరాలు గుర్తుంచుకోవాలి. ఆయనకు భారతరత్న ఇవ్వాలని ఈ సభ తీర్మానం చేస్తోంది. ప్రపంచం గర్వించదగ్గ ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మృతి దేశానికి తీరని లోటు. ఆయన నీతి, నిజాయతీ, నిబద్ధత కలిగిన నేత. జీవితాన్ని దేశానికి అంకితం చేసిన గొప్ప వ్యక్తి. ప్రధాని సహా అనేక హోదాల్లో ఉన్నా నిరాడంబరంగా జీవించారు. ఉపాధిహామీ పథకాన్ని అనంతపురం, మహబూబ్‌నగర్ నుంచి ప్రారంభించారు. 2013లో భూసేకరణ చట్టం తెచ్చి నిరుపేదలకు న్యాయం జరిగేలా చేశారు. 2006లో అటవీ హక్కుల చట్టానికి సవరణలు చేసి ఆదివాసీలను ఆదుకున్నారు. ఐటీ రంగంలో శాసించగలుగుతున్నా మంటే మన్మోహన్ విధానాలే కారణం. ఆయన తెలంగాణకు ఆత్మబంధువు. 60 ఏళ్ల తెలంగాణ కలను సాకారం చేసిన నాయకుడు. తెలంగాణ బిల్లులను 2 సభల్లో పాస్ చేయించిన సారథి. ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్‌లో మన్మోహన్ సింగ్ విగ్రహం ఏర్పాటు చేస్తాం" అని రేవంత్‌రెడ్డి తెలిపారు. మన్మోహన్ సింగ్ సరళీకృత ఆర్థిక విధానాలతో దేశాన్ని బలమైన శక్తిగా నిలిపారని తెలంగాణ డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. అసమానతలు, సామాజిక పరిస్థితి అర్థం చేసుకుని చట్టాల ద్వారా ప్రజల్లో ధైర్యం నింపారన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. చేపట్టిన ప్రతి పదవికీ వన్నె తెచ్చారని చెప్పారు. పాలనాపరమైన అంశాలను సామాన్యుడూ తెలుసుకునేలా 2005లో ఆర్టీఐ తెచ్చారని గుర్తుచేశారు. ఆయన తీసుకొచ్చిన ఉపాధి హామీ పథకం దేశ గతినే మార్చేసిందని పేర్కొన్నారు. మానవతా ప్రమాణాలు నెలకొల్పిన గొప్ప వ్యక్తి మన్మోహన్ సింగ్ అని భట్టి విక్రమార్క చెప్పారు.

**రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్: మంత్రి ఉత్తమ్**

మన్మోహన్ సింగ్ హయాంలోనే విప్లవాత్మక భూసేకరణ చట్టం వచ్చిందని తెలంగాణ మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి అన్నారు. శాసనసభలో ఆయన మాట్లాడారు."దేశ క్షేమం దృష్ట్యా మన్మోహన్ సింగ్ న్యూక్లియర్ ఒప్పందం కుదుర్చుకున్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు. రైతులకు రుణమాఫీ చేసిన తొలి ప్రధాని మన్మోహన్ సింగ్. సోనియా గాంధీ సూచనల మేరకు ఆయన గొప్ప చట్టాలు తెచ్చారు. ఆయన ప్రధానిగా ఉన్నప్పుడే గ్రామీణ ఉపాధి హామీ చట్టం వచ్చింది. ప్రభుత్వంలో ఉన్నవారు జవాబుదారీగా ఉండాలని సమాచార హక్కు చట్టం తీసుకొచ్చారు. ప్రజల సొమ్ముతో చేసిన పనుల వివరాలు తెలుసుకొనే హక్కు దీని ద్వారా లభించింది. ఆకలి చావులు ఉండకూడదని ఆహార భద్రత చట్టం తెచ్చారు" అని ఉత్తమ్‌కుమార్ రెడ్డి చెప్పారు. దేశాభివృద్ధికి మన్మోహన్ సింగ్ అనేక గొప్ప విధానాలు తీసుకొచ్చారని మంత్రి శ్రీధర్‌బాబు గుర్తుచేసుకున్నారు. ఆయన సాధారణ స్థాయి నుంచి ఉన్నతస్థాయికి ఎదిగారని కొనియాడారు. మన్మోహన్‌ను ఆర్థికమంత్రిగా అప్పటి ప్రధాని పీవీ నరసింహారావు ఎంపిక చేశారని గుర్తు చేశారు. గ్రామీణ పేదలకు పని కల్పించే ఉపాధి హామీ పథకాన్ని మన్మోహన్ తెచ్చారని పేర్కొన్నారు. స్టాక్ మార్కెట్ పటిష్ఠంగా ఉండేలా చర్యలు తీసుకున్నారన్నారు. సామాన్య ప్రజలకు ఆయుధమైన 'ఆర్టీఐ', ప్రతి ఒక్కరికీ గుర్తింపు ఉండాలనే ఉద్దేశంతో 'ఆధార్' తెచ్చారన్నారు. మన్మోహన్ సింగ్ హయాంలో రాష్ట్రాల్లో ట్రిపుల్ ఐటీలు ఏర్పాటు చేశారని వివరించారు. తెలంగాణ ఏర్పాటులో ఆయన క్రియాశీల పాత్ర పోషించారని శ్రీధర్‌బాబు చెప్పారు.

## సీఎం యోగి నివాసం కింద శివలింగం ఉంది

ఈ ఘర్షణలో పలువురు మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ సంఘటన తర్వాత సంభాల్‌లో పలు చోట్ల తవ్వకాలతోపాటు ఇళ్ల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, అఖిలేష్ యాదవ్ సోమవారం దీని గురించి మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం తన వైఫల్యాలు కప్పిపుచ్చడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి పలు ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతోందని ఆయన విమర్శించారు. అమాయకుల ఇళ్లను బుల్డోజర్లతో అక్రమంగా కూల్చివేస్తున్నారని ఆరోపించారు. 'సీఎం అధికార నివాసం కింద కూడా శివుడి రూపాన్ని సూచించే స్థూపాకార శివలింగం ఉందని మేం భావిస్తున్నాం. అక్కడ కూడా తవ్వకాలు జరుపాలి' అని అన్నారు. మరోవైపు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం ఇలా మాట్లాడటం సిగ్గుచేటని షెహజాద్ పూనావాలా విమర్శించారు.

## న్యూ ఇయర్ వేడుకలకు ముందే డ్రగ్స్ కలకలం

డ్రగ్స్ సరఫరా అవుతోంది. ఈ క్రమంలో న్యూ ఇయర్ వేడుకల కోసం క్రాక్ అరేనా అనే పబ్ డ్రగ్స్ పార్టీ అరెంజ్ చేసింది. గచ్చిబౌలి పరిధిలోని ఓ ఈవెంట్‌లో డీజే పార్టీలో డ్రగ్స్ లభించింది. పార్టీకి వచ్చిన 8 మందికి డ్రగ్స్ పాజిటివ్ వచ్చింది. గచ్చిబౌలిలోని క్రాక్ అరేనా పబ్‌లో బెమ్ బూమర్ షో సందర్భంగా నిన్న వీరంతా అటెండ్ అయ్యారు. తనిఖీల్లో ఎనిమిది మంది డ్రగ్స్ తీసుకున్నట్లు నిర్ధారణ అయింది. నిందితులను గచ్చిబౌలి పోలీసులకు టీజీ న్యాబ్ పోలీసులు అప్పగించారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసుకున్న గచ్చిబౌలి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు. బెమ్ బూమర్ ప్రముఖ జర్మన్ డీజే ప్లేయర్.. ఇతని షోలు ప్రపంచ వ్యాప్తంగా ఫేమస్ అయ్యాయి. న్యూ ఇయర్ సెలబ్రేషన్ లో భాగంగా.. ఈనెల 27న కోల్‌కతా, 28న ఢిల్లీలో షోలు జరిగాయి. ఆదివారం (29న) హైదరాబాద్‌లో ఈవెంట్ జరిగింది. ఈరోజు గోవాలో నిర్వహిస్తున్నారు.



## తెలంగాణ ప్రభుత్వ కార్యాక్రమాల్లో భాగస్వామ్యమవుతాం

అమెరికా తర్వాత అతి పెద్ద క్యాంపస్‌ను నిర్మిస్తోంది, డేటా, క్లౌడ్ రంగాల్లో పెట్టుబడులు పెడుతోంది. సత్య నాదెళ్లతో జరిగి సమావేశానికి పరిశ్రమల మంత్రి శ్రీధర్ బాబుతో పాటు, సీనియర్ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కూడా వెళ్లారు. అలాగే బీఆర్ఎస్ హయాం నుంచి తెలంగాణలో పెట్టుబడులు, ఇతర అంశాల్లో కీలకంగా వ్యవహరించి సీనియర్ అధికారి జయేష్ రంజన్ కూడా వెళ్లారు. చీఫ్ సెక్రటరీ శాంతి కుమారి వెళ్లారు. సాఫ్ట్ వేర్ రంగంలో తెలంగాణలో తాము చేపట్టబోయే ప్రాజెక్టులు, ఏఐ సిటీ నిర్మాణం, ఫోర్త్ సిటీ వంటి వాటిపై ముఖ్యమంత్రి సత్యనాదెళ్లకు వివరించినట్లుగా తెలుస్తోంది. వాటిని సక్సెస్ ఫుల్ చేయడంలో నాదెళ్ల సలహాలు, అభిప్రాయాలను తెలుసుకున్నారు.

## మరో దక్షిణ కొరియా విమానానికి తప్పినముప్పు

తిరిగి ల్యాండ్ అయింది. తొలుత విమానం టేకాఫ్ కాగానే ల్యాండింగ్ గేర్ సమస్యను గుర్తించడం వల్లే అది తిరిగి వెనక్కి వచ్చిందని విమానయాన సంస్థ వెల్లడించింది. జెజు ఎయిర్‌కున్న 41 విమానాల్లో 39 బోయింగ్ 737-800 రకానికి చెందినవి. ఆదివారం ఘోర ప్రమాదానికి గురైంది, సోమవారం ల్యాండింగ్ గేర్ సమస్యను ఎదుర్కొన్నది బోయింగ్ విమానమే కావడంతో ఒక్కసారిగా భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఆదివారం ప్రమాదానికి గురైన జెజు ఎయిర్ విమానం థాయ్‌లాండ్ నుంచి 175 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో దక్షిణ కొరియా లోని సియోల్‌కు 290 కిలోమీటర్ల దూరంలోని ముయాన్‌కు బయలుదేరింది. మరో అయిదు నిమిషాల్లో క్షేమంగా దిగుతామనుకుంటుండగా.. విమానం రన్‌వేపై జారుతూ.. నిప్పురవ్వలు రాజేస్తూ రక్షణ గోడ వైపు దూసుకెళ్లి, గోడను ఢీకొట్టి, పేలిపోయింది. ఇద్దరు మినహా ఏఒక్కరూ ప్రాణాలతో బయటపడలేదు. పేలిపోయిన బోయింగ్ 737-800 జెట్ విమానం 15ఏళ్ల కిందటిది. ప్రస్తుతం దక్షిణకొరియాలో ఈ రకానికి చెందిన విమానాలు 101 ఉన్నాయి. వాటికి సంబంధించిన ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని అక్కడి ప్రభుత్వం వెల్లడించింది.

## ఈడీ నోటీసు అందింది

రేపు కోర్ట్ ముందుకు వస్తుంది.. అందుకే నేను ఎక్కువగా మాట్లాడను అన్నారు. దీనిలో అవినీతి జరగ లేదు అని వాళ్లకు కూడా తెలుసని కేటీఆర్ అన్నారు. మొన్న సీఎం చిట్ చాట్ లో కూడా అవినీతి ఎక్కడ జరిగింది అంటే.. చెప్పలేక పోయారని గుర్తుచేశారు.

## తిరుమలలో తెలంగాణ భక్తులకు ప్రత్యేక దర్శనం

తెలిపినందుకుగాను మంత్రి కొండా సురేఖ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి, టిటిడి ఛైర్మన్ బిఆర్ నాయుడులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తనతో పాటు, ఇతర మంత్రులు, ప్రజాప్రతినిధులు చేసిన కృషి ఫలించడంతో మంత్రి సురేఖ సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతినిత్యం అశేష భక్తజనంతో విలసిల్లే తిరమలలో తెలంగాణ ప్రజాప్రతినిధుల సిఫార్సు లేఖలతో రాష్ట్ర ప్రజలకు ఊరట లభించినట్లైందని మంత్రి సురేఖ తెలిపారు. తెలంగాణ ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు వారానికి ఏవైనా రెండు రోజులు (సోమవారం నుండి గురువారం వరకు) విఐపి బ్రేక్ దర్శనానికి (రూ.500) సంబంధించి రెండు లేఖలు, స్పెషల్ ఎంట్రీ దర్శనానికి (రూ.300) సంబంధించి రెండు లేఖలకు టిటిడి అనుమతి ఇవ్వడాన్ని స్వాగతిస్తున్నట్లు మంత్రి సురేఖ పేర్కొన్నారు. రానున్న రోజుల్లో మరిన్ని లేఖలకు అనుమతిస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రాష్ట్రాల మధ్య ఇదేవిధంగా ఎల్లవేళలా సహృద్భావ వాతావరణం, సహకారం నెలకొనాలని మంత్రి సురేఖ ఆకాంక్షించారు. తిరుమలలో తెలంగాణ భక్తులకు అందిస్తున్న ఈ సౌకర్యాన్ని సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న నూతన సంవత్సర కానుకగా మంత్రి సురేఖ అభివర్ణించారు.

### అల్లు అర్జున్ బెయిల్ పిటిషన్..

## తీర్పు జనవరి 3కి వాయిదా

రేవతి మృతికి ఆయన కారణమంటూ పోలీసులు నమోదు చేసిన కేసు, బీఎన్ఎస్ సెక్షన్ 105 ఆయనకు వర్తించదని చెప్పారు. రెగ్యులర్ బెయిల్ మంజూరు చేయాలని కోరారు. మరోవైపు అల్లు అర్జున్‌కు బెయిల్ ఇస్తే విచారణకు సహకరించేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును పోలీసులు కోరారు.సంధ్య థియేటర్ తొక్కిసలాట ఘటనలో పోలీసులు ఇటీవల అల్లు అర్జున్‌ను అరెస్ట్ చేసిన విషయం తెలిసిందే. హైకోర్టు మధ్యంతర బెయిల్ మంజూరు చేయడంతో ఆయన జైలు నుంచి విడుదలయ్యారు. మరోవైపు నాంపల్లి న్యాయస్థానం 14 రోజుల జ్యుడిషియల్ రిమాండ్ విధించిన విషయం తెలిసిందే. ఈనెల 27న రిమాండ్ ముగియగా.. అదే రోజు ఆయన వర్చువల్‌గా కోర్టుకు హాజరయ్యారు. అప్పుడే అల్లు అర్జున్ తరఫు న్యాయవాదులు బెయిల్ పిటిషన్ దాఖలు చేశారు. ఆ పిటిషన్‌పై విచారణ నేటికి వాయిదా పడింది.

# గోటితోపోయే దానిని గొడ్డలిదాకా తెచ్చారు

పవన్‌కల్యాణ్ స్పందించారు. మంగళగిరిలో మీడియాతో చిట్‌చాట్‌లో ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి గొప్ప నాయకుడుని, కిందిస్థాయి నుంచి ఎదిగారని కితాబునిచ్చారు. వైకాపా విధానాల తరహాలో అక్కడ వ్యవహరించలేదు. ఆ రాష్ట్రంలో బెనిఫిట్‌షోలకు అవకాశమిచ్చారు. టికెట్ ధర పెంపునకూ వెసులుబాటు కల్పించారు. ఆయన సహకారంతోనే సినిమాల కలెక్షన్లు పెరిగాయి. 'సలార్', 'పుష్ప2'వంటి సినిమాలకు భారీ వసూళ్లు వచ్చాయి. 'పుష్ప2' సినిమాకు సీఎం రేవంత్ పూర్తిగా సహకరించారు. టికెట్ రేట్ల పెంపునకు అవకాశం ఇవ్వడం కూడా చిత్ర పరిశ్రమను ప్రోత్సహించడమే అవుతుందని అన్నారు. అల్లు అర్జున్ విషయంలో తెర ముందు, వెనుక ఏం జరిగిందో నాకు పూర్తిగా తెలియదు. చట్టం అందరికీ సమానం. ఇలాంటి ఘటనల్లో పోలీసులను తప్పుపట్టను. భద్రత గురించే వారు ఆలోచిస్తారు. థియేటర్ స్టాఫ్ కూడా అల్లు అర్జున్‌కు ముందు చెప్పి ఉండాల్సింది. పోనీ, సీట్లో ఆయన కూర్చొన్నాక అయినా, చెప్పి తీసుకెళ్లాల్సిందని అన్నారు. అల్లు అర్జున్ తరఫున ఎవరో ఒకరు బాధిత కుటుంబం వద్దకు ముందే వెళ్లి ఉంటే బాగుండేది. ఈ ఘటనలో రేవతి చనిపోవడం నన్ను కలచి వేసింది. గోటితో పోయే దాన్ని గొడ్డలి వరకూ తెచ్చారు. మేమంతా అండగా ఉన్నామని ముందే చెప్పి ఉండాల్సింది. తమ ప్రమేయం లేకుండా తప్పు జరిగి పోయిందని విచారం వ్యక్తం చేయాల్సింది. ఈ విషయంలో ఎక్కడో మానవతా దృక్పథం లోపించింది. అందరూ రేవతి ఇంటికి వెళ్లి భరోసా ఇచ్చి ఉండాల్సింది. పరామర్శించకపోవడం వల్లే ప్రజల్లో ఆగ్రహం వచ్చింది. తన వల్లే ఒకరు చనిపోయారనే వేదన అర్జున్‌లో ఉంది' 'సినిమా అంటే టీమ్.. అందరి భాగస్వామ్యం. అల్లు అర్జున్ ఒక్కడినే దోషిగా మార్చడం కూడా కరెక్ట్‌కాదు. తొక్కిసలాట ఘటన తర్వాత చోటు చేసుకున్న పరిణామాలపై సీఎం హోదాలో రేవంత్‌రెడ్డి స్పందించారు. కొన్నిసార్లు పరిస్థితులను బట్టి నిర్ణయాలు ఉంటాయి. చిరంజీవి కూడా గతంలో అభిమానులతో కలిసి సినిమాలు చూసేందుకు వెళ్లేవారు. కాకపోతే ఆయన ముసుగు వేసుకుని ఒక్కరే థియేటర్‌కు వెళ్లేవారు' 'సినిమా పరిశ్రమలో మార్పు రావాల్సిన అవసరం ఉంది. పరిశ్రమలోని వారందరూ కూర్చొని మాట్లాడాలి. రాష్ట్రంలో పాపికొండలు వంటి చక్కటి లొకేషన్లు ఉన్నాయి. విజయనగరం అటవీ ప్రాంతంలోనూ అందమైన ప్రదేశాలున్నాయి. ఈ ప్రాంతాలకు మౌలిక సదుపాయాలు అవసరం. ఇండస్ట్రీలో క్వాలిటీ ఆఫ్ ఫిల్మ్ మేకింగ్ ఉండాలి. స్టోరీ టెల్లింగ్ స్కూల్స్ రావాలి. అప్పుడే మంచి సినిమాలు సాధ్యం' అని పవన్‌కల్యాణ్ అన్నారు.


# ఒత్తిళ్లకు తలొగ్గక ఉద్యమానికే మద్దతిచ్చారు: కేటీఆర్



ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదని చెప్పారు. మన్మోహన్ సింగ్ హయాంలోనే తెలంగాణ ఏర్పడిందని తెలిపారు. కేంద్రంలో ఓబీసీ శాఖను ఏర్పాటు చేయాలని మన్మోహన్ సింగ్‌ను కేసీఆర్ కోరారని గుర్తుచేశారు. మన్మోహన్‌కు నివాళి కోసం అసెంబ్లీ ప్రత్యేకంగా సమావేశం అయింది. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు సభ సంతాపం తెలిపింది. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. 'దివంగత మాజీ ప్రధాని మాన్మోహన్ సింగ్‌కు నివాళులర్పించే సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానానికి బీఆర్ఎస్ తరఫున పూర్తిగా మద్దతిస్తున్నట్లు ప్రకటించారు. మన్మోహన్ సింగ్‌కు భారత రత్న ఇవ్వాలనే ప్రతిపాదనతో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నామని అన్నారు. మన్మోహన్ సింగ్ గొప్పదనాన్ని, సామర్థ్యాన్ని మొదటిసారిగా గుర్తించింది మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహా రావు అనేది నిర్వివాదాంశం. పీవీ నరసింహా రావు దేశ ప్రధానిగా ఎన్నికైన తర్వాత రాజకీయాలతో సంబంధ లేని ఒక ఆర్థిక వేత్తను ఫైనాన్స్ మినిస్టర్‌గా నియమించారు. 1991లో బడ్జెట్ ప్రవేశపెడుతూ 'ప్రపంచం మొత్తం వినాల్సిన సమయం వచ్చింది. నా దేశం మేల్కొని ఉంది..' అంటూ ఆర్థిక వేత్తగా సంస్కరణలను ప్రవేశపెట్టే సందర్భంగా మాట్లాడారు. ఆ మాటలు.. ఆయన సిద్దాంతం, పీవీ నరసింహారావు నాయకత్వం నేడు దేశంలో సమూల మార్పులు తీసుకొచ్చింది. కేవలం 15 రోజులు ఫారెక్స్ నిల్వలు ఉన్న నాటి రోజు నుంచి ప్రపంచమంతా ఆశ్యపడే స్థాయికి దేశాన్ని పరుగెత్తించిన ఆర్థిక సంస్కరణల శిలి డాక్టర్ మన్మోహన్ సింగ్. అనవసరపు డాంభికాలు, ఆర్భాటాలు, హడావుడి లేకుండా సింపుల్ లివింగ్.. హై థింకింగ్ అనే మాటకు పర్యాయపదంగా మన్మోహన్ సింగ్‌ను మనం చెప్పుకోవచ్చు. విశ్వాసం అనే నేటి రాజకీయాల్లో అరుదైన పదం. తనకు అండగా నిలబడిన కాంగ్రెస్ పార్టీకి జీవితాంతం సేవలందించిన మహానుభావుడు. ఆర్థికమంత్రిగా, తర్వాత ప్రధానిగా పనిచేసి, ఆ పార్టీ అధికారం కోల్పోయిన తర్వాత కూడా పూర్తి స్థాయిలో పార్టీ కోసం పనిచేసిన అభ్యుదయ వాది, నిరాడంబర మనిషి మన్మోహన్ సింగ్ అని అన్నారు. ఆయన ప్రధానిగా ఉన్న కాలంలోనే తెలంగాణ తొలి ముఖ్యమంత్రి కేసీఆర్.. ఏడాదిన్నరపాటు కేంద్ర మంత్రిగా పనిచేశారు. నాటి కాంగ్రెస్ పార్టీతో పొత్తుపెట్టుకుని గెలుపొందిన తర్వాత భాగస్వామ్య పక్షాలను మంత్రివర్గంలోకి తీసుకున్నారు. కేసీఆర్‌కు షిప్పింగ్ మంత్రి పదవి ఇస్తే.. డీఎంకేతో చిక్కుముడి ఏర్పడింది. దీంతో మన్మోహన్ సింగ్ వద్దకు వెళ్లి తాను వచ్చింది పదవుల కోసమో, పోర్టుఫోలియోల కోసమో కాదు.. తెలంగాణ కోసమని చెప్పిన కేసీఆర్.. ఆ మంత్రిత్వ శాఖను డీఎంకేకి ఇచ్చారు. ఈ సందర్భంగా ఏ నిబద్ధతతో వచ్చారో అది ఫలించాలని కోరుకుంటున్నానని కేసీఆర్‌తో మన్మోహన్ అన్నారు. మీరు తీసుకున్న నిర్ణయంతో గుర్తింపు వస్తుందని, కర్మయోగిగా గుర్తించబడతారని అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి తర్వాత.. ఒక గొప్ప ఆలోచనకు అరుదైన సందర్భం వచ్చినప్పుడు ప్రపంచంలో ఏ శక్తీ ఆపలేదు. అలాగే మన్మోహన్ సింగ్ నమ్మారు కాబట్టే.. తెలంగాణ ఉద్యమంలో ఉన్న నిబద్ధత, ఉద్యమానికి ఉన్న బలం, తెలంగాణ ప్రజల పోరాట స్ఫూర్తి.. అన్నీ ఆయనకు అర్థమయ్యాయి కాబట్టే అనివార్య పరిస్థితుల్లో మన్మోహన్ సింగ్ నాయకత్వంలో తెలంగాణ ఏర్పడింది. దానిని తాము మర్చిపోం అని అన్నారు. మన్మోహన్ సింగ్ నిబద్ధతను గుర్తుచేసే సందర్భంలో సరిగ్గా ప్రధానిగా వారు ఎన్నికైన తర్వాత ఆరు నెలలకు కేసీఆర్.. క్యాబినెట్ సహచరుడిగా డిసెంబర్ ముఖ్యమైన డెలిగేషన్ తీసుకొస్తున్నానని, తమకు సమయం ఇవ్వాలని కోరారు. బలహీన వర్గాలకు చెందిన నాయకులను తీసుకొస్తున్నానని, తమకు ఐదు నిమిషాలు సరిపోదని 30 నిమిషాలకు కావాలని కోరారు. సమస్య తీవ్రతను అర్థం చేసుకున్న నాటి ప్రధాని 45 నిమిషాలు సమయమిచ్చారు. ఆయన గొప్పతనమేంటంటే.. కేంద్రంలో ఓబీసీలకు ఒక మంత్రిత్వ శాఖ ఉండాలని ప్రధాని వద్దకు 2004, డిసెంబర్ 18న ఒక బృందాన్ని తీసుకెళ్తే, 45 నిమిషాలు సమయమిచ్చిన మన్మోహన్ సింగ్ గంటన్నరపాటు వారితో గడిపారు. ఎన్నో అడ్డంకులు, ఎన్నో అభ్యంతరాలున్నా మన్మోహన్ సింగ్ ప్రజా ఉద్యమాలకు అండగా నిలబడ్డారు. ఎన్నడూ కూడా, ఎన్ని ఒత్తిళ్లు ఎదురైనా సంస్కరణల బాట నుంచి వెనక్కి తగ్గలేదు. ఆయన్ని మనం సైలెంట్ ఆర్కిటెక్ట్ ఆఫ్ మోడ్రన్ ఇండియా అని పిలువవచ్చు. మన్మోహన్ కాదు ఈయన మౌన మోహన్ సింగ్ అని, మౌన ముని అని పేర్లు పెట్టారు. అయితే అవేవీ పట్టించుకోకుండా ఆయన పని ఆయన చేసుకుంటూ పోయారు. విప్లవాత్మకమైన సంస్కరణలు తీసుకొచ్చారు.మన్మోహన్ సింగ్ గురించి మాట్లాడుకునేటప్పుడు మన తెలంగాణ బిడ్డ పీవీ నరసింహారావు గురించి కూడా గుర్తుచేసుకోవాలి. కేసీఆర్ ఆదేశాల మేరకు ఢిల్లీకి వెళ్లి మన్మోహన్ సింగ్‌కు నివాళులు అర్పించాం. అంత్యక్రియల్లో పాల్గొన్నాం. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించాం. అక్కడికి వెళ్లినప్పుడు మన్మోహన్ సింగ్‌కు జరిగిన గౌరవ ప్రదమైన వీడ్కోలు మన పీవీకి జరుగలేదనే బాధ అనిపించింది. మనవాడైన పీవీ నరసింహా రావుకు కూడా ఢిల్లీలో స్మారకం ఏర్పాటు చేయాలని తెలంగాణ శాసన సభ తీర్మానం చేయాలని, తెలంగాణ బిడ్డకు సముచిత గౌరవం కేంద్ర ప్రభుత్వం ఇవ్వాలనే ప్రతిపాదన సభ నుంచి వెళ్తే బాగుంటుంది అని అన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు రిజర్వేషన్ల గండం

- 42 శాతం అమలుకు బీసీల అల్టిమేటం
- 50 శాతం రిజర్వేషన్లు దాటితే ఏం చేస్తారు



వనపర్తి, డిసెంబర్30 (జనంసాక్షి) : 2025 జనవరి, ఫిబ్రవరిలో స్థానిక సంస్థల ఎన్నికలు జరిపి తీరుతామని ప్రభుత్వ పెద్దలు చేస్తున్న ప్రకటనల అమలు పట్ల పలు అనుమానాలు రేకిస్తున్నాయి. 5 ఏళ్ళకో సారి రిజర్వేషన్లు మారుతాయని, డిసెంబర్ మాసం పూర్తయినా ప్రభుత్వం స్పష్టమైన నిర్ణయాన్ని ప్రకటించక పోవడంతో గ్రామ పంచాయతీలు, మండల జిల్లా పరిషత్ ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో తెలియని పరిస్థితులు ప్రజలను తికమక పెడుతున్నాయి. కులాల వారీగా బీసీ జనాభా లెక్కలు తేల్చడానికి జరిగిన కులగణన సర్వే నివేదిక ఇప్పటికీ ప్రభుత్వానికి అందలేదని అధికార వర్గాల సమాచారం. బీసీ కులాల ఆర్థిక, సామాజిక, రాజకీయ స్థితిగతులను అధ్యయనం చేసి, వాటి వెనుకబాటు తనాన్ని అధిగమించడానికి తీసుకోవాల్సిన అంశాలను ప్రభుత్వానికి అందజేయడానికి అందజేయడానికి సీనియర్ రాజకీయవేత్త జి.నిరంజన్ అధ్వర్యంలో ఏర్పాటైన బీసీ కమీషన్,బీసీ రిజర్వేషన్ల అమలులో కచ్చితత్వం ఉండడానికి తగిన చర్యలను సూచించడానికి ఏర్పాటు చేసిన డెడికేషన్ కమిటీ, ఎస్సీల వర్గీకరణ కోసం నియమించిన మాజీ హైకోర్టు జడ్జిల రిపోర్టులు సమర్పించాల్సి ఉంది . అందుకే అవన్నీ స్థానిక సంస్థల ఎన్నికలు తొందరగా జరగడానికి అవరోధాలు కలగడం తప్పదని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు.

### రిజర్వేషన్ల మార్పుపై ఆసక్తి

తెలంగాణ సర్పంచ్‌ల పదవీకాలం పూర్తయి 10 నెలలు అవుతోంది. ఎంపీటీసీ, జడ్పీటీసీల పదవీకాలం పూర్తయి 5 నెలలు అవుతోంది. వాస్తవానికి ఆయా పదవుల కాలం అయిపోయేనాటికే ఎన్నికలు జరిగి కొత్తవారు ఎన్నిక కావాల్సి ఉంది. కానీ, రాష్ట్రంలో గత ఏడాది డిసెంబరులో అసెంబ్లీ ఎన్నికలు, ఆ వెంటనే లోక్‌సభ ఎన్నికలు జరగడంతో సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలకు ఆటంకం ఏర్పడింది. మరోవైపు స్థానిక సంస్థల్లో బీసీలకు రిజర్వేషన్‌ను 42శాతం పెంచుతామంటూ ఇచ్చిన హామీ మేరకు కాంగ్రెస్ ప్రభుత్వం కులగణనకు శ్రీకారం చుట్టింది. ఈ మేరకు ప్రభుత్వం నియమించిన ప్రత్యేక కమిషన్(బీసీ డెడికేటెడ్ కమిషన్) బీసీల రిజర్వేషన్‌పై ప్రభుత్వానికి సమగ్ర నివేదికను అందించనుంది. అనంతరం రిజర్వేషన్ల కేటాయింపుపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోనుంది. అయితే ప్రభుత్వం ఏ నిర్ణయం తీసుకున్నా,ఏ కులానికి ఎంత రిజర్వేషన్ కేటాయించినా.. అన్నీ కలిపి 50శాతానికి మించకూడదు. దాంతో ఈసారి స్థానిక ఎన్నికల్లో ఏ సామాజిక వర్గం వారికి ఎంత మేర అవకాశాలు లభించనున్నాయనే దానిపై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

### సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపై చర్చ

సర్పంచ్ ఎన్నికలు జనవరి, ఫిబ్రవరిలో అంటున్నారు, నిజమేనా.! బీసీలకు రిజర్వేషన్లను పెంచుతారా? ఈసారి మన ఊరు సర్పంచ్‌గిరీ ఎవరికి వస్తదో!" ప్రస్తుతం తెలంగాణ పల్లెల్లో రచ్చబండల దగ్గర జరుగుతున్న చర్చ ఇది. ఎంపీటీసీ, జడ్పీటీసీ ఎన్నికలపైనా ఇదే చర్చ. రాష్ట్రంలో ఏ ప్రాంతంలో చూసినా ఎన్నికలు ఎప్పుడంటున్నారు? అనే ప్రశ్నతోనే సంభాషణలు మొదలవుతున్నాయి. స్థానిక ఎన్నికల్లో రిజర్వేషన్ల మార్పునకు సంబంధించి కూడా విస్తృత చర్చ జరుగుతోంది. రిజర్వేషన్లు మారితే తమ గ్రామాల్లో సర్పంచ్‌గా, మండలాల్లో ఎంపీటీసీ, జడ్పీటీసీగా ఏ సామాజిక వర్గానికి అవకాశం వస్తుందనే దానిపైనా బేరీజు వేస్తున్నారు. మరోవైపు రాజకీయ పార్టీల ద్వితీయ శ్రేణి నాయకత్వం కూడా స్థానికంపై ప్రత్యేకంగా దృష్టి సారించింది. ఇందుకోసం గ్రామం, మండల స్థాయిలో ఎవరి ప్రయత్నాలు వారు చేస్తున్నారు. పార్టీల వారీగా ఎవరి వర్గాలను వారు బలోపేతం చేసుకుంటున్నారు. ఓటర్ల జాబితాలపైనా ప్రత్యేక దృష్టి పెడుతూ.. ప్రస్తుతం జాబితాలో ఎవరెవరు ఉన్నారు? ఎన్నికల నాటికి కొత్తగా ఓటు హక్కు వచ్చేవారు ఎవరైనా ఉన్నారా? అనేదానిపై గ్రామాల్లో తూర్పార పడుతున్నారు. మొత్తంగా రాష్ట్రంలో సంక్రాంతి కంటే ముందే స్థానిక జోష్ మొదలైందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. మరోవైపు అధికార, ప్రతిపక్ష పార్టీల మధ్య మాటల యుద్ధం నడుస్తోంది. క్షేత్రస్థాయిలోనూ ఇదే తంతు మొదలైంది.అయితే ప్రభుత్వం అమలుచేసిన రుణమాఫీ పథకం అందరికీ అందలేదని, స్థానిక ఎన్నికల కోసమే సంక్రాంతి నుంచి రైతు భరోసా, కూలీలకు రూ.12వేల సాయం అందిస్తామంటున్నారని గ్రామీణ ప్రాంతాల్లో పార్టీల నడుమ మాటల మంటలు రాజుకుంటున్నాయి.

## సావిత్రీబాయి పూలే జయంతోత్సవాలకు మంత్రి కొండా సురేఖకు ఆహ్వానం



హైదరాబాద్, డిసెంబర్ 30 (జనంసాక్షి) : రవీంద్రభారతిలో 2025, జనవరి 3న నిర్వహించనున్న సావిత్రీబాయి పూలే 194వ జయంతుత్సవాలకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని కోరుతూ తెలంగాణ రాష్ట్ర బిసి వుమెన్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు సోమవారం అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖా మంత్రి కొండా సురేఖను సెక్రటేరియల్ లోని వారి కార్యాలయంలోని కలిసి ఆహ్వానించారు. అసోసియేషన్ ఆధ్వర్యంలో మహిళల సంక్షేమానికి చేపడుతున్న కార్యక్రమాలను వారు మంత్రి సురేఖ గారికి వివరించారు. మహిళల సంక్షేమానికి, సాధికారతకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ కార్యక్రమాలు, తద్వారా వారి జీవితాల్లో వస్తున్న పురోగతిని వారు మంత్రి సురేఖ గారికి వివరించారు. కాంగ్రెస్ ప్రభుత్వం మహిళల సంపూర్ణ వికాసమే లక్ష్యంగా భవిష్యత్ లో మరిన్ని కార్యక్రమాలను చేపట్టనున్నదని మంత్రి సురేఖ అసోసియేషన్ సభ్యులకు తెలిపారు.

## మరో దక్షిణ కొరియా విమానానికి తప్పినముప్పు

తిరిగి ల్యాండ్ అయింది. తొలుత విమానం టేకాఫ్ కాగానే ల్యాండిరగ్ గేర్ సమస్యను గుర్తించడం వల్లే అది తిరిగి వెనక్కి వచ్చిందని విమానయాన సంస్థ వెల్లడిరచింది. జెజు ఎయిర్‌కున్న 41 విమానాల్లో 39 బోయింగ్ 737-800 రకానికి చెందినవి. ఆదివారం ఘోర ప్రమాదానికి గురైంది, సోమవారం ల్యాండిరగ్ గేర్ సమస్యను ఎదుర్కొన్నది బోయింగ్ విమానమే కావడంతో ఒక్కసారిగా భయాందోళనలు వ్యక్తమయ్యాయి. ఆదివారం ప్రమాదానికి గురైన జెజు ఎయిర్ విమానం థాయ్‌లాండ్ నుంచి 175 మంది ప్రయాణికులు, ఆరుగురు సిబ్బందితో దక్షిణ కొరియా లోని సియోల్‌కు 290 కిలోవిరీటర్ల దూరంలోని ముయాన్‌కు బయలుదేరింది. మరో అయిదు నిమిషాల్లో క్షేమంగా దిగుతామనుకుంటుండగా.. విమానం రన్‌వేపై జారుతూ.. నిప్పురవ్వలు రాజేస్తూ రక్షణ గోడ వైపు దూసుకెళ్లి, గోడను ఢీకొట్టి, పేలిపోయింది. ఇద్దరు మినహా ఏఒక్కరూ ప్రాణాలతో బయటపడలేదు. పేలిపోయిన బోయింగ్ 737-800 జెట్ విమానం 15ఏళ్ల కిందటిది. ప్రస్తుతం దక్షిణకొరియాలో ఈ రకానికి చెందిన విమానాలు 101 ఉన్నాయి. వాటికి సంబంధించిన ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని అక్కడి ప్రభుత్వం వెల్లడించింది.

## నకిలీ పత్రాలతో భూమిని కాజేసిన మరో నిందితుడికి రిమాండ్





కరీంనగర్, డిసెంబర్ 30 (జనంసాక్షి) : తప్పుడు పత్రాలు సృష్టించి ఎకరం భూమిని కాజేసిన ఘటనలో కొత్తపల్లి పోలీసు స్టేషన్ లో నలుగురు వ్యక్తులపై కేసు నమోదై, ప్రధాన నిందితుడైన, కరీంనగర్ కమాన్ రోడ్‌కు చెందిన షేక్ అబ్దుల్ అజీజ్(69)ను గత శనివారం అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించిన విషయం విధితమే. అందులో మరో నిందితుడైన కరీంనగర్ కాపువాడ కి చెందిన (ఏ4) గణపతి (50), తండ్రి నారాయణను సోమవారం అరెస్ట్ చేసి కోర్టులో హాజరు పరిచి, గౌరవ మేజిస్ట్రేట్ రిమాండ్ విధించగా నిందితుడిని కొత్తపల్లి ఎస్సై సాంబమూర్తి కరీంనగర్ జైలుకు తరలించారు.

## న్యూ ఇయర్ వేడుకలకు పటిష్ట ఏర్పాట్లు

- సైబరాబాద్ పరిధిలో ఫ్లై ఓవర్ల మూసివేత
- డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు యధాతథం
- అర్ధరాత్రి వరకు మెట్రో రైల్ సర్వీసులు

హైదరాబాద్, డిసెంబర్30 (జనంసాక్షి) : ఆంగ్ల నూతన సంవత్సరాది మరికొన్ని గంటల్లో రానుంది. ఈ క్రమంలో ప్రపంచమంతా వేడుకలకు సిద్ధం అవుతుంది. న్యూఇయర్ వేడుకల నేపథ్యంలో సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో పోలీసులు ఆంక్షలు విధించారు. డిసెంబరు 31 రాత్రి 10 గంటల నుంచి ఉదయం 5 గంటల వరకు ఐటీ కారిడార్‌లో ఫ్లై వర్లను మూసివేయనున్నట్లు పోలీసులు తెలిపారు. ఓఆర్‌ఆర్‌పై భారీ వాహనాలు, ఎయిర్‌పోర్టుకు వెళ్లే వాహనాలను మాత్రమే అనుమతిస్తామన్నారు. సైబరాబాద్ కమిషనరేట్ పరిధిలో స్పెషల్ కెమెరాలను ఏర్పాటు చేసినట్టు పేర్కొన్నారు. సిగ్నల్ జంపింగ్, ర్యాష్ డ్రైవింగ్ చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీలు చేపడతారని చెప్పారు. మద్యం సేవించిన వారికి పబ్‌లు, బార్ల యాజమానులు ప్రైవేటు వాహనాలు, డ్రైవర్లను అందుబాటులో ఉంచాలని పోలీసులు సూచించారు. న్యూఇయర్ వేడుకల దృష్ట్యా డిసెంబరు 31న రాత్రి ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించనున్నట్లు తెలంగాణ ఫోర్ వీలర్స్ సంఘం ప్రకటించింది. హైదరాబాద్, సైబరాబాద్, రాచకొండ కమిషనరేట్ పరిధిలో ఉచిత రవాణా సౌకర్యాన్ని కల్పించనున్నట్లు ప్రకటనలో పేర్కొన్నారు. 500 కార్లు, 250 క్యాబ్‌లు అందుబాటులో ఉంటాయని అసోసియేషన్ తెలిపింది. ప్రజలు మద్యం మత్తులో వాహనాలు నడపొద్దని, రోడ్డు ప్రమాదాలు జరగకూడదనే ఈ నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించింది. నూతన సంవత్సర వేడుకలను దృష్టిలో ఉంచుకుని హైదరాబాద్ మెట్రో రైళ్లు అర్ధరాత్రి వరకు సేవలందించనున్నాయి. డిసెంబర్ 31 సెలబ్రేషన్స్ సందర్భంగా రాత్రి 12.30 వరకు నడవనున్నాయి. ప్రయాణికుల సౌకర్యార్థం అర్ధరాత్రి 12.30కి చివరి రైలు స్టేషన్ నుండి బయలుదేరి 1.15 వరకు డెస్టినేషన్ స్టేషన్లో చేరుకోనున్నట్టు మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి ప్రకటించారు. న్యూ ఇయర్ సెలబ్రేషన్స్ సందర్భంగా అర్ధరాత్రి వేడుకలు ఉండటంతో పాటు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు విస్తృతంగా జరిగే అవకాశం ఉండటంతో సేఫ్ గా ఇంటికి చేరుకునేందుకు మెట్రో ఎంతగానో ఉపయోగపడనుంది. ప్రయాణికులు మెట్రో రైల్‌లో సేఫ్ జర్నీ చేయాలని మెట్రో ఎండీ సూచించారు. ప్రత్యేక అకేషన్ పండుగలు టైంలో అర్ధరాత్రి వరకు మెట్రో సేవలను పొడిగిస్తున్నట్టు తెలిపారు.

## సరస్వతి పుష్కరాలకు ప్రణాళిక సిద్ధం చేయాలి

- జయశంకర్ భూపాలపల్లి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి): కాళేశ్వరంలో జరుగు సరస్వతి పుష్కరాలకు విచ్చేయు భక్తులకు సమగ్ర సమాచారం అందించేందుకు మాస్టర్ ప్రణాళిక సిద్ధం చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో సరస్వతి పుష్కరాలు నిర్వహణపై దేవాదాయ, పంచాయతీ రాజ్, సమాచార, రెవెన్యూ, విద్యుత్, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పుష్కరాల సందర్భంగా భక్తులు ఎలాంటి ఇబ్బందులు పడకుండా సమస్యలు నివారించేందుకు అన్ని విభాగాల అధికారుల సమన్వయం కీలకమని స్పష్టం చేశారు. ఏర్పాట్ల సమాచారం భక్తులు సులభంగా తెలుసుకోవడానికి వీలుగా మ్యాపింగ్ తయారు చేయాలని సూచించారు. పుష్కర ఘాట్ల వద్ద పర్యావరణ పరిరక్షణకు ప్రత్యేక చర్యలు చేపట్టాలని, ఎప్పటి కపుడు వ్యర్థాలు తొలగింపుకు ప్రత్యేకంగా పారిశుద్ధ్య సిబ్బందిని, ట్రాక్టర్లు ఏర్పాటు చేయాలని డిపిఓకు సూచించారు. త్రాగునీరు, మరుగుదొడ్లు గుర్తించడానికి వీలుగా సైన్ బోర్డ్స్ ఏర్పాటు చేయాలని తెలిపారు. భక్తుల సౌకర్యార్థం త్రాగునీటి నిల్వలు, శౌచాలయాలను ప ఏర్పాటు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులు ఏర్పాట్లపై ఇచ్చిన నివేదిక ఆధారంగా పరిశీలన చేసి మార్పులు, చేర్పులు ఉంటే మళ్ళీ ఇవ్వాలని ఆదేశించారు. వేసవి దృష్ట్యా ఎలాంటి విద్యుత్ అంతరాయం రాకుండా పుష్కర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరాలో ఆటకం లేకుండా చూడాలని విద్యుత్ శాఖ అధికారులను ఆదేశించారు. సరస్వతి పుష్కరాల ప్రాధాన్యాన్ని భక్తులకు తెలియ జేయడానికి సమాచార శాఖ ద్వారా విస్తృత ప్రచారం చేపట్టాలని సూచించారు. సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిపిఓ నారాయణరావు, డిపిఆర్ఓ శ్రీనివాస్, విద్యుత్ శాఖ ఎస్ఈ మల్చూర్ నాయక్, పిఆర్ ఈఈ వెంకటేశ్వర్లు, దేవాలయ ఈఓ మారుతి, మహదేవపూర్ తహసిల్దారు, ఎంపీడీవో తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణను ఎటిఎంగా వాడుకుని లూటీ

- బిఆర్ఎస్‌పై విప్ బీర్ల ఐలయ్య విమర్శలు




హైదరాబాద్, డిసెంబర్30 (జనంసాక్షి) : బీఆర్ఎస్ పై ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. కేటీఆర్.. తెలంగాణ ప్రజలు ఏం అనుకుంటారో అనే సోయి లేకుండా మాట్లాడుతున్నారని దుయ్యబట్టారు. తెలంగాణను ఏటీఎం లాగ వాడుకుని లూటీ చేసి.. ఇప్పుడు మాట్లాడుతున్నాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కొత్త సంవత్సరంలోనైనా.. కేటీఆర్‌కు మంచి బుద్ధి ప్రసాదించాలని దేవుణ్ణి కోరుతున్నట్లు తెలిపారు. మరోవైపు.. ఈరోజు ప్రతిపక్ష నాయకుడు కేసీఆర్ సభకు వస్తారు అనుకున్నా.. మన్మోహన్ సింగ్ మంత్రి వర్గంలో కేసీఆర్ మంత్రిగా పని చేశారు.. కనీసం అందుకైన సభకు వచ్చి సంతాపం చెప్తారు అనుకున్నా.. కానీ రాలేదన్నారు. వచ్చే ఏడాదిలో హరీష్ రావు, కేటీఆర్‌లకు సినిమా చూపిస్తామని బీర్ల ఐలయ్య హెచ్చరించారు. సంక్రాంతికి రైతులకు రైతు భరోసా ఇస్తామని.. నిజమైన రైతులకు రైతు భరోసా ఇస్తామని తెలిపారు. మరోవైపు.. బీఆర్ఎస్ బీసీలకు అన్యాయం చేసిందని ఆరోపించారు. 2018లో ఉన్న రిజర్వేషన్ తగ్గించింది బీఆర్ఎస్ అని తెలిపారు. కేటీఆర్ జైలుకు పోవడం ఖాయం.. ఇప్పటికే కవిత బెయిల్ మీద ఉంది.. కేసీఆర్ ఫాంహౌస్‌లో ఉన్నాడు.. హరీష్ కొత్త దారులు వెతుక్కుంటున్నారని బీర్ల ఐలయ్య తెలిపారు. 2025లో పార్టీ అధ్యక్షుడి ఎన్నిక అంటున్నాడు కేటీఆర్.. బావ బామ్మర్దిలు కలిసి కేసీఆర్ ను సభకు రానివ్వడం లేదు.. పార్టీ అధ్యక్షుడి సంగతి ఏంటో..? అని బీర్ల ఐలయ్య ప్రశ్నించారు. బీఆర్ఎస్, బీజేపీ ఒక్కటేనని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల్లో ఒక్కటి అయ్యారు కాబట్టి.. బీఆర్ఎస్ కి ఒక్క సీటు రాలేదని అన్నారు. లిక్కర్ కేసులో బెయిల్ మీద ఉన్న కవిత.. బీసీల గురించి మాట్లాడుతున్నారు.. మీరు బీసీలను మోసం చేస్తేనే కదా.. మిమ్మల్ని ఓడగొట్టిందని బీర్ల ఐలయ్య వ్యాఖ్యానించారు.

## చర్చించుకోండి

- జనవరి 3న సమావేశం కావాలని రైతులకు సుప్రీం ఆదేశం ఆదేశాలు
- చర్చలకు సిద్ధమైన కేంద్రం
- సమ్మతి తెలిపిన ఎస్‌కేఎం

స్తంభించిపోయింది. రైతులు పెద్ద ఎత్తున రోడ్లపైకి వచ్చి బంద్‌లో పాల్గొ న్నారు. వాణిజ్య, వ్యాపార, విద్యా సంస్థలు మూతపడ్డాయి. రోడ్డు, రైలు మార్గాలను రైతులు దిగ్బంధించారు. అమృత్‌సర్‌లోని గోల్డెన్ గేట్, బటిండాలోని రాంపురా ఫుల్, మొహాలీలోని ఐఐఎస్‌ఈఆర్ చౌక్ వద్ద ఎయిర్‌పోర్ట్ రోడ్డు, కురాలి రోడ్ టోల్ ప్లాజా, లాల్రూ సమీపంలోని అంబాలా ఢల్లీ హైవే, ఖరార్ మొరిండా హైవే సహా కీలక మార్గాలను రైతులు దిగ్బంధించారు.

పంజాబ్ అంతటా ప్రధాన రహదారులు, మార్కెట్ ప్రాంతాలు మూతపడ్డాయి. మొత్తంగా రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 200కిపైగా రోడ్లను రైతులు బ్లాక్ చేశారు. దీంతో రవాణా సేవలకు తీవ్ర అంతరాయం ఏర్పడిరది. మరోవైపు రైతుల బంద్ రైళ్ల రాకపోకలపై కూడా తీవ్ర ప్రభావం పడిరది. ఢల్లీ పంజాబ్ మధ్య రాకపోకలు సాగించే దాదాపు 163 రైల్వే సర్వీసులకు రద్దయ్యాయి. విమానాలు, వైద్య, పెళ్లి, ఉద్యోగ ఇంటర్వ్యూ సహా అత్యవసర సేవలను బంద్ నుంచి మినహాయింపు ఇచ్చారు. రైతుల బంద్ నేపథ్యంలో పంజాబ్ పోలీసులు అప్రమత్తమయ్యారు. మొహాలి జిల్లా అంతటా దాదాపు 600 మంది పోలీసు సిబ్బంది మోహరించారు. సీనియర్ పోలీస్ అధికారులు పరిస్థితిని నిశితంగా పర్యవేక్షిస్తున్నారు. ఉదయం 7 నుంచి సాయంత్రం 4 గంటల వరకు ఈ బంద్ కొనసాగనున్నట్లు రైతు సంఘాలు ప్రకటించాయి.

## రైతుబంధు ఇవ్వాలన్న సోయి కాంగ్రెస్‌కు లేదు

- రైతు కూలీలకు సాయం చేస్తానని మాట మార్చిండ్రు
- రాష్ట్రంలో మహిళలకు భద్రత కరువు
- ప్రతి ఐదు గంటలకొక మహిళ కిడ్నాప్ : ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత



హైదరాబాద్, డిసెంబర్ 30 (జనంసాక్షి) : రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని ఎమ్మెల్సీ కవిత ఆగ్రహం వ్యక్తం చేశారు. నిజామాబాద్ జిల్లా బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ కేసీఆర్ ప్రజలను కన్నబిడ్డలను చూసుకున్నట్లుగా చూసుకున్నారని తెలిపారు. కానీ, కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేసి అధికారంలోకి వచ్చిందని.. రైతుబంధు ఇవ్వాలన్న సోయి ప్రభుత్వానికి లేదని మండిపడ్డారు. రైతు కూలీలకు కూడా సాయం చేస్తామన్న ప్రభుత్వం.. ఇప్పటికీ ఏం చేయలేదన్నారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని.. రాష్ట్రంలో ప్రతీ మూడు గంటలకు మహిళలపై ఒక అత్యాచారం జరుగుతోందని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రతీ ఐదు గంటలకు ఒక మహిళా కిడ్నాప్ అవుతోందని.. మహిళా భద్రత కోసం కేసీఆర్ షీటీమ్స్ ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. ఇప్పుడు పోలీసులు కాంగ్రెస్ నేతలు చుట్టూ తిరగడం తప్పా.. ఏం చేయడం లేదని ఆరోపించారు. కేసీఆర్ హయాంలో పోలీసులు పీపుల్స్ ఫ్రెండ్లీగా ఉండేదని.. ఇప్పుడు కాంగ్రెస్ ఫ్రెండ్లీ పోలీసింగ్ జరుగుతోందని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు కనీస భద్రత లేకపోవడం దారుణమని.. సీఎం రేవంత్ రెడ్డి మహిళా భద్రతపై ప్రత్యేకంగా సమీక్షించాలని డిమాండ్ చేశారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే.. రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు రెండు పెద్ద ఎన్ కౌంటర్లు జరిగాయని.. తుపాకీ మోతలు ఉండవద్దన్న లక్ష్యంతో పరిపాలన చేసిన వ్యక్తి కేసీఆర్ అని.. ఇవాళ రేవంత్ రెడ్డి శాంతి భద్రతలకు భగ్నం చేసే విధంగా వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. కాళేశ్వరంపై దుష్ప్రచారం చేసిన కాంగ్రెస్ ప్రభుత్వం బిల్లులు మాత్రం విడుదల చేసిందని.. రైతులను నరకయాతన పెట్టడానికి భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిన ప్రభుత్వం రీసర్వే చేసే ముందు భూములపై శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. భూముల రీసర్వే పేరిట ఒకరి పేరు మీద ఉన్న భూమిని మరొకరి పేరు మీద రాయన్న నమ్మకం ప్రజలకు, రైతులకు లేదని.. కాంగ్రెస్ పై ప్రజలు నమ్మకం కోల్పోయారన్నారు. ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని.. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీఆర్ఎస్ సత్తా చాటాలన్నారు. రాబోయే రోజులు బీఆర్ఎస్‌వేనని.. నిజామాబాద్ జిల్లా అనాథగా మారిందని.. జిల్లా నుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరని.. ఎంపీ ఉన్నా లేనట్లే.. ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు పవర్ లేదన్నారు. ఓడిపోయిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్రమాలకు హాజరవుతున్నారన్నారు. నిజామాబాద్‌కు ఆరు నెలల నుంచి పోలీసు కమిషనర్ లేకపోవడం దారుణమన్నారు. ఏడాదికాలంలో ఒక్క రూపాయి కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదని.. కాంగ్రెస్ ఏడాది పాలనలో ఒక కొత్త పని చేపట్టలేదన్నారు. ఎస్సారెస్పీ నుంచి నిజామాబాద్ రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం నీళ్లు ఇవ్వలేదన్నారు. మేడిగడ్డ విషయంలో కేసీఆర్‌ను బద్నాం చేయాలన్న పిచ్చి ప్రయత్నంతో ఎస్సారెస్పీని ఎండబెట్టారని ఆగ్రహం వ్యక్తం చేశారు. పెండింగ్ ప్రాజెక్టుల గురించి ప్రభుత్వాన్ని నిజామాబాద్ జిల్లా ఎమ్మెల్యేలు ఎందుకు ప్రశ్నించడం లేదని నిలదీశారు. షబ్బీర్ అలీకి నిజామాబాద్‌పై ఆలోచన లేదని, పట్టిలేదన్నారు. నిజామాబాద్ జిల్లాలో ఇష్టానుసారంగా ఇసుక దందా జరుగుతోందని.. ఇప్పుడు మైనింగ్ శాఖ ఆదాయం తగ్గిందన్నారు.

## హత్యకేసులో ముగ్గురు నిందితుల అరెస్ట్



కాటారం, డిసెంబర్ 30 (జనంసాక్షి) : కాటారం మండలం కేంద్రం లోని ఇప్పలగూడెంకు చెందిన డోంగరి బుచ్చయ్య ను హత్య చేసిన కేసులో ముగ్గురిని అరెస్ట్ చేసినట్లు కాటారం సీఐ నాగార్జున రావు, ఎస్ ఐ అభినవ్ లు తెలిపారు. సోమవారం కాటారం పోలీస్ స్టేషన్ లో ఏర్పాటు చేసిన సమావేశం లో హత్య కు సంభందించిన వివరాలను తెలిపారు. మృతుడి భార్య 27 రోజున ఫిర్యదిదారు ఇచ్చిన ఫిర్యాది మేరకు కాటారం పోలీస్ వారు కేసు నమోదు చేసి దర్యాప్తులో భాగంగా ఈ.నాగార్జునరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, కాటారం, ఎం.అభినవ్, సబ్-ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, కాటారం, ఏ.శ్రీనివాస్, సబ్-ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, కాటారం మరియు సిబ్బంది నేర స్థలానికి వెళ్లి నేరముకు సంభందించిన వివరాలను సేకరించి, తదుపరి క్లూస్ టీం రాజ్ కుమార్, ఇన్స్పెక్టర్ అఫ్ ఫింగర్ ప్రింట్ బూరో, భుపాలపల్లి నేర స్థలమును పరిశీలించి నేరానికి సంబందించిన వస్తువులను సిజ్ చేయడం జరిగింది. కేసు విచారణలో భాగంగా తేది: 30.12.2024 రోజున పై ముగ్గురు నిందితులను సీఐ, కాటారం, ఎస్ఐ కాటారం మరియు సిబ్బంది నేరస్తులను కాటారం లోని ట్రైబల్ స్కూల్ వద్ద అదుపులోకి తీసుకొని విచారించగా నేరమును అంగికరించి ఈ కాటారం శివారులో గల లావణ పట్ట యందు గల 30 గుంటల భూమి విషయంపై మృతునికి మరియు నిందితుడికి గత కొన్ని సంవత్సరాల నుండి భూమి తగాదా నడుస్తుంది, ఇట్టి భూమి తగాదా విషయంలో అనేక సార్లు పెద్దమనుషుల సమక్షంలో పంచాయతీలు కూడా జరిగినవి, కానీ అట్టి భూమి సమస్య పరిష్కారం కాలేదు, నిందితులు ఏ1 నుండి ఏ3 అట్టి భూమి ని దున్నిన ప్రతి సారి మృతుడు భూమిని దున్ననివ్వకుండా అడ్డుపడేవాడు, ఇట్టి భూమి సమస్యను మనసులో పెట్టుకొని నిందితులు పథకం ప్రకారం మృతుడిని చంపాలనే ఉద్దేశంతో దుంగ కట్టెతో మృతుడి పై విచక్షణా రహితంగా దాడి చేసినారు, వెంటనే అక్కడకి మృతుడి భార్య మరియు ఇద్దరు బిడ్డలు రావడం తో నిందితులు పరారు అయ్యారు, వెంటనే అతని కుటుంబ సభ్యులు కోన ఉపిరితో రక్తపు మడుగులో పడి ఉన్న మృతుడిని భుపాలపల్లి ప్రభుత్వ హాస్పిటల్ కి తీసుకువెళ్ళిన తరువాత డాక్టర్ చనిపోయినట్లు నిర్ధారించారు. నాగార్జునరావు, సర్కిల్ ఇన్స్పెక్టర్ అఫ్ పోలీస్, కాటారం గారు కాటారం సర్కిల్ ప్రజలకు తెలియజేయునది ఏమనగా ఈ విదంగా భూమి వివాదాలు, వ్యక్తిగత వివాదాలు ఉన్న వారు, వాటిని సామరస్యంగా గాని, కోర్ట్ లో గాని, పోలీస్ స్టేషన్ లో గాని పరిష్కరించుకోవాలి అంతే గాని చట్టాన్ని చేతులోకి తీసుకోని ఈ విదంగా నేరాలకు పాల్పడితే కొత్త చట్టాల ప్రకారం కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది అని తెలిపారు.

# 4 కోడ్లు అమలు చేయనున్నారా?





ఎండి.మునీర్
సీనియర్ జర్నలిస్ట్,
విశ్లేషకులు
9951865223

4 కోడ్లు అమలు చేయనున్నారు.గత నాలుగేండ్లు గా కార్మిక సంఘాలు వ్యతిరేకస్తూ వస్తున్న 44 కార్మిక చట్టాలను నాలుగు కోడ్లు గా మార్చిన విధానం ను అమలు చేయడానికి కేంద్రం తన పావులు కదుపుతున్నది. సమ్మె హక్కు మీద నిషేధం. కార్మిక రంగానికి తీవ్ర నష్టం చేకూర్చే కోడ్ ల అమలు వల్ల కార్మికుడి చివరి ఆయుధం, హక్కు, అయిన సమ్మె హక్కును, ప్రశ్నించే హక్కును కూడ కోల్పోయే పరిస్థితి వస్తుంది. యాజమాన్యం చేతిలోకి కార్మిక చట్టాలు వెళ్లిపోయే పరిస్థితి ఉంటుంది. కార్మిక సంఘాలు నామ మాత్రంగా మిగిలి పోయే పరిస్థితి ఉంటుంది.ప్రస్తుత 2024-25ఆర్థిక సంవత్సరం చివరి నాటికి నాలుగు లేబర్ కోడ్‌ల ముసాయిదా నిబంధనలను భారతదేశంలోని మొత్తం 36 రాష్ట్రాలు మరియు కేంద్రపాలిత ప్రాంతాలు అంగీకరిస్తాయని కార్మిక, ఉపాధి మంత్రిత్వ శాఖ విశ్వసిస్తోంది.

**లేబర్ కోడ్ అమలుకు..**

ఇది 2020 నుండి పెండింగ్‌లో ఉన్న లేబర్ కోడ్‌లను సజావుగా అమలు చేయడానికి మార్గం సుగమం చేస్తుంది "31 రాష్ట్రాలు మరియు ఢిల్లీ మరియు పశ్చిమ బెంగాల్‌తో సహా కేంద్ర పాలిత ప్రాంతాలు," అని కార్మిక మరియు ఉపాధి కార్యదర్శి సుమితా దావ్రా చెప్పారు ముసాయిదా నిబంధనల ముందస్తు ప్రచురణ మార్చి 2025 నాటికి పూర్తవుతుందని భావిస్తున్నారు. "ఈ సంవత్సరం ఆరు ప్రాంతీయ సమావేశాల ద్వారా రాష్ట్రాలతో విస్తృతమైన సంప్రదింపుల తర్వాత ఇది సాధ్యమైంది, వారి డొమైన్‌లో నిబంధనలను రూపొందించడానికి మరియు వారి నియమాలు కేంద్ర నిబంధనలకు అనుగుణంగా ఉన్నాయని నిర్ధారించడానికి" వేతన నియమావళిని 2019లో పార్లమెంట్ ఆమోదించగా, సామాజిక భద్రత కోడ్, పారిశ్రామిక సంబంధాల కోడ్ మరియు వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ 2020లో ఆమోదించబడ్డాయి. కేంద్రం ఈ కోడ్‌ల కింద నిబంధనలను సకాలంలో రూపొందించినప్పటికీ, కోడ్‌ల అమలు తర్వాత ఎటువంటి చట్టపరమైన సమస్యలను నివారించడానికి అన్ని రాష్ట్రాలు తమ తమ ప్రాంతాలలో నిబంధనలను రూపొందించడానికి వేచి ఉన్నాయి.

శనివారం మంత్రిత్వ శాఖ విడుదల చేసిన సంవత్సరాంత సమీక్ష ప్రకారం, ఈ కాలంలో నాగాలాండ్ ఇప్పటికే సామాజిక భద్రత కోడ్ మరియు వృత్తి భద్రత, ఆరోగ్యం మరియు పని పరిస్థితుల కోడ్ కింద ముసాయిదా నిబంధనలను ప్రచురించింది, అయితే సిక్కిం ఇప్పటికే వృత్తిపరమైన భద్రత, ఆరోగ్యం కింద డ్రాఫ్ట్ నిబంధనలను ప్రచురించింది. మరియు వర్కింగ్ కండిషన్స్ కోడ్ వర్కింగ్ కండిషన్స్ కోడ్ కింద డ్రాఫ్ట్ రూల్స్‌ను ఇప్పటికే ప్రచురించింది మరియు అండమాన్ మరియు నికోబార్ దీవులు పారిశ్రామిక సంబంధాల కోడ్ కింద డ్రాఫ్ట్ రూల్స్‌ను ఇప్పటికే ప్రచురించాయి.4 కోడ్ల అమలు వల్ల మొత్తం కార్మిక రంగం ఇబ్బందుల్లో పడిపోతుంది. కార్మిక సంఘాలకు చెందిన, ప్రస్తుతం అమలులో ఉన్న ఎన్నో హక్కులు హరించ బడతాయి.




**కార్మిక సంఘాలు పోరాడాలి**

అందుకే 2020 నుంచి కార్మిక సంఘాలు వీటిని వ్యతిరేకిస్తూ వస్తున్నాయి. ఇప్పుడు కేంద్రం 4 కోడ్ల అమలు ను వేగవంతం చేసింది!పార్లమెంట్ లో బయట 44 కార్మిక చట్టాలను 4 కోడ్లు గా మార్చే కేంద్రం ప్రతిపాదనను విపక్షపార్టీలు వ్యతిరేకించినప్పటికి, మిగతా బిల్లుల మాదిరే కేంద్రం ఏక పక్షం గా ఈ విషయం లోను వ్యవహరించింది. ఇప్పటికే ప్రభుత్వ రంగం పుట్టిందే చావడానికని, గతంలోనే పేర్కొని, ప్రభుత్వ రంగం ను నిర్వీర్యం చేసేసిన మన ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ కి అయితే, మొత్తం పరిశ్రామిక రంగం ను తన మిత్రుడు,గౌతమ్ అదాని, అంబానీ లాంటి మిత్రులకు అప్ప జెప్పే పనిలో ఎలా నిమగ్నం అయి ఉన్నారో చూస్తున్నాము. ఇలా ఇప్పుడు 44 కార్మిక చట్టాలను, నాలుగు కోడ్లుగా మార్చి అమలు చేయడానికి రంగం సిద్ధం చేయడం ను ఏమంటాము! కార్మికరంగం, కార్మిక సంఘాలు, ప్రజా ప్రతినిధులు, కలిసి పోరాడితే తప్ప, ఈ నాలుగు కోడ్ల అమలు ఆగే పరిస్థితి కనిపించడం లేదు!కార్మిక సంఘాలు గట్టిగా వ్యతిరేగించాల్సిన పరిస్థితి ఉన్నది! అనుకున్న విధంగా నాలుగు కోట్ల అమలు అనేది, తీవ్ర ఆందోళనకర విషయంగా పేర్కొనక తప్పదు.

# సినిమా సంస్కరణలకు సరైన సమయం ఇదే..

ఏదైనా ఒక సామాజిక సమస్య ఏర్పడ్డప్పుడు దానిపై ప్రజలు మాట్లాడుతారు, విభిన్న కోణాలలో చర్చిస్తారు. ఇలాంటి సమయంలో వార్తాపత్రికలలో, సామాజిక మాధ్యమాలలో, టి.వి లాంటి ప్రసార సాధనాలలో ఆ సమస్య కొన్నాళ్లు నలుగుతుంది. ఇక్కడ రెండు రకాలుగా ఆ సమస్య సమాజం నుండి మాయమవుతుంది. ఒకటి సమస్యకు తగిన పరిష్కారం దొరకడం, రెండు పరిష్కారం లభించ కుండానే నీరుగారిపోవడం. ఇప్పుడు ఎందుకు ఈ ప్రస్తావన అంటే ఈ మధ్యన 'పుష్ప 2' సినిమా అనేక రకాలుగా హల్చల్ చేస్తూనే ఉంది. ఈ సినిమా 'బెనిఫిట్ షో'లో జరిగిన సంఘటనలపై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అసెంబ్లీలో చేసిన ప్రసంగం నిజంగా ' నిజాలు ' ను ప్రతిబింబి ంచింది. ఇటువంటి తరుణంలోనే తెలుగు 'సినిమా' సమస్యలకు పరిష్కారం వెతకవలసిన బాధ్యత ఇటు సమాజం, అటు ప్రభుత్వాలపైన ఉంది.

**సినిమాలు అవసరమా?**

ఈ ప్రశ్నకు సమాధానం విలువలుతో సందేశాత్మక సినిమాలు అవసరమే! టికెట్ కొనుక్కుని ప్రేక్షకుడు థియేటరకు ఎందుకు వస్తాడు? హాయిగా, సంతోషంగా వినోదాన్ని పొందడానికి! సినిమా ప్రధాన లక్ష్యం ప్రేక్షకులకు విలువలతో కూడిన వినోదాన్ని, ఆనందాన్ని అందించడం. కొన్ని సామాజిక సమస్యలను స్పృశించి ప్రజలలో మార్పు తేవడం. సమాజానికి మంచి సందేశాన్ని అందించడం. కానీ ప్రస్తుతం వస్తున్న కొన్ని సినిమాలలో వినోదం మాట దేవుడెరుగు ! యువత పెడ త్రోవను పట్టిస్తున్నాయి. ఇప్పుడు సినిమా పక్కా వ్యాపారం. అధిక లాభాలు సంపాదించే ఒక అందమైన బిజినెస్.

**వినోదం తక్కువ.. అశ్లీలం ఎక్కువ :** ప్రజాస్వామ్య సమాజాలలో ప్రభుత్వ వ్యవస్థలే పట్టుగొమ్మలు. అటువంటి వ్యవస్థలను తప్పుడుగా చూపించే కథాంశంగా ఉండే సినిమాలు వస్తున్నాయి. వీటిలో వాస్తవానికి దూరంగా ఉండే అంశాలు ఉంటున్నాయి. సినిమాలో హీరో అన్నింటికీ అతీతుడు. ఎంతమందినైనా ఒంటి చేత్తో కొడతాడు. అలా కొడితేనే మరి హీరో ! ఎన్నో వికృత చేష్టలు చేసినా తప్పులేదు. అశ్లీల పదాలు వాడొచ్చు. తప్పుచేసే వ్యక్తులకు న్యాయస్థానాలతో పనిలేకుండా శిక్షిస్తాడు. వీలైతే ఆగ్రహావేశాలతో చంపేస్తాడు. ఇటువంటి చిత్రాలు వలన వ్యవస్థలపై ప్రజలకు నమ్మకం పోయేలే ఒక నెగిటివ్ భావనను కలిగిస్తున్నాయి. హీరో పాత్ర సమాజం దృష్టిలో పాజిటివ్గా ఉండాలి. అంతే తప్ప ఒక స్మగ్లర్ని కూడా హీరోగా చూపిస్తే సమాజానికి ఆ సినిమా ఇచ్చే ' సందేశం ' ఏమిటి ? విద్యాపరంగా ఉన్నత స్థానాల్లో ఉండే ఉపాధ్యాయులపై సెటైర్లు, కౌంటర్లు వేస్తూ గురువులను ఒక జోకర్లా చూపించే పాత్రలను మన దర్శకులు సృష్టిస్తున్నారు. ఇదేనా చిత్రాలు గురువులకు ఇచ్చే గౌరవం ! ఇటువంటివి విద్యార్థులు చూసి నిజ జీవితంలో ఆచరించారా ?

**అధిక బడ్జెట్ అవసరమా? :** వందల కోట్లు ధనాన్ని



వృధా చేసి ఒక చిత్రాన్ని నిర్మించాలా? ఓకే! అది నిర్మాతలు ఇష్టం అనుకుందాం. వారు నష్టపోకుండా ఉండాలంటే కొన్ని వారాలు పాటు సినిమా టికెట్ ధరలు పెంచే వెసులుబాటు కావాలా వారికి ? వచ్చిన లాభాలుతో దేశానికి వీరు ఏమి చేస్తున్నారని రాయితీలు కావాలి ? విలువలతో కూడిన సందేశాత్మక చిత్రాలు తీసే సినిమాలను ప్రోత్సహించడానికి రాయితీలు ఇవ్వడం తప్పు కాదు. అటువంటివాటికి రాయితీలు ఇవ్వాలి కూడా. పెద్ద పెద్ద నిర్మాతలు సిండికేట్ అయి ఒక 'చిన్న సినిమా'లకు కనీసం విడుదల చేసే అవకాశం రాకుండా చేస్తున్నారు. చిన్న సినిమాలను చంపేస్తున్నారు.

**సినిమా వ్యూహం :** సినిమా విడుదలకాక ముందే రకరకాలైన పేర్లతో అనేక కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. ఈ షోలలో విడుదల కాబోయే సినిమా గురించి లేనిపోని ఒక కృత్రిమ హైప్ సృష్టిస్తున్నారు. ఫట్ అయిన చిత్రాల్ని కూడా హిట్ చేసే కొన్ని ఏజెన్సీలు ఉన్నాయి. వీరు వివిధ సామాజిక మాధ్యమాల్లో చెత్త సినిమాలకోసం ఊదర కొట్టి కొట్టి మన కర్ణబేరిలకు కన్నాలు పెడుతున్నారు. " ఆహా ! ఓహో ! ఇటువంటి చిత్రం ఇంతవరకు రాలేదు ! గొప్ప స్టోరీ ! హీరో యాక్టింగ్ విరగతీసేసాడు ! " లాంటి పలుకులు పలుకుతూ సామాజిక మాధ్యమాల్లో పనికిరాని దుస్తులు ధరించిన హీరోయిన్ బొమ్మ ఒక అర సెకను చూపిస్తారు. ఇది వీళ్ళ ట్రిక్. ఇంకా ఒక సినిమాని పార్ట్ 1, పార్ట్ 2 అని విడదీసి రెండుసార్లు ప్రేక్షకులను సినిమాహాళ్ళకు రప్పించి వాళ్ళ జేబులకు చిల్లు వేస్తున్నారు. ఏమీ తెలియని సామాన్య ప్రేక్షకులు ఇవి నిజాలని నమ్మి సినిమాలు చూసేస్తున్నారు. సెన్సార్ వాళ్ళు ఈ సినిమాలను చూసి సర్టిఫికేట్ ఇస్తున్నారా? లేక చూడకుండా ఇస్తున్నారా ? అనే సందేహం ఇటువంటి అనైతిక, అశ్లీల సినిమాలను చూసే సామాన్యుడి మెదడులో మెదులుతున్న ప్రశ్న.

**సంస్కరణలు అవసరం:** ప్రభుత్వం, భారీ బడ్జెట్తో తీసిన సినిమాలపై ఎక్కువ శాతం పన్నును ప్రభుత్వం విధించాలి. ఇంకా ఎట్టి పరిస్థితులలో కూడా సినిమా టికెట్ ధరలు పెంచుకోడానికి అవకాశం ఇవ్వకూడదు. ఒక నగరంలో సగం కంటే ఎక్కువ సినిమా హాళ్లలో రిలీజ్ కాకుండా చేసి చిన్న సినిమాలను బ్రతికించాలి. ప్రి రిలీజ్ ఈవెంట్స్ జరిపేటప్పుడు ఏవైనా జరగరాని సంఘటనలు జరిగితే ఆ సినిమా యూనిట్ వారిని బాధ్యులు చేయాలి.


**మార్గదర్శకాలు అవసరం:** ప్రతీ సినిమా కొన్ని మార్గదర్శకాలను అనుగుణంగా చిత్రీకరించేటట్లుగా ప్రభుత్వాలుఉండేటట్లు చట్టం చేయాలి. అవి 'ఒక చిత్రం వినోదాత్మకంగా ఉండాలి. సమాజానికి కీడు చేసే విధంగా ఉండగూడదు. చట్ట వ్యతిరేక పనులు చేసే వారిని హీరోలుగా చూపించగూడదు. అశ్లీలతకు, అనైతికతకు తావుండగూడదు. కుటుంబ సమేతంగా చూసే విధంగా ఉండాలి. ఒక సినిమా ఒక భాగం గానే ఉండాలి. అంతే తప్ప సినిమా 1, సినిమా 2,....ఇలా సీక్వెన్స్ సినిమాలు రాకుండా చూడాలి.

జనక మోహన రావు దుంగ
ఫోన్: 8247045230

# నిరుద్యోగ ఆత్మహత్యలకు కారకులెవరు..?

గత కొన్నేళ్లలో ప్రజల్లో నిరుద్యోగం, నిరాశనిస్పృహలు గణనీయంగా పెరిగాయి. నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు చేసుకుంటున్నవారి సంఖ్య చాలా ఎక్కువగా ఉంది. ప్రభుత్వం చెబుతున్నా లెక్కల మాట అటుంచితే వాస్తవంలో పరిస్థితి ఇంకా ఘోరంగా ఉంది.దేశంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉంది.లక్షల్లో యువత ఉద్యోగాలకు సిద్ధమవుతున్న వేళ వారికి ఉద్యోగాలు దక్కట్లేదు.అదేవిధంగా నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతున్నాయి.దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు పెరుగుతుంటే, తెలంగాణలో నిరుద్యోగిత రేటు తగ్గుతుంది. కేంద్ర ప్రభుత్వం వెల్లడించినటువంటి నేషనల్ క్రైమ్ రికార్డు బ్యూరో (ఎన్ సీ ఆర్ బీ) గణాంకాలు, తాజాగా సెంటర్ ఫర్ మానిటరింగ్ ఇండియన్ ఎకానమీ (సీఎంఐఈ) విడుదల చేసిన నివేదిక ఇదే విషయాన్ని స్పష్టం చేస్తున్నాయి.2016 - 2019 మధ్య కాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు 24 శాతం పెరిగినట్టు ఎన్సీఆర్బీ గణాంకాల ద్వారా వెల్లడైంది. దేశవ్యాప్తంగా నిరుద్యోగం కారణంగా 2018 నుండి 2020 వరకు 9,140 మంది ఆత్మహత్యలకు పాల్పడ్డారని హోంశాఖ సహాయ మంత్రి నిత్యానంద రాయ్ సైతం రాజ్యసభలో తెలిపారు.2014 తో పోలిస్తే 2020 లో నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు 60 శాతం పెరిగాయి .2014 నుంచి 2017 వరకు నిరుద్యోగం కారణంగా ఆత్మహత్యలు పెద్దగా పెరగలేదు కానీ,2020 లో ఈ సంఖ్య అకస్మాత్తుగా పెరిగింది.ఇది చాలా పెద్ద మార్పు.2020 లో ఆత్మహత్యలు ఇంతలా పెరగడానికి గత సంవత్సరాల్లో ఎలాంటి మార్పు చోటు చేసుకున్నాయో పరిశీలించాలి.ఒక్కరోజులో ఉద్యోగం పోవడమో, లేదా రాకపోవడమో కారణంగా ఎవరూ ఆత్మహత్య చేసుకోరు. పరిస్థితులు మెల్లమెల్లగా విషమించి ,పరిస్థితులను భరించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు యువత .

ఐదో ఎకనామీ దేశంగా దూసుకెళ్తున్న భారత్ ను పట్టి పీడిస్తున్న ప్రధాన సమస్య నిరుద్యోగ సమస్య.2014 లో బీజేపీ అధికారంలోకి వచ్చినప్పటి నుండి రికార్డు స్థాయిలో నిరుద్యోగ సమస్య పెరిగిపోయింది.తాము అధికారంలోకి వస్తే సంవత్సరానికి ఒక కోటి ఉద్యోగాలు కల్పిస్తామని చెప్పి,ఎన్నికల్లో ప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక ఆ ఊసే లేదు.2019 సార్వత్రిక ఎన్నికల్లో తమ పార్టీకి ఓట్లు వేస్తే మరో అడుగు ముందుకేసి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పారు.2014 లో అధికారంలోకి వచ్చినప్పుడు నిరుద్యోగిత రేటు 5.44 శాతం ఉండగా 2017 లో 5.44 శాతం వద్ద ఉన్న తర్వాత నాలుగేళ్లపాటు ఇదేవిధంగా నత్తనడకన కొనసాగింది.2019 లో కోవిడ్ కారణంగా ప్రపంచ దేశాల ఆర్థిక వ్యవస్థ తీవ్రంగా దెబ్బతింది. డిమాండ్ సప్లై గొలుసు దెబ్బతినడం, కార్మికుల వలస ఇతర కారణాలరీత్యా 2020 నాటికి నిరుద్యోగ సమస్య 8 శాతానికి పెరిగింది. 2021 లో 2.02 శాతం పుంజుకొని 5.98 శాతానికి క్షీణించింది. ప్రస్తుతం ఆర్థిక సంవత్సరం త్రైమాసికంలో నిరుద్యోగిత రేటు ఏకంగా 12.76 శాతం నమోదైంది.మానవాభివృద్ధి నివేదిక ప్రకారం 192 దేశాల్లో నిర్వహించిన సర్వేల్లో ప్రపంచ దేశాల్లో ఐదో అతిపెద్ద ఆర్థిక దేశంగా ఎదుగుతున్న భారత్ ర్యాంకు నిరుద్యోగ ఆత్మహత్యల్లో 132 కు పడిపోయింది.ఇక మన దాయాది దేశాల్లో పరిస్థితి మరీ అధ్వానంగా ఉంది. నేపాల్ 143 ర్యాంక్, పాకిస్థాన్ 161 వ ర్యాంకులో ఉన్న ఇదేమీ ఓదార్పునిచ్చే విషయం కానే కాదు.మన పొరుగు దేశాల లిస్టులో ఉన్న భూటాన్ 127 వ స్థానంలోను, బంగ్లాదేశ్ 129 వ స్థానల్లో వుండి మనకంటే ఎంతో బెటర్ గా ఉన్నాయి. భారత్ కన్నా పై ర్యాంకుల్లో నిలిచాయి.తాజా మానవాభివృద్ధి నివేదిక 2021 -2023 చూస్తే మన దేశంలో నిరుద్యోగ సమస్య ఊహించని స్థాయికి చేరింది. 2020 - 2021 లో 24 శాతం నిరుద్యోగులు ఆత్మహత్యలు జరిగాయి.నిరుద్యోగ భృతే కాకుండా అప్పులపాలవడం, దివాలా వంటి ఆర్థిక సమస్యల కారణంగా కూడా 2018 -2020 మధ్య ఆత్మహత్యలు పెరిగాయి.ఈ మూడేళ్లలో ఆర్థిక సమస్యల కారణంగా 16,091 మంది ఆత్మహత్య చేసుకున్నారు.2019 లో అత్యధికంగా 5,908 మంది ఆత్మహత్య



చేసుకున్నారు.నేషనల్ క్రైమ్ రికార్డ్స్ బ్యూరో రిపోర్టు ఆధారంగా ఈ గణాంకాలను ప్రభుత్వం వెల్లడించింది.2016 -2019 మధ్యకాలంలో దేశంలో నిరుద్యోగుల ఆత్మహత్యలు చాలా పెరిగాయి. దేశవ్యాప్తంగా 2016 లో నిరుద్యోగులు ఆత్మహత్య కేసులు 2,298 కాగా నమోదుకాగా ,2019 లో ఈ సంఖ్య 2,851 కి పెరిగింది. బిజెపి పాలిత రాష్ట్రాల్లో వీటి సంఖ్య ఎక్కువ ఉన్నట్టు గణాంకాలు వెల్లడిస్తున్నాయి. కర్నాటక ,మహారాష్ట్ర , గుజరాత్ రాష్ట్రాలతో పాటు, కేంద్రపాలిత ప్రాంతాల్లో సైతం నిరుద్యోగుల ఆత్మహత్యలు ఎక్కువగా నమోదవుతున్నాయి.కర్నాటకలో 2016 లో 224 ఆత్మ హత్యలు నమోదు కాగా 2019 నాటికి 553 కు ఎగబాకింది.2016 లో 2,298, నిరుద్యోగుల బలవన్మరణాలు జరిగితే,2017 లో 2,404 మంది,2018 లో 2,741 మంది,2019 లో 2,851 నిరుద్యోగుల ఆత్మహత్యలు వారి యొక్క బలవన్మరణాలు కనిపిస్తున్నాయి.తాజాగా వెలువడిన గణాంకాల ప్రకారం రాష్ట్రాలు కేంద్రపాలిత ప్రాంతాల వారీగా చూస్తే దేశంలో అత్యధికంగా హర్యానా లో 37.3 నిరుద్యోగ రేటు ఉంది.ఆ తర్వాత జమ్మూకాశ్మీర్ 32.8 ,రాజస్థాన్ 31.4, జార?ండ్ 17.3 ,త్రిపుర 16.3, గోవా 13.7, బీహార్ 12.8 నిరుద్యోగ రేటు గల రాష్ట్రాలుగా వున్నాయి.ఇక తెలంగాణ రాష్ట్రాన్ని కొస్తే నిరుద్యోగిత రేటును తగ్గించడంలో తెలంగాణ రాష్ట్రం మెరుగైన ఫలితాలు సాధించింది.సీఎంఐఈ నివేదిక ప్రకారం నిరుద్యోగిత రేటు 7 శాతం నుండి 4 శాతానికి పరిమితమైంది. రాష్ట్రంలో 4 శాతం ఉండగా, దేశంలో గ్రామీణ ప్రాంతాల్లో గత నెలలో 8.04 శాతం, పట్టణ ప్రాంతాల్లో 7.74 శాతం నిరుద్యోగ రేటు పెరిగింది.

ప్రపంచంలోనే టాప్ 6 ఆర్థిక వ్యవస్థలోని నిరుద్యోగిత రేటు ను పరిశీలిస్తే టాప్ 1 దేశమైన అమెరికాలో నిరుద్యోగిత రేటు 3.7 శాతంగా ఉండగా, రెండవ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా ఉన్న చైనాలో 5.40 శాతం, మూడో స్థానంలో ఉన్న జపాన్ 2.60 శాతం, జర్మనీలో ఇది 1.90 శాతం, యూకేలో నిరుద్యోగిత రేటు 3.80 శాతం ఉన్నాయి.ప్రపంచంలోనే ఏడువ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థ కలిగిన ఫ్రాన్స్ లో నిరుద్యోగిత రేటు 7.40 శాతం, ఎనిమిదో ఆర్థిక వ్యవస్థ కలిగిన కెనడాలో 4.90 శాతం, తొమ్మిదో ఆర్థిక వ్యవస్థ కలిగి ఉన్న ఇటలీలో 8.1 శాతం, పదవ ఆర్థిక వ్యవస్థ ఉన్న బ్రెజిల్ లో నిరుద్యోగిత రేటు 9.10 శాతంగా ఉంది .ఈ దేశాలతో పోల్చితే మన దేశ నిరుద్యోగ రేటు మరీ దారుణమైన స్థితి ఉన్నట్లు అనిపించదు.అయితే వేగంగా అభివృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థగా పేరుగాంచిన భారత్ కు మాత్రం ఇవి గొడ్డలిపెట్టు వంటిదే.

2020 మార్చి 1 నాటికి ప్రభుత్వ శాఖల్లో 8,72,243 పోస్టులు ఖాళీగా ఉన్నాయని పార్లమెంటులో వెల్లడించారు. పలువురు సభ్యులు అడిగిన ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ 2018 మార్చి 1 నాటికి 6,83,823 ఖాళీ పోస్టులు,2019 మార్చి 1 నాటికి 9,10,153 ఖాళీలు ఉన్నాయన్నారు.అంటే రెండింటికి పొంతనలేని సమాధానాలు చెబుతుంది కేంద్ర ప్రభుత్వం.రైల్వే రిక్రూట్మెంట్ బోర్డ్ (అర్ అర్ బి), స్టాఫ్ సెలక్షన్ కమిషన్ (ఎస్ ఎస్ సి) ,యూనియన్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ (యుపిఎస్ సి) ల ఆధ్వర్యంలో 2018-2019 నుంచి 2020-2021 వరకు 2,65,468 ఖాళీలను మాత్రమే భర్తీ చేశారు.

ఉద్యోగం కావాలనే సంకల్పంతో నిరుద్యోగులు కష్టపడి, ఒక ఉద్యోగాన్ని మనసులో ఫిక్స్ చేసుకొని, దాని కోసం కష్టపడి చదివి పరీక్షలకు సన్నద్ధమవుతున్నారు.అది రాకపోతే డిప్రెషన్ లోకి వెళ్లిపోయి,చిన్న పనులు కూడా చేయలేని స్థితిలో ఉన్నారు.అలా కాకుండా చిన్న చిన్న పనులు చేసుకుంటూ జీవితాన్ని ప్రారంభించాలి తప్ప, ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు మనసు నుండి తీసివేసి, బతకడానికి బలంగా తయారు కావాలి.అలాంటప్పుడే నిరాశ, నిస్పృహలో ఉన్న యువత కూడా ఒడుదుడుకులొచ్చినా దృఢసంకల్పంతో వారు అనుకున్న గమ్యాలను చేరుతారు.

డాక్టర్ మోటె చిరంజీవి
సామాజికవేత్త, విశ్లేషకులు
సెల్ : 9949194327

# క్యాలెండర్..!

నీ నలుసు కడుపులో పడ్డ కాంచి
"క్యాలెండర్ "ఎంచడం మొదలైతది..
బొడ్డు పేగు తెంచుకొని భూమిపై పడ్డ కాంచి
కొత్త క్యాలెండర్ అయితది నీ జీవితం
ఒక ఋతువు పోయి మరొ ఋతువు
వచ్చినట్టుగా..
ఒక్కొక్క దశను అధిగమిస్తూ
రంగురంగుల క్యాలెండర్లు ఎన్నో
దాటేస్తుంటావు..!
క్యాలెండర్ ఒకటే
ఒకరికి మోదం
మరొకరికి ఖేదం..!
ఒకడు తాగుతాడు మరొకడు తూలుతాడు..!
క్యాలెండర్లు ఎన్ని మారినా
క్యారెక్టర్ మార్చకుండా
క్యాలెండర్ చుట్టూ చేసేది అసలైన ప్రస్థానం...!
నీ ఉచ్వాస నిచ్వాసలు ఆగినప్పుడే...!
ఒక క్యాలెండర్ ముగిసి
మరోక క్యాలెండర్(కీ. శే) మొదలైతది..!
క్యాలెండర్లు మారుతున్నట్లే
క్యారెక్టర్లు మారుతుంటాయి..!



డాక్టర్ మహమ్మద్ హసన్
సహాయ ఆచార్యులు
సెల్ :9908059234

# గమ్యం

సహజ మరణం
సమాజ జీవితం
న్యాయ సమ్మతం
మానవ కర్తవ్యం
ప్రకృతి సమన్వయం
అదే మానవ సర్వస్వం
అదే మానవ పరమార్థం

రేడియమ్
9291527757

# తుపాను

నీకు ఓటిచ్చాం
నీకు కుర్చీ యిచ్చాం
నీకు రేపు చౌరస్తాలో చోటిస్తాం
నీకు వంశావ్యాపారానికి
బాటలు పరిచాము...

నీవు మాకు ఏమిచ్చావు
నీ గుండెపై చెయ్యి వేసుకుని చెప్పు
మమ్మల్ని ఇంకా కింది మెట్టుపైన ఉంచావు
నీలో మార్పు రాక పోతే
మాలోని ఓట్లతుపాను చవిచూస్తావు

రేడియమ్
9291527757

# రైతుల సమస్యలు ఎవరికి పట్టవా?

ఎవరు మాట్లాడిన ఓట్ల బ్యాంకు రాజకీయాల్లో రైతుల గురించి ప్రస్తావన చెపుతారు అరచేతుల స్వర్గం చూపుతారు జై జవాన్ జై కిసాన్ దేశానికి ప్రధానమైనవి అని శాస్త్రి చెప్పారు కానీ గిట్టుబాటు ధరలు లేక వ్యవసాయ ముడి సరుకులు ధరలు విపరీతంగా పెరిగి కూలీలు పెరిగి చాలామంది అప్పుల బాధలో బాధలో మునిగితేలుతున్నారు భారత మాజీ ప్రధాన మంత్రి రైతు పక్షపాతి చౌదరి చరణ్ సింగ్ జయంతి రోజున ఆయన చేసిన సేవలకు రైతు దినోత్సవం జరుపుకుంటున్నారు చౌదరి చరణ్ సింగ్ చేసిన అనేక ఉద్యమాల వల్ల జమిందారి చట్టం రద్దయి కౌలుదారి చట్టం లోకి వచ్చింది రైతులకు బ్యాంకు రుణాలు అందించే విధానం ప్రవేశపెట్టబడింది రైతులకు చేసిన సేవలకు గుర్తింపుగా అతని జన్మదినోత్సవాన్ని రైతు దినోత్సవంగా జరుపుతారు ఆహార ఉత్పత్తి మరియు గ్రామీణ అభివృద్ధిలో రైతులు పోషించే కీలక పాత్రను గుర్తు చేస్తుంది జనాభాకు ఆహారం అందించడానికి మరి దేశ ఆర్థిక అభివృద్ధికి తోడ్పడడానికి రైతుల అవసరం రైతు దినోత్సవం చరిత్ర 2001 నాటిది మనదేశంలో రైతు దినోత్సవం చాలా గర్వంగా జరుపుకుంటారు వ్యవసాయ పరిశ్రమలు నిలబెట్టడంలో అవిశ్రాంతంగా కృషి చేసినందుకు దేశ వ్యాప్తంగా ఉన్న రైతులను సత్కరిస్తారు ఈరోజున అనేక కార్యక్రమాలు వర్క్ షాప్ లు గుర్తింపు వేడుకలు జరుపుతారు 2024 రైతు దినోత్సవం ఉద్దేశ్యం వ్యవసాయ సమాజాన్ని నేరుగా ప్రభావితం చేసే సమస్యలపై దృష్టి సారిస్తుంది సుస్థిర వ్యవసాయ పద్ధతులు రైతుల ఆదాయాన్ని రెట్టింపు చేయడం మరియు వ్యవసాయంలో సాంకేతికత వంటి అంశాలు ఉన్నాయి భూమిని పోషించే,ప్రపంచాన్ని పోషించేరైతులందరికీ జాతీయ రైతు దినోత్సవ శుభాకాంక్షలు రైతులకు రుణ మాఫీ చేస్తే అభివృద్ధికి అటంక మ ని గగ్గోలు పెడతారు రియల్ ఎస్టేట్ మరియు కార్పొరేట్ శక్తుల ఆధీనంలోకి ఇప్పటికే వ్యవసాయం కూడా వెళ్ళిపో యింది. దీనివల్ల సామాన్య రై తు మనుగడ సాధించడంకష్టం చాలామంది రైతులు అప్పులు తీర్చలేక నమ్మిన భూమిని వద ల లేక ఆత్మహత్యలు చేసుకుంటున్నారు కేంద్ర రాష్ట్రప్రభుత్వా లు వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుడానికి దీర్ఘకాలిక ప్రణాళిక రూపొందించి వ్యవసాయం కేవలం గ్రామీణ ప్రాంతాలవారు మాత్రమే చేస్తారు.అనే భ్రమ నుంచి అందర వ్యవసా యం పైపు మల్లే విధంగా ఉపా ధి మార్గానికి ఇది ఒకప్రధానమై న భూమిక అని యువతలో చైతన్యం కలిగించాలి. రైతు అనేది మాటల్లో కాదు చేతల్లో అతనికి ఆధారం చూపి రాజు గా కాకున్నా ఆకలితో చంపే విధంగా మాత్రం మనంచేయవ ద్దు.ఫామ్ హౌస్‌ల వారికికాదు రాయితీలు వ్యవసాయమే జీవనంగా బతుకుతున్న బక్కరైతులకు ఇవ్వాలి.





ఉమాశేషారావు వైద్య
9440408080

# టౌన్ ప్లానింగ్ పరిధిలో ఫిర్యాదుల వెల్లువ

- **జీహెచ్ఎంసీ వ్యాప్తంగా ప్రజావాణికి 130 ఫిర్యాదులు**
- **అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేయాలి**
- **జిహెచ్ఎంసి కమీషనర్ ఇలంబర్తి**

**హైదరాబాద్ సిటీ, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** జిహెచ్ఎంసి ప్రధాన కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా గ్రేటర్ వివిధ ప్రాంతాలనుండి వచ్చిన ప్రజలు పలు సమస్యల పరిష్కారం కోరుతూ వచ్చిన ప్రజల నుండి డిప్యూటీ మేయర్ మోతె శ్రీలత శోభన్ రెడ్డిలతో కలిసి కమీషనర్ ఇలంబర్తి ఫిర్యాదులను స్వీకరించారు. ఫోన్ ఇన్ ప్రోగ్రాం ద్వారా 3,కార్యాలయానికి 48ఫిర్యాదులు రాగా అందులో టౌన్ ప్లానింగ్ 29, ట్యాక్స్ 9, సిఇ మెయింటెనెన్స్ 3, ఫైనాన్స్, హెల్త్, ల్యాండ్ అక్విజేషన్‌లకు 2 చొప్పున, హౌసింగ్, వెటర్నరీలకు ఒకటి చొప్పున ఫిర్యాదులు అందాయి. జిహెచ్ఎంసి పరిధిలోని ఆరు జోన్లలో మొత్తం 82 ఫిర్యాదులు రాగా అందులో కూకట్ పల్లి 35, సికింద్రాబాద్ 18, శేరిలింగంపల్లి 9, చార్మినార్ 8, ఎల్బీనగర్ 11, ఖైరతాబాద్ లో ఒక ఫిర్యాదు అందింది. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజావాణిలో టౌన్ ప్లానింగ్ విభాగానికి వచ్చిన ఫిర్యాదులను క్షేత్ర పరిధిలో తనిఖీ చేసి అక్రమ నిర్మాణాలపై నోటీసులు జారీ చేయాలన్నారు. ఇప్పటి వరకు వచ్చిన ఫిర్యాదులపై తీసుకున్న చర్యలపై నివేదిక అందించాలని, అందుకు ప్రత్యేక అడిషనల్ సిసిపిని నియమించి ఆయన పర్యవేక్షణ లో సమస్యల పరిష్కారం అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని సిసిపిని ఆదేశించారు.



టౌన్ ప్లానింగ్ ఫిర్యాదులుపై వారం వారం సమీక్షించడం జరుగుతుందని క్షేత్ర స్థాయిలో సమస్య పరిష్కారంలో నిర్లక్ష్యం వహించిన అధికారులు క్రమ శిక్షణ చర్యలకు వెనుకాడ వద్దని కమిషనర్ సిసిపిని కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కమిషనర్లు శివ కుమార్ నాయుడు, సుభద్ర దేవి, నళిని పద్మావతి, పంకజ, గీతా రాధిక, సరోజ, సత్యనారాయణ, రఘు ప్రసాద్, యాదగిరి రావు, సీసీపీ శ్రీనివాస్, అడిషనల్ సిసిపి లు గంగాధర్, ఎస్టేట్ అధికారి ఉమా ప్రకాష్, వాటర్ వర్క్స్ డిజిఎం సాయి రమణ, హౌసింగ్ ఈఈ పివి రమణ, రాజేశ్వర్ రావు, యుబిడి డైరెక్టర్ శ్రీనివాస రావు, ఫుడ్ సేఫ్టీ అసిస్టెంట్ కంట్రోలర్ మూర్తి రాజు, సిఎంహెచ్ఓ డా పద్మజ, చీఫ్ వెటర్నరీ అధికారి అబ్దుల్ వకీల్, డిప్యూటీ సిఇఓ పనస రెడ్డి, రెవెన్యూ జెసి మహేష్ కులకర్ణి, యుసిడి జెసి దేవేందర్ రెడ్డి ఎస్టేట్ అధికారి తదితరులు పాల్గొన్నారు.

# ఆవిష్కరణ, నైపుణ్యాభివృద్ధి, ప్రోత్సాహమే..గీతం

- **ఇటీవల మూడు కీలకమైన అవగాహనా ఒప్పందాలు**

**పటాన్‌చెరు, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం విద్యార్థుల నైపుణ్యాలను పెంపొందించి, ఆవిష్కరణలను ప్రోత్సహించి, భవిష్యత్ నాయకులుగా, వ్యవస్థాపకులుగా వారు ఎదగడానికి మార్గం సుగమం చేసేలా ఇటీవల మూడు కీలకమైన అవగాహనా ఒప్పందాలను విడివిడిగా చేసుకుంది. చెన్నా డిజిటల్ సొల్యూషన్స్ (సీడీఎస్), స్ట్రక్చరల్ సొల్యూషన్స్ (ఎస్ఎస్), ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ (ఐఐ)లతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని కుదుర్చుకుంది. పరిశ్రమలో విశ్వవిద్యాలయ సంబంధాలను మరింత బలోపేతం చేయడం లక్ష్యంగా ఈ ఎంవోయూలపై సంతకం చేసింది. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేయడం, ఆవిష్కరణలను ప్రోత్సహించడం, విద్యార్థులకు ఇంటర్న్ షిప్, ప్లేస్ మెంట్ అవకాశాలను అందించడంపై సీడీఎస్ తో కుదుర్చుకున్న అవగాహనా ఒప్పందం దృష్టి పెడుతుంది. పరిశ్రమ అవసరాలకు తగ్గట్టుగా నైపుణ్యాలను మెరుగుపరచి, వారిని ఆయా రంగాలకు తగ్గ నిపుణులుగా తీర్చిదిద్దడానికి స్ట్రక్చరల్ సొల్యూషన్స్ తోడ్పడుతుంది. గీతంలో సిలికార్ కోర్ ఏఐ ఆర్ అండ్ డీ కేంద్రాన్ని ఇంక్లైన్ ఇన్వెన్షన్స్ ఏర్పాటు చేస్తుంది. ఇది సిస్టమ్-ఆన్-చిప్ (ఎస్ఓసీ) ప్లాట్ ఫారమ్ లలో కృత్రిమ మేధతో నడిచే వీడియో అనలిటిక్స్, ప్రసార పరిష్కారాలలో ప్రత్యేకత కలిగి ఉంది. మూడేళ్ల పాటు అమలులో ఉండే ఈ ఒప్పందాలపై గీతం రిజిస్ట్రార్ డాక్టర్ డి.గుణశేఖరన్, సీడీఎస్ ఎండీ డి.సత్యనారాయణ చెన్నప్రగడ, ఎస్ఎస్ ఎండీ ఈ.ద్వారకానాథ్, ఐఐ సహ-వ్యవస్థాపకుడు, సీటీవో డాక్టర్ బి.ప్రదీప్ కుమార్ సంతకాలు




చేశారు. గీతం ప్రతినిధులు డాక్టర్ దివ్య కీర్తి గుప్తా, ఫకృద్దీన్ షేక్, దామోదర్ తదితరులు ఈ అవగాహనా ఒప్పందం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ భాగస్వామ్యాలు విద్య, పరిశ్రమల మధ్య అంతరాన్ని తగ్గించడంలో ముఖ్యమైన దశను సూచిస్తున్నాయని, పరిశ్రమ ప్రముఖులతో కలిసి పనిచేయడం ద్వారా గీతం విద్యార్థులకు అవసరమైన నైపుణ్యాలు, వాస్తవ ప్రపంచ అనుభవంతో సన్నద్ధం చేయాలని తాము లక్ష్యంగా పెట్టుకున్నట్టు రిజిస్ట్రార్ డాక్టర్ గుణశేఖరన్ పేర్కొన్నారు. ఆవిష్కరణ, వ్యవస్థాపకత, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా సన్నద్ధం చేయడం కోసం ఈ అవగాహనా ఒప్పందాలు ఉపకరిస్తాయని ఆయన ఆశాభావం వ్యక్తపరిచారు.

# తాండూర్ బిడ్డ జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయం

- **ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి**



**తాండూరు, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** తాండూరు ముద్దుబిడ్డ విద్యా కుసుమం పర్యాద రామకృష్ణ జాతీయస్థాయిలో రాణించడం అభినందనీయమని ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. తాండూర్ యువ జాగృతి సంస్థ తరపున విద్యా రంగంలో, సామాజిక రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న యువ సేవకుడు పర్యాద రామకృష్ణ ని ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి ఘనంగా సన్మానించారు. ఇటీవలే రామ కృష్ణ సేవలను గుర్తించి పుడమి సాహితి కళా వేదికలో పుడమి విద్యారత్న పురస్కార గ్రహీతగా అవకాశం లభించింది. ఈ విషయాన్ని తెల్సుకున్న ఆర్బిఓఎల్ సీఈఓ బుయ్యని శ్రీనివాస్ రెడ్డి మర్యాదపూర్వకంగా వారి గృహానికి చేరుకుని ఘనంగా సన్మానించి శుభాబినందనలు తెలిపారు. యువ జాగృతి సేవలు నిరంతరం అందిస్తూ ఉండాలనీ తమ వంతు కృషి మీతో ఎప్పటికీ ఉంటుందని వెల్లడించారు.

# రోగాలకు దూరంగా ఉండాలంటే చిరుధాన్యాలను వాడాలి




**శంకర్‌పల్లి, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** ఐబిఎస్ ఆడిటోరియంలో సోమవారం ఆధునిక ఆరోగ్యం కోసం గెస్ట్ లెక్చరర్ ను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా"మిల్లెట్ మ్యాన్ ఆఫ్ ఇండియా"గా ప్రసిద్ధి చెందిన పద్మశ్రీ అవార్డు గ్రహీత డా.ఖాదర్ వాలి ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..మనకు వస్తున్న రోగాలన్నీ మన ఆహారం నుంచే మనం రోగాల నుంచి దూరం కావాలంటే దేవుడిచ్చిన ఆహారం పారంపరికమైన ధాన్యాలు మన చిరుధాన్యాలు మరియు పోషకాలు అధికంగా ఉన్న పురాతన ధాన్యాలు కొర్రలు, అరికలు,ఊదలు ఇలాంటి పోషకాలు అధికంగా ఉన్న పురాతన ధాన్యాలతో దయాబెటిస్, ఉబకాయం, గుండె సంబంధిత వ్యాధులు ఆధునిక ఆరోగ్య సమస్యలను పరిష్కరించడంలో ఎంతగానో సహాయపడతాయని తెలియజేశారు. అంతేకాకుండా సాంప్రదాయ ధాన్యాల కంటే తక్కువ వనరులు అవసరం చేసే మిల్లెట్స్ సాగు పర్యావరణానికి ఎంత సుస్థిరమో వివరించారు.ఈ కార్యక్రమంలో డా. ఎల్ ఎస్ గణేష్, డా.ఎస్. జయలక్ష్మి, అధ్యాపకులు, విద్యార్థులు,అగ్రగన్య సిబ్బంది,అన్ని విభాగాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# జనంసాక్షి కథనానికి కదిలిన రెవెన్యూ యంత్రాంగం



- **సర్వే నంబర్ 74లో కూల్చివేతలు**

**కీసర, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** అసైన్డ్ భూమిలో అక్రమ నిర్మాణాలు అనే కథనాన్ని శనివారం రోజున జనంసాక్షి దినపత్రికలో ప్రచురించడం జరిగింది. దీనికి స్పందించిన కీసర మండల ఎమ్మార్వో అశోక్ కుమార్, రెవెన్యూ యంత్రాంగం సోమవారం రోజున అహ్మద్గూడ సర్వేనెంబర్ 74లో అసైన్డ్ భూమిలో నిర్మిస్తున్న అక్రమ నిర్మాణాలను కూల్చివేశారు. దమ్మాయిగూడ మున్సిపల్ ప్రజలు ఎమ్మార్వో అశోక్ కుమార్ చేపట్టిన చర్యలకు, రెవెన్యూ యంత్రంగం చేసిన మంచి పనికి హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో అశోక్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ నిబంధనలకు విరుద్ధంగా ప్రభుత్వ భూములలో ఏటువంటి అనుమతులు లేకుండా కీసర మండల పరిధిలోని ఏక్కడ నిర్మాణాలు చేపట్టిన కఠినంగా వ్యవహరిస్తామని, చర్యలు తప్పవని హెచ్చరించారు.

## రోడ్డు విస్తరణ పనుల్లో వేగం

- **అర్హులైన వారికి పట్టాల పంపిణీ..**

**పెబ్బేరు, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** పెబ్బేరు పురపాలక పరిధిలో వనపర్తి రోడ్ లో గల రోడ్డు విస్తరణ పనులు మరింత వేగాన్ని అందుకున్నాయి. రోడ్డుకి ఇరువైపులా ఉన్నటువంటి ఇండ్లను కూలిచివేసి 80 ఫీట్ల రోడ్డును వెడల్పు చేసే ప్రక్రియ మొదలది. చాలా రోజులుగా ఈ పనుల్లో జాప్యం జరగగా ఇటివల రాజకీయ దుమారం నెలకొంది. ఇటీవల టిఆర్ఎస్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఒకరిపై ఒకరు ఆరోపణలు చేసుకోవడం పట్ల ప్రజల్లో విశ్వాసం సన్నగిల్లింది. ఇల్లు కోల్పోతున్న నిర్వాసితులకు న్యాయం చేస్తామని గట్టి హామీ ఇవ్వడంతో ఆదివారం నుండి పనుల్లో పురోగతి కనిపిస్తుంది. టఫ్ ఐడిసి తో రెండు కోట్ల 80 లక్షలతో రోడ్డు పనుల నిర్మాణానికి ఒప్పందం జరిగింది. టెండర్ పనులు కూడా పూర్తి చేశారు. నిధుల విడుదల చాటింగ్ చేశారు. కొంతమంది నిర్వాసితులకు డబల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయించగా, పూర్తిస్థాయి ఇల్లు కోల్పోయిన వారికి జూరాల ప్రధాన ఎడమకాల ఉన్నటువంటి స్థలాన్ని పంపిణీ చేసేందుకు రంగం సిద్ధం చేశారు. జూరాల ప్రధాన



కాలువ ఇరువైపులా ఇల్లు నిర్మించి ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు. మొత్తం 67 కుటుంబాలకు న్యాయం చేస్తామని మున్సిపల్ చైర్మన్ ఎద్దుల కరుణశ్రీ సాయినాథ్ వైస్ చైర్మన్ కర్రెస్వామి, పాలకవర్గం గట్టి హామీ ఇచ్చారు. ఇప్పటికే ఎమ్మెల్యే తూడి మెగారెడ్డితో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు స్థానిక కాంగ్రెస్ నాయకులు అక్కి శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు రోడ్డు విస్తరణ పనుల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరగా అందుకు నిధులు కేటాయించి పనులను చేపట్టినట్లు తెలిపారు. చాలా రోజులుగా ఈ రోడ్డుపై నడవాలంటే ప్రయాణికులు ప్రజలు ఇబ్బందులకు గురయ్యారు. పట్టణంలో పనులు ప్రారంభం కావడంతో ప్రజలు హర్షం వ్యక్తంచేశారు.

# కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్

- **సబ్‌స్టేషన్ నిర్మాణానికి రూ.1కోటి 63 లక్షల మంజూరు**
- **జీవో ఆర్టీ నం. 345 ప్రకారం ఉత్తర్వులు జారీ చేసిన ప్రభుత్వం**



**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి మల్లు భట్టి విక్రమార్కకు వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘా రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. కర్నే తండా లిఫ్ట్ ఇరిగేషన్ కు సంబంధించిన విద్యుత్ ఉప కేంద్రాన్ని వెంటనే మంజూరు చేయాలని కోరుతూ వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి సమర్పించిన విజ్ఞప్తి మేరకు రాష్ట్ర ముఖ్యమంత్రి, రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి స్పందించి ఉపకేంద్ర నిర్మాణానికి సంబంధించి రూ. 1 కోటి 63 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ ప్రభుత్వం జీవో ఆర్టీ నం. 345 ప్రకారం ఉత్తర్వులు జారీ చేయడం పట్ల వనపర్తి శాసనసభ్యులు తూడి మేఘారెడ్డి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ విద్యుత్ ఉపకేంద్ర నిర్మాణంతో కర్నే తాండ లిఫ్ట్ ప్రారంభమవుతుందని దాంతో,ఖిల్లా ఘనపూర్ లోని జంగమ్మయాపల్లి, దొంతికుంటా తండా కర్నె,తండా షాపుర్, మామిడామాడా, లట్టుపల్లిలోని 6 తాండలకి 4400 ఎకరాలు ఆయకట్టుకు సాగునీరు అందజేయవచ్చునని తెలిపారు. ఈ సందర్భంగా ఈ ఉపకేంద్ర నిర్మాణానికి కావలసిన నిధులు మంజూరు చేయడానికి కృషిచేసిన జిల్లా ఇన్చార్జి మంత్రి దామోదర్ రాజనర్సింహ, జిల్లా మంత్రివర్యులు జూపల్లి కృష్ణారావుకి, పార్లమెంటు సభ్యులు డాక్టర్ మల్లు రవికి, ఎమ్మెల్యే ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

# ప్రజా నిర్బంధాలపై కవులు గళమెత్తాలి

- **మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి**

**వనపర్తి, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** రాష్ట్రంలో జరుగుతున్న ప్రజా వ్యతిరేక పాలన, నిర్బంధాలపై కవులు, కళాకారులు గళమెత్తాల్సిన అవసరం ఎంతైన ఉందని మాజీ వ్యవసాయ శాఖా మంత్రి సింగిరెడి నిరంజన్ రెడి పిలుపునిచ్చారు. వనపర్తి మండలం రాజానగరం గ్రామానికి చెందిన ఏరుపుల భరత్ యాదవ్ రచించి,రాష్ట్ర మాదిగ దండోరా నాయకులు మీసాల రామన్న సంగీత దర్శకత్వంలో రూపొందించి గానం చేసిన "కాంగ్రెస్ వచ్చిందిరా సాయన్న,పంటలు ఎండు తున్నాయిరా నాగన్న" అనే పాట సీడీని మాజీమంత్రి సోమవారం తన నివాసంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా నిరంజన్ రెడ్డి మాట్లాడుతూ ప్రస్తుతం తెలంగాణలో జరుగుతున్న కాంగ్రెస్ అరాచక,ప్రజా వ్యతిరేక పాలనపై మరియు రైతులు పడుతున్న గోసపై స్పందించి గాయకుడు తన స్వీయ రచనను గానం చేయడం, సామాజిక అంశాలపై ఆయనకున్న స్పృహను గుర్తు చేస్తుందని అన్నారు .అందుకే కవి, గాయక వైతాళికులు చూస్తూ ఊరకుంటే పాలకుల్లో నియంతృత్వం పెరుగుతుందని అన్నారు.భరత్ యాదవ్ ప్రజల కష్టాలను కండ్లకు కట్టినట్లు పాడుతూ మంచి పాట రూపొందించారని అభినందించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వివిధ ప్రజా సంఘాలకు చెందిన మీసాల రామన్న,గంధం నాగరాజు,బీఆర్ఎస్ నాయకులు పి.కురుమూర్తి యాదవ్, వాకిటి శ్రీధర్,పి.రమేష్ గౌడ్, కె.మాణిక్యం,బండారు కృష్ణ,నాగన్న యాదవ్,స్టార్ రహీమ్,గులాం ఖాదర్ ఖాన్,రవిప్రకాష్ రెడ్డి,మహేశ్వర్ రెడ్డి,జంగమాయపల్లి. నాగేంద్రం, మాధవ్ రెడ్డి, ఇమ్రాన్, చిట్యాల.రాము, డ్యానియల్,శివ,లక్ష్మణ్, గొర్ల ప్రేమ్ కుమార్ , రామస్వామి, బాబు నాయక్, సత్యనారాయణ చారి,హర్షవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.




# ప్రజామోదం మేరకే అభివృద్ధి పనులు

- **జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావ్**

**ఝరాసంగం, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** ప్రజా ఆమోదం మేరకే అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్ రావ్ స్పష్టం చేశారు.సోమవారం ఝరాసంగంలో తాను మంజూరు చేసిన రూ.20 లక్షలతో కొనసాగుతున్న షాది ఖానా నిర్మాణం పనులను ఎమ్మెల్యే పరిశీలించారు.ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ అందరికీ అందుబాటులో ఉండి పనులు చేస్తున్నానని తన సేవలను ప్రజలు వినియోగించుకోవాలని ఆయన కోరారు. ఝరాసంగంకు ఇరువైపులా రోడ్డు వెడల్పు చేయడంతో పాటు డివైడర్ నిర్మించడానికి గతంలో ఐదు కోట్ల రూపాయలు మంజూరు కాగా అదనంగా మరో కోటి రూపాయలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని విన్నవించడం జరిగిందని గుర్తు చేశారు.రోడ్డు వెడల్పు,డివైడర్ పనులు చేపట్టినట్లయితే ఝరాసంగం రూపు రేఖలు మారుతాయని అన్నారు.అయితే ఝరాసంగం ప్రజల ఆమోదం ఉంటే తప్ప ఈ పనులు చేయబోమని ఆయన భరోసా ఇచ్చారు. షాది ఖానా నిర్మాణానికి నిధుల కొరత ఏర్పడినట్లయితే పనులు పూర్తి కావడానికి తనకు విడుదల జరిగే సీడీపీ నిధులను మంజూరు చేయడం జరుగుతుందని ఆయన హామీ ఇచ్చారు.ఇప్పటికే ఝరాసంగంలో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని, గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి అంచలంచెలుగా అభివృద్ధి పనులు చేయడం



జరుగుతుందన్నారు.ఈ సందర్భంగా మైనార్టీ నాయకులు, కార్యకర్తలు ఎమ్మెల్యేకు శాలువ కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఝరాసంగం మండల బీఆర్ ఎస్ అధ్యక్షులు వెంకటేశం,మాజీ అధ్యక్షులు బొగ్గుల సంగమేశ్వర్,కేతకి ఆలయ కమిటీ మాజీ చైర్మన్ నరసింహ గౌడ్,నాయకులు ఏజాజ్ బాబా,ఖలీల్,బషీర్ మియా,జహీర్ సాబ్, బాబు మియా,వెంకట్ రెడ్డి,నవాజ్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, కిషన్, భోజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు మానవతా దృక్పథం అభినందనీయం

**జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి**




**వనపర్తి బ్యూరో, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** విద్యార్థులు మానవతా దృక్పథంతో వరద బాధితులకు విరాళాలు సేకరించి ఇవ్వడం అభినందనీయమని జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి ప్రశంసించారు.వరద బాధితుల సహాయార్థం వనపర్తి జిల్లాలోని ప్రభుత్వ ,ప్రైవేట్ జూనియర్ కళాశాలల విద్యార్థులు సామాజిక బాధ్యతగా, స్వచ్ఛందంగా సేకరించిన విరాళాలు రూ. 6,21,100 (ఆరు లక్షల ఇరువై ఒక్క వేల ఒక వంద), ఈ మొత్తాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి సహాయనిధికి పంపించడం జరిగింది. అట్టి విరాళాల వివరాలను సోమవారం జిల్లా కలెక్టర్ ఆదర్శ్ సురభి చేతుల మీదుగా బహిర్గతం చేయడం జరిగింది. విరాళాలు సేకరించిన విద్యార్థులను, సహకరించిన ప్రిన్సిపాల్స్‌ను, ఈ కార్యక్రమాన్ని రూపొందించిన ఇంటర్ విద్యాధికారి ఎర్ర అంజయ్య ను జిల్లా కలెక్టర్ అభినందించారు.

# ఉపాధ్యాయ, పట్టభద్రుల ఓటర్ జాబితా సిద్ధం

- **మెదక్ జిల్లా కలెక్టర్ రాహుల్ రాజ్**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** మెదక్ - నిజామాబాద్ - అదిలాబాద్ - కరీంనగర్ ఉపాధ్యాయ నియోజకవర్గం ఫైనల్, అలాగే పట్టభద్రుల ఓటరు జాబితాను 30.12.2024 తేదీన సోమవారం ప్రచురించినట్లు జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి రాహుల్ రాజ్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ జాబితా రెవెన్యూ డివిజనల్ కార్యాలయాలు, తహసీల్దార్ కార్యాలయాలు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయాలు, మండల విద్యాధికారి కార్యాలయాలు, జిల్లా విద్యాధికారి కార్యాలయం, ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసర్స్ కాంప్లెక్స్, అలాగే ఉపాధ్యాయ నియోజకవర్గానికి సంబంధించిన పోలింగ్ స్టేషన్ల వద్ద, పట్టభద్రుల నియోజకవర్గ నియోజకవర్గ స్టేషన్ ల వద్ద వద్ద పరిశీలన కోసం అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. జిల్లాలో నమోదైన ఉపాధ్యాయులు, అలాగే పట్టభద్రులు తమ ఓటర్ జాబితాను వివరాలను పరిశీలించి, సరిచూసుకోవాలని కలెక్టర్ సూచించారు.



# రేజింతల్‌లో తీవ్ర ఉద్రిక్తత

- శతాబ్దాల హిందూ స్మశాన వాటిక కూల్చివేత
- రెవెన్యూ, పోలీసులకు ఫిర్యాదు చేసిన గ్రామస్తులు



**న్యాల్‌కల్, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** శతాబ్దాల కాలం నాటి హిందూ స్మశాన వాటికను కూల్చివేసిన ఘటన సంగారెడ్డి జిల్లా, న్యాల్ కల్ మండలం, రేజింతల్ గ్రామంలో సోమవారం చోటు చేసుకుంది. గ్రామ శివారులోని సర్వే నెంబర్ 1/1/ఆ లో గల స్మశాన వాటికకు సమీపంలోని ఓ వ్యక్తి జెసిబితో దాదాపు పదుల సంఖ్యలో సమాధులను నేల మట్టం చేయడంతో ఒక్కసారిగా గ్రామంలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. స్మశాన వాటికను వ్యవసాయ పొలంగా మార్చుతూ నేలమట్టం చేసి.. స్మశానాలు, సమాధుల మట్టి, రాళ్లను ఏకంగా సమీపంలోని ఓ వ్యవసాయ బావిలో పార వేయడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. విషయాన్ని తెలుసుకున్న గ్రామస్తులు పదుల సంఖ్యలో ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించగా తీవ్ర ఆందోళనకు గురయ్యారు. శతాబ్దాల కాలంగా హిందువుల సామాజిక వర్గానికి చెందిన కుటుంబాల్లో ఎవరైనా మరణిస్తే ఇదే స్థలంలో ఖననం చేశారని గ్రామస్తులు తెలిపారు. స్మశానాలు, సమాధులను నేల మట్టం చేయడం పట్ల వివిధ సామాజిక వర్గానికి చెందిన గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేయడంతో ఉద్రిక్తత పరిస్థితి నెలకొంది. పదుల సంఖ్యలో పలువురు గ్రామస్తులు స్థానిక తహసిల్దార్ భూపాల్, ఎస్సై చెల్లా రాజశేఖర్ కు ఫిర్యాదు చేశారు. ఫిర్యాదు స్వీకరించిన ఎస్సై వెంటనే పోలీసులతో కలిసి ఘటనా స్థలానికి చేరుకొని పరిశీలించారు. రెవెన్యూ అధికారులతో వెంటనే ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేపట్టనున్నట్టు తహసిల్దార్ ఫిర్యాదు దారులకు వివరించారు.

# విధి నిర్వహణలో అంకితభావంతో పని చేయాలి

- ప్రతి ఒక్కరు నిట్ టర్న్ అవుట్ క్రమశిక్షణ సమయపాలన పాటించాలి
- పోలీసుల నుంచి వందనం స్వీకరించిన ఏసీపీ రంగస్వామి



**తలకొండపల్లి, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** పోలీసులు విధి నిర్వహణలో అంకితభావంతో పనిచేయాలని ఏసీపీ రంగస్వామి పిలుపునిచ్చారు. షాద్ నగర్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఎన్ సిహెచ్.రంగస్వామి వార్షిక తనిఖీల్లో భాగంగా సోమవారం తలకొండపల్లి పోలీస్ స్టేషన్,ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ అధికారులు సిబ్బంది అందరూ అంకితభావంతో విధులు నిర్వహించాలని తెలిపారు. మొదటగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ సిబ్బంది యొక్క పరేడ్ వీక్షించారు. పోలీస్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం పోలీస్ స్టేషన్ పరిధిలో నమోదైన కేసులను,కేసులకు సంబంధించిన ఫైళ్లను,రికార్డులను పరిశీలించి పెండింగ్ లో ఉన్న కేసులను త్వరగా పూర్తి చేయాలని తెలిపారు. పోలీస్ సిబ్బంది ప్రతి ఒక్కరూ సాంకేతిక పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఫంక్షన్ వర్టికల్ పై సిబ్బందికి పలు సూచనలు చేశారు. తదుపరి సిబ్బందితో మాట్లాడుతూ పోలీసులు ప్రజలు మన్ననలు పొందేల విధులు నిర్వహించాలని మంచి క్రమశిక్షణ కలిగి,ప్రతి ఒక్కరు నిట్ టర్న్ అవుట్ కలిగి ఉండాలని సూచించారు. దొంగతనాలు నిర్మూలన గురించి గ్రామాలలో దుకాణంలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు అవగాహన కల్పించాలని సూచించారు. సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆమనగల్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ బి.ప్రమోద్ కుమార్,కడ్తాల్ ఇన్ స్పెక్టర్ శివప్రసాద్,తలకొండపల్లి ఎస్సై ఏ.శ్రీకాంత్ పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూములు సేకరించాలి

- రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేయాలి
- సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం



**బొంరాస్‌పేట, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** దుద్యాల మండలం హకింపేట గ్రామంలో సోమవారం సిపిఐ(ఎం) పార్టీ ఆధ్వర్యంలో ఇండస్ట్రియల్ కారిడాల్ ఏర్పాటుకు ప్రత్యామ్నాయ భూములు ప్రభుత్వం చూసుకోవాలని,రైతులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని అరెస్టు చేసిన రైతులను వెంటనే విడుదల చేయాలని రైతాంగ సభ నిర్వహించారు. ముఖ్యఅతిథిగా హాజరైన సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం మాట్లాడుతూ 2013 భూసేకరణ చట్టం ప్రకారము వ్యవసాయానికి ఉపయోగపడని భూములను తీసుకోవాలని,పంటలు పండే భూముల జోలికి వెళ్ళరాదన్నారు. నవంబర్ 21న నాలుగు గ్రామాలను సందర్శించి రైతు కుటుంబాలను పరామర్శించి గ్రామాల్లో పోలీసు నిర్బంధ సంకెళ్ళు తెంచి గ్రామంలో స్వేచ్ఛాయుత వాతావరణం కల్పించామని గుర్తు చేశారు. మరసటి రోజు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసి గ్రామంలో వాస్త పరిస్థితులను వామపక్ష పార్టీల బృందం ఆధ్వర్యంలో తీసుకెళ్లగా ఫార్మా కంపెనీ ఉపసంహరించి, ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు సీఎం ప్రకటించడం వామపక్ష సిపిఎం పార్టీల విజయంగా పేర్కొన్నారు. రైతులపై అక్రమంగా పెట్టిన కేసులను వెంటనే ఎత్తివేసి ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు ప్రభుత్వం ప్రత్యామ్నాయ భూములను సేకరించాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జాన్ వెస్లీ, నరసింహారావు, రాష్ట్ర కమిటీ సభ్యులు వెంకట్రాములు,జిల్లా కార్యదర్శి మహిపాల్, జిల్లా కార్యవర్గ సభ్యులు వెంకటయ్య, ఆర్. మైపాల్, బుస్స చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణికి 72 దరఖాస్తులు



**సంగారెడ్డి ప్రతినిధి, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో, జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి 72 మంది తమ సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తులు సమర్పించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని పరిష్కరించటమే ప్రభుత్వ అధికారుల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజలకు సకాలంలో న్యాయం పొందేందుకు ఈ కార్యక్రమం మంచి వేదికగా మారిందని పేర్కొన్నారు. అందిన దరఖాస్తులన్నింటినీ తక్షణమే పరిశీలించి, సంబంధిత అధికారులు సత్వర పరిష్కారం అందించవలసిందిగా సూచించారు. ప్రజల న్యాయమైన అభ్యర్థనలు, ప్రభుత్వ పరిపాలనలో మరింత పారదర్శకత తీసుకురావడంలో ప్రజావాణి కీలకమని కలెక్టర్ అభిప్రాయపడ్డారు. సోమవారం అందిన దరఖాస్తుల సంఖ్య 72 కాగా, వాటిలో రెవిన్యూ శాఖ: 24,సర్వే మరియు ల్యాండ్ రికార్డు: 09,పంచాయతీ రాజ్ శాఖ: 09,డిఆర్డిఓ (గ్రామీణ అభివృద్ధి): 07,మునిసిపల్: 04, వివిధ సంక్షేమ శాఖలు: 09,ఇతర శాఖలు:10 దరఖాస్తులు అందాయని పేర్కొన్నారు. ప్రజల ప్రధాన సమస్యల పై అధికారులు దృష్టి సారించి సమస్యల పరిష్కార ప్రక్రియను వేగవంతం చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. సిబ్బంది ప్రజల వినతుల స్వీకరణ, సమస్యల నమోదు ప్రక్రియను సజావుగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ చంద్రశేఖర్, డి.ఆర్.ఓ పద్మజ రాణి, ఆర్.డి.ఓ రవీందర్ రెడ్డి, ఇతర శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## క్విన్ ఆఫ్ తెలంగాణ ఎంపికైన చేవెళ్ల మహిళ

- తంగడపల్లి గ్రామ మహిళ పసుల ప్రియాంక



**చేవెళ్ల, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** గచ్చిబౌలి టి హాబ్ లో నిర్వహించిన క్విన్ ఆఫ్ తెలంగాణ సీజన్-1 2024 ఫ్యాషన్ షోలో చేవెళ్ల మండలంలోని తంగడపల్లి గ్రామానికి చెందిన పసుల పర్మయ్య కూతురు పసుల ప్రియాంక ఎంపిక అయింది. ఈ సందర్భంగా ప్రియాంక మాట్లాడుతూ.. విద్య, ఉద్యోగం, వ్యాపారం లాంటి వాటితో సంబంధం లేకుండా ఇంటికే పరిమితమైన మహిళలకు ఇలాంటి అవకాశం కల్పించిన జీ మీడియా యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలిపారు. క్విన్ అఫ్ తెలంగాణ ఫ్యాషన్ షోకి ఎంపిక కావడం చాలా సంతోషంగా ఉంది అన్నారు. పెళ్లి తర్వాత ఇలాంటి అవకాశం ఇచ్చినందుకు కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. క్విన్ అఫ్ తెలంగాణగా మెడల్ అందుకోవడం నా లక్ష్యం అన్నారు.

## భూములు ఇచ్చిన రైతులకు ఇళ్ల స్థలాల పట్టాలు పంపిణీ



**కొడంగల్, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** మెడికల్, వెటర్నరీ కళాశాల నిర్మాణానికి భూములు ఇచ్చిన అప్పాయిపల్లి రైతులకు ప్రభుత్వం ఇళ్ల స్థలాల పంపిణీ చేపట్టింది. సోమవారం మరి కొందరికి రైతులకు కొడంగల్ సబ్ రిజిస్టర్ కార్యాలయంలో తహసిల్దార్ బి.విజయ్ కుమార్,సబ్ రిజిస్టర్ సిబ్బందితో కలిసి కొడంగల్ మండలం అప్పాయిపల్లి శివారులోని సర్వే నెంబర్ 19లో డిటిసిపి లేఅవుట్ ద్వారా ప్రభుత్వమే రైతులకు ఫ్రీగా రిజిస్ట్రేషన్ చేసి రైతులకు ఇళ్ల స్థలాల పట్టాలు అందజేశామని తెలిపారు.

## విద్యార్థులు ఎలాంటి సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురావాలి

- సివిల్ జడ్జి ధనలక్ష్మి



**జోగిపేట, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** రెసిడెన్షియల్ విద్యార్థులు తమ పాఠశాలలో ఎలాంటి ఇబ్బందులు సమస్యలు ఉన్న తమ దృష్టికి తీసుకురావాలని, జోగిపేట సివిల్ జడ్జ్ ధనలక్ష్మి విద్యార్థులను ఉద్దేశించి అన్నారు, సోమవారం నాడు ఆమె అందోల్ లోని రెసిడెన్షియల్ స్కూల్, కళాశాలను , ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె పాఠశాలను కళాశాలను పరిశీలించారు, అంతరం పాఠశాలలోని వంటశాలను పరిశీలించి వంటశాల సిబ్బందితో మాట్లాడారు, అలాగే పాఠశాలలోని వంటకాలను ఆమె స్వయంగా తిని పరిశీలించారు, విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు కలి గించకుండా నాణ్యమైన భోజనం అందించేలా చూడాలని సిబ్బందికి సూచించారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్



**ఇల్లందు, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఇల్లందు పోలీస్ స్టేషన్ లో డిఎస్పీ చంద్రభాను రౌడీ షీటర్లకు కౌన్సెలింగ్ నూతన సంవత్సర వేడుకల్లో ఎటువంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా చూసేందుకు ముందస్తు జాగ్రత్తగా కౌన్సెలింగ్ ఇవ్వడం జరిగింది అదేవిధంగా గంజాయి, మద్యం తాగి ఎటువంటి గొడవలు జరగకుండా చూసుకోవాలి. రౌడీషీటర్లు గొడవలు చేస్తే గ్రామం నుండి బహిష్కరణ చేస్తామన్నారు. నూతన సంవత్సర వేడుకల్లో బాణాసంచా వల్ల సౌండ్ లేకుండా చేసుకోవాలన్నారు. ఈ సమావేశంలో ఇల్లందు సి ఐ బత్తుల సత్యనారాయణ, సందీప్, నాగులు మీరా, సూర్య ఎస్ఐలు సిబ్బంది పాల్గొన్నారు.

# విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని సాధించాలి




- ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి

**కాప్రా, అక్టోబర్ 30 (జనంసాక్షి) :** విద్యార్థులకు క్రమశిక్షణతో కూడిన విద్యతోపాటు, సాంకేతికతను,ఆధ్యాత్మిక, విద్యార్థులను ఉన్నంత లక్ష్యం సాధించాలని మల్కాజ్గిరి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం ఏఎస్ రావు నగర్ లోని భాష్యం స్కూల్లో 20వ వార్షికోత్సవ కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తల్లిదండ్రులు విద్యార్థులు మొబైల్ కు ఆకర్షిత కాకుండా చూసుకోవాలని సూచించారు. విద్యార్థులు ఆధ్యాత్మికత, క్రమశిక్షణ సాంకేతికను పెంపొందించుకొని ఉన్నంత లక్ష్యాన్ని సాధించాలని అన్నారు. తల్లిదండ్రులకు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని సూచించారు, భాష్యం విద్యాసంస్థల్లోని ఉపాధ్యాయులు విద్యార్థులకు విలువలతో కూడిన విద్యనందించి విద్యార్థులను ఉత్తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడంలో భాష్యం స్కూల్ ఉపాధ్యాయుల చేస్తున్న కృషిని ఆయన అభినందించారు. అనంతరం భాష్యం స్కూల్ సీఈవో చైతన్య మాట్లాడుతూ భాష్యం స్కూల్ బోధన ఉపాధ్యాయులు చేస్తున్న కృషిని ఆయన కొనియాడారు. తల్లిదండ్రులు, విద్యార్థులు ఉపాధ్యాయులకు సహకరించడంతో భాష్యం స్కూల్ ఉత్తమ ఫలితాలను సాధిస్తుంది అన్నారు అనంతరం విద్యార్థులు చేసిన సంపలు సంస్కృతి కార్యక్రమాల అందర్నీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో భాష్యం స్కూల్ ఉపాధ్యాయులు సిబ్బంది విద్యార్థుల తల్లిదండ్రులు, జెడ్ ఈవో మార్కండేయ ప్రిన్సిపల్ అమరేశ్వరరావు ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

# నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకం

- ముందస్తు చర్యలతో జిల్లాలో నేరాల అదుపు
- వనపర్తి జిల్లాలో 2024 సంబంధించిన కేసుల వార్షిక నివేదిక



**వనపర్తి క్రైమ్, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** నేరాల నియంత్రణలో భాగంగా పోలీసులు తీసుకున్న ముందస్తు చర్యలతో వనపర్తి జిల్లా పరిధిలో ఈ ఏడాది నేరాలు అదుపులో వుండటంతో పాటు తగ్గు ముఖం పట్టినట్లుగా వనపర్తి జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ తెలిపారు. వనపర్తి జిల్లాలో 2024 సంబంధించి వార్షిక నివేదిక కు సంబంధించి సోమవారం జిల్లా పోలీసు కార్యాలయములో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎస్పీ మాట్లాడుతూ వనపర్తి పోలీసులు ముందస్తు ప్రణాళికలు, సమాచారంతో నేరాలను పూర్తి స్థాయిలో నియంత్రించడం జరిగిందని. ముఖ్యంగా పోలీసులు నేరాలను కట్టడి చేయడంతో పాటు, నేరస్తులను పట్టుకోవడంలో సాంకేతిక పరిజ్ఞానం కీలకంగా మారిందని అన్నారు. ఈ వార్షిక నివేదిక కార్యక్రమంలో వనపర్తి ఏ ఆర్, అదనపు ఎస్పీ, వీరారెడ్డి, వనపర్తి డిఎస్పి వెంకటేశ్వరరావు, డిసిఆర్బి, ఉమా మహేశ్వర్, కొత్తకోట సిఐ, రాంబాబు, ఆత్మకూరు సీఐ, శివకుమార్, డిసిఆర్బి ఎస్సై, రవి ప్రకాష్ పోలీస్ అధికారులు,సిబ్బంది ఉన్నారు. వనపర్తి జిల్లా ప్రజలు సంతోషాల నడుమ నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ రావుల గిరిధర్ ప్రజలకు సూచించారు.

### పోలీసుల వారి సూచనలు, నిబంధనలు

డిసెంబర్ 31వ తేదీన టపాసులు, మైకులు ఎక్కువ సౌండ్ పెట్టి ఎవరిని ఇబ్బంది పెట్టకూడదని అలా చేస్తే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది. జిల్లా వ్యాప్తంగా డీజేలు నిషేధం, నిబంధనలు విరుద్ధంగా వినియోగిస్తే సీజ్ చేసి,కేసులు నమోదు చేస్తాం. మద్యం మత్తులో వాహనాలు నడపడం నేరం, వాహనాలు ఇష్టానుసారంగా వేగంగా నడిపితే కేసులు నమోదు చేయడంతోపాటు జైలు శిక్ష విధించబడుతుంది. అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించినట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయి.

# పోటాపోటీగా మల్లయోధుల కుస్తీ పోటీలు

- బహుమతులు ప్రధానం చేసిన ప్రముఖులు
- హస్నాబాద్‌లో ముగిసిన ఉర్సు ఉత్సవాలు



**రాయికోడు, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** మండల పరిధిలోని హస్నాబాద్ గ్రామంలో గత వారం రోజులుగా నిర్వహిస్తున్న ఉర్సు ఉత్సవాలు సోమవారంతో ముగించారు. ఈ ఉత్సవాలలో కర్ణాటక మహారాష్ట్రలతో పాటు పలు ప్రాంతాల నుండి వచ్చిన మల్లయోధులచే కుస్తీ పోటీలు నిర్వహించారు. ఈ జాతర ఉత్సవాలలో 9 కుస్తీ పోటీలు నిర్వహించగా కుస్తీ పోటీలలో గెలుపొందిన మల్ల యోధులకు ప్రథమ బహుమతిగా ఐదు తులాల వెండి కడియంతో పాటు ద్వితీయ బహుమతిగా గెలుపొందిన మల్లయోధులకు 5 వేల రూపాయల నగదును జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ జి అంజయ్య, డిసిఎంఎస్ మాజీ చైర్మన్ సిద్దన్న పాటిల్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ సుధాకర్ రెడ్డి, వైస్ చైర్మన్ వినయ్ కుమార్, జహీరాబాద్ రూరల్ సిఐ జక్కుల హనుమంతు, మాజీ ఎంపీపీ మమత అశోక్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బాలాజీ నర్సింలు లతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ హస్నాబాద్ గ్రామంలో కులమతాలకు అతీతంగా ఇంత పెద్ద ఉర్సు ఉత్సవాలు నిర్వహించడం చాలా అభినందనీయమాన్నారు. అనంతరం దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వీరభద్రేశ్వర దేవస్థాన కమిటీ చైర్మన్ సతీష్ కులకర్ణి, ఎస్సై నారాయణ, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కేదార్నాథ్ పాటిల్, మండల కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షులు బసవరాజ్ పటేల్, యూత్ కాంగ్రెస్ తాజా మాజీ అధ్యక్షులు ఏ ప్రభాకర్ ,కాంగ్రెస్ సీనియర్ నాయకులు హనుమాన్ గౌడ్, మాజీ ఎంపీటీసీలు నల్లోల ఆగమయ్య, జి విట్టల్, మహంకాళి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ జి విట్టల్, నాయకులు సుల్తాన్, బాసిత్ పటేల్, ధనిశెట్టి సంగమేశ్వర్, సిద్ధన్న, నియోజకవర్గం కురుమ సంఘం అధ్యక్షులు రాజకుమార్, రఫిక్, రవి పాటిల్, మారుతి రావు, స్వామిదాస్, ఉప్పరి విట్టల్, బండారి పాండు, మారుతి రావు, గంజి సుధాకర్, మాజీ సర్పంచ్ లు యాదన్న, అలిముద్దీన్, నాయకులు సలీం, బాలయ్య, భీమ్, పిజి విట్టల్, శంకర్, కపిల్,హస్నాబాద్ గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వై మోహన్, మొదల్ల విటల్,నాయకులు సుభాష్, ఆనంద్, మొగులయ్య, వివిధ గ్రామాల ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీలో మోసం..
# రైతు భరోసా పేరిట దగా

- ●మహిళా భద్రతను గాలికొదిలేసిన సీఎం రేవంత్ రెడ్డి
- ●కాంగ్రెస్ పాలనలో నిజామాబాద్ అనాథగా మారింది
- ●బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత వ్యాఖ్యలు




**నిజామాబాద్ (జనంసాక్షి)**

తెలంగాణ పాలిట కాంగ్రెస్ పార్టీ శనిలా దాపురించిందని, కాంగ్రెస్ పాలనలో అన్ని వర్గాల ప్రజలు అన్యాయానికి, మోసానికి గురవుతున్నారని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత ధ్వజమెత్తారు. కల్లిబొల్లి మాటలు చెప్పి, ప్రజలను మభ్యపెట్టి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ పార్టీ దుష్టపరిపాలనకు తెరతీసిందని ధ్వజమె త్తారు. రైతు రుణమాఫీ పూర్తిగా చేయకు ండా రైతులను మోసం చేసిన సీఎం రేవంత్ రెడ్డి... ఇప్పుడు రైతు భరోసాకు అనేక షరతులు విధించే ప్రయత్నం చేస్తూ దగా చేస్తున్నారని విమర్శించారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదన్న విషయం డీజీపీ వెల్లడించిన గణాంకాలు స్పష్టం చేస్తున్నాయని ప్రస్తావించారు. అక్రమ కేసులు బనాయిస్తూ సీఎం రేవంత్ రెడ్డి రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని తెలిపారు.సోమవారం నాడు ఎమ్మెల్సీ కవిత బీఆర్ఎస్ నిజామాబాద్ జిల్లా కార్యాల యంలో విలేకరులతో మాట్లాడారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇవ్వడం, కళ్యాణ లక్ష్మిలో భాగంగా తులం బంగారం ఇవ్వడం ఏమైందని ప్రశ్నించారు. హామీల అమలులో నిర్లక్ష్యం వహిస్తున్న కాంగ్రెస్ పార్టీ నాయకులను నిలదీయాలని, ప్రశ్నించాలని ప్రజలకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో మహిళలకు భద్రత లేదని ఆందోళన వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ ప్రజాస్వామ్యం, రాజ్యాంగమంటూ తిరుగుతుంటే... సీఎం రేవంత్ రెడ్డి మాత్రం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తున్నారని విమర్శించారు. తెలంగాణ వచ్చిన తర్వాత ఎప్పుడూ లేనట్లు కాంగ్రెస్ హయాంలో రెండు పెద్ద ఎన్ కౌంటర్లు జరిగాయని గుర్తు చేశారు. రైతులను నరకయాతన పెట్టడానికే రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపిం చారు. కాంగ్రెస్ పై ప్రజలు నమ్మకం కోల్పో యారని, ప్రజలు బీఆర్ఎస్ పార్టీ వైపు చూస్తున్నారని తెలిపారు.

**నిజామాబాద్ జిల్లా అనాథగా మారింది**

కాంగ్రెస్ పాలనలో నిజామాబాద్ జిల్లా అనాథగా మారిందని ఎమ్మెల్సీ కవిత ఆవేదన వ్యక్తం చేశారు. “జిల్లా నుంచి కనీసం ఒక మంత్రి కూడా లేరు. ఎంపీ ఉన్నా లేనట్లే... ఇద్దరు బీజేపీ ఎమ్మెల్యేలకు పవర్ లేదు. ఓడిపో యిన కాంగ్రెస్ నాయకులే అధికారిక కార్యక్ర మాలకు హాజరవుతున్నారు.” అని వ్యాఖ్యాని ంచారు. ఆరు నెలల నుంచి నిజామాబాద్ కు పోలీసు కమిషనర్ లేకపోవడం దారుణమన్నారు. పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, జాతీయ నాయకుడని చెప్పుకునే షబ్బీర్ అలీ ఇక్కడి నుంచే ఉన్నా.. కనీసం కమిషనర్‌ను నియమించకపోవడాన్ని ప్రజలగ మనిం చాలని అన్నారు. ఏడాదికాలంలో ఒక్క రూపాయి కూడా మున్సిపాలిటీలకు ఇవ్వలేదని విమర్శి ంచారు. హైదరాబాద్ లో హైడ్రా పెట్టినట్టు నిజామాబాద్ లో నిద్రా పెడుతామని పీసీసీ అధ్యక్షుడు చెప్పడం దారుణమని, బుల్డోజర్ తో ప్రజల ఆస్తులు కూలగొడుతామని హెచ్చరి స్తున్నారని ప్రస్తావించారు. ప్రజల ఇళ్లపైకి బుల్డోజర్లను తీసుకెళ్తే మేము ఊరుకోబోమని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో మాజీ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్ధన్, మాజీ ఎమ్మెల్యే షకీల్ సతీమణి ఆయేషా, జెడ్పీ చైర్మన్ విఠల్ రావు, నిజామాబాద్ మేయర్ నీతు కిరణ్ పాల్గొన్నారు

# న్యూ ఇయర్ వేడుకల్లో
## గంజాయి డ్రగ్స్ వినియోగిస్తే కఠిన చర్యలు

**డిఎస్పీ లింగయ్య**

**నారాయణపేట జిల్లా కలెక్టర్ (జనంసాక్షి) :**



నూతన సంవత్సర వేడుకలను సంతోషంగా జరుపుకోవాలని నారాయణపేట డిఎస్పీ లింగయ్య తెలిపారు.నూతన సంవత్సరం వేడుకల సందర్భంగా డీజే లు,అధిక శబ్దం వచ్చే బాక్స్ లు వినియోగిస్తే ఉపేక్షించేది లేదన్నారు.31 రాత్రి విస్తృతంగా తనిఖీలు చేస్తామని నిబంధనలు ఉల్లంఘిస్తే కేసులు తప్పవనీ హెచ్చరించారు.ఈ సందర్భంగా డిఎస్పీ ఎన్ లింగయ్య ఒక ప్రకటన విడుదల చేస్తూ ఈనెల 31న రాత్రి జిల్లాలో అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో విస్తృతంగా వాహనాల తనిఖీలు నిర్వహి స్తామన్నారు. ప్రభుత్వ నిబం ధనలు ఉల్లంఘిస్తే కేసులు నమోదు చేస్తామన్నారు. బ్రీత్ అనలైజర్ లతో తనిఖీలు నిర్వహిస్తామని, మద్యం సేవించి వాహనాలు నడిపితే వాహనాలు సీజ్ చేయడం తోపాటు కేసులు నమోదు చేస్తామన్నారు. నిబంధనలు ఎవరు అతిక్రమించిన కఠిన చర్యలు తప్పవనీ హెచ్చరిం చారు.న్యూ ఇయర్ వేడుకలు 12:30%ఖఎ% లోపు ముగించుకోవాలి.రోడ్డు పైన కేక్ కటింగ్, న్యూ సెన్స్ చేసిన లేక ఈవ్ టీజింగ్ లాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడితే వారిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరుగుతుంది.

**బహిరంగ ప్రదేశాలలో మద్యం తాగడం నిషేదం**

మైనర్లు వాహనాలు నడుపుతూ పట్టుబడితే వారికి వాహనాలు ఇచ్చిన వారిపై కేసులు నమోదు చేస్తామని, వారి వల్ల ఏదైనా ప్రమాదం చోటు చేసుకుంటే వారి సంరక్షకుల పైన కేసులు నమోదు చేస్తాం.ర్యాష్ డ్రైవింగ్, బైక్ రేసింగ్, త్రిబుల్ రైడింగ్, సైలెన్సర్ లను తీసివేసి వాహనాలు నడపడం, అంక్షలను ఎవరైన అతిక్రమించిన, ఉల్లంఘించి నట్లుగా ప్రజల దృష్టికి వస్తే వెంటనే డయల్ 100 నంబర్‌కు సమాచారం అందించడం ద్వారా తక్షణమే స్పందించి వారిపై కఠిన చర్యలు తీసుకోబడు తాయ ని, ఈ వేడుకలను ప్రజలు, యువత తమ ఇండ్లలోనే తమ కుటుంబ సభ్యులతో కలిసి సంతోషకరమైన వాతరణంలో నిర్వహిం చు కోవాలని డీఎస్పీ గారు ప్రజలకు సూచిం చారు. సంబంధిత పోలీస్ వారికి సహకరించగలరని కోరారు.జిల్లా ప్రజలకు పోలీస్ శాఖ తరపున నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.

# ‘పట్టింపు’ లేని ప్రభుత్వ అధికారులు

**సంగారెడ్డి, డిసెంబర్ 30, ( జనం సాక్షి)**



సంగారెడ్డి పట్టణం, ఇందిరా కాలనీ, డ్రైవర్స్ కాలనీ లలో విద్యుత్ దీపాలు లేక చీకట్లో తిరగడానికి జనం ఇబ్బందులు పడుతున్నారు. ప్రజా వాణి లో ఫిర్యాదు చేసిన పట్టించు కొని మున్సిపల్, విద్యుత్ అధికారులు. సంగారెడ్డి మున్సిపాలిటీ పరిధిలో ఇందిరా కాలనీ చెమన్ నుండి డ్రైవర్స్ కాలనీ కి వెళ్లే రోడ్డు కు ఇరువైపులా విధ్యుత్ స్తంబాలు లేక వీధి దీపాలు గత కొన్ని సంవత్సరాలనుండి వెలగడం లేదు. ఇందిరా కాలని, డ్రైవర్ కాలనీ రోడ్డుకు అనుకుని ‘తార’ కలేజీ మైదానం ఉండటం వళ్ళ తార మైదానం లో మొలిచినా పిచ్చి మొక్కలు, పొదల లలో పురుగు, పాములు, కుక్కలు తిరుగుతున్నాయని స్థానికులు తెలిపారు. స్థానిక కాలనీ వాసులు రాత్రి వేళల్లో ఈ రోడ్డున ప్రయాణం చేయడానికి ఇబ్బంది పడుతున్నారు ముఖ్యంగా మహిళలు, పిల్లలు, భయందోళన చెందు తున్నారని ఈ దారిలో విద్యుత్ స్తంబాలు వేసి విధ్యుత్ దీపాలు భీగించాలని కోరుతూ, స్థానికులు మున్సిపల్, విధ్యుత్ అధికారులకు మరియు జిల్లా కలెక్టర్ కార్యాలయం నిర్వహించే ‘ప్రజా వాణి’ కార్యక్రమం లో ఫిర్యాదు రూపంలో తెలియజేశారు. ఐనప్పటికీ నెలలు దాటి పోతున్న ఇప్పటికి అధికారుల స్పందించలేదు. సమస్య సంబంధిత అధికారులు విద్యుత్ స్తంబాలు వేసి, వీధి దీపాలు భీగించలేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికకైనా జిల్లా ప్రజా ప్రతి నిధులు, ఉన్నత అధికారులు స్పందించి ఇందిరా కాలనీ, డ్రైవర్స్ కాలనీ ల ప్రధాన రహదారికి ఇరువైపులా విధ్యుత్ స్తంబాలు వేసి వీధి దీపాలు వేసి స్థానిక కాలనీ వాసులకుచీకటి లేని ప్రయాణ సౌకర్యం కల్పించలని కోరుతున్నారు.

# పిజెపి క్యాంపులోనే జిల్లా కోర్టును నిర్మించాలి

**గద్వాల,ఐజ అఖిలపక్షం నాయకుల డిమాండ్**



**గద్వాల నడిగడ్డ, డిసెంబర్ 30 (జనంసాక్షి)**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని పి జె పి క్యాంప్ లోనే జిల్లా కోర్టును నిర్మించాలని సోమవారము కలెక్టర్ కి వినతి పత్రం సమర్పించిన గద్వాల ఐజ అఖిలపక్ష కమిటీ నాయకులు. న్యాయవాదులు చేస్తున్న నిరాహారదీక్షకు మద్దతుగా కోర్టు భవనం పీజెపిలోనే నిర్మించాల్సిన ఆవశ్యకత గురించి సవివరంగా వివరించిన అనంతరం సానుకూలంగా స్పందించిన కలెక్టర్ గద్వాల,ఐజ అఖిలపక్ష కమిటీ తరపున కలెక్టర్ కి వివరించిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ రాష్ట్ర నాయకులు తెలంగాణ ఉద్యమకారుడు నాగర్ దొడ్డి వెంకట్రాములు, ఐజ అఖిల కమిటీ అధ్యక్షులు చాకలి ఆంజనేయులు, బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు రామచంద్ర రెడ్డి,తెలంగాణ ఉద్యమకారుడు బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం అధ్యక్షుడు కురువ పల్లయ్య,బహుజన రాజ్య సమితి వినోద్, మైనార్టీ నాయకులు అతీ కుర్ రెహమాన్,టవర్ మక్బూల్, సీనియర్ సిటిజన్ ఫోరం అధ్యక్షులు మోహన్ రావు,మధుసూదన్ గౌడ్ , రంగసామి గౌడ్,దండోరా ఆంజనేయులు,అంబేద్కర్ సంఘం ఎస్సీ హనుమంతు, ప్రకాష్ దండోరా నాయకులు, బుడకల సంఘం నాయకులు ప్రకాష్, వివిధ పార్టీల కార్యకర్తలు తదితరులు వినతి పత్రం కార్యక్రమంలో పాల్గొన్నారు.

# నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు



నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**నారాయణపేట జిల్లా బ్యూరో (జనం సాక్షి):**

జిల్లాలో గుర్తించిన ప్రాంతాలలో నిబంధనల మేరకే ఇసుక రవాణాకు అనుమతులు ఇవ్వాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ సూచించారు.సోమవారం సాయంత్రం జిల్లా కలెక్టర్ ఛాంబర్ లో కలెక్టర్ అధ్యక్షతన డి.ఎల్.ఎస్.సి( డిస్టిక్ లెవెల్ స్యాండ్ కమిటీ) సమావేశం ఏర్పాటు చేశారు. మాగనూర్ మండలం అడవి సత్యవార్ కు చెందిన నలుగురు రైతులు, వర్కూర్ కు చెందిన మరో రైతు తమ పట్టా భూముల నుంచి ఇసుకను తొలగించాలని దరఖాస్తు చేసుకోగా సోమవారం నాటి సమావేశంలో ఆ అంశంపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ చర్చించారు. ఇసుక తరలింపు విషయంలో మైనింగ్, రెవెన్యూ, భూగర్భ జల శాఖ, సర్వే ల్యాండ్, నీటి పారుదల,వ్యవసాయ శాఖల అధికారుల నివేదికలు,అభిప్రాయాలను ఆమె అడిగి తెలుసుకున్నారు. సమావేశంలో మైనింగ్ ఏడి సంజయ్ కుమార్ మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ఇచ్చిన నివేదికలన్ని సరిగ్గా ఉన్నాయని,దరఖాస్తుదారుల పట్టా భూముల నుంచి ఇసుక తొలగించేందుకు అనుమతులు ఇవ్వ వచ్చని అభిప్రాయం వ్యక్తం చేశారు.అన్ని శాఖల అధికారులు రిపోర్టుల ఆధారంగా అనుమతికి కలెక్టర్ అంగీకారం తెలిపారు.అయితే టీజీఎండీసి ద్వారా ఆయా భూములలో ఉన్న ఇసుకను తరలించేందుకు ఎన్ని వాహనాలు అవసరమవుతాయని,ఎన్ని రోజుల సమయం పడుతుందని అధికారులతో చర్చించారు. తీసుకొని తరలించే ప్రాంతాలలో సీసీ కెమెరాలు, వాహనాలకు జిపిఎస్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. అయితే రెవిన్యూ, నీటిపారుదల శాఖ, పంచాయతీ కార్యదర్శులతో కలిపి ఒక టాస్క్ ఫోర్స్ కమిటీని ఏర్పాటుచేసి ఇసుక తరలింపు పై పర్యవేక్షణ చేయించాలని కలెక్టర్ ఆదేశించారు. సమావేశంలో ఆర్డీవో రామచందర్ నాయక్, డి.ఎస్.పి. నల్లపు లింగయ్య భూగర్భ జల వనరుల శాఖ అధికారిని రమాదేవి, జిల్లా పంచాయతీ అధికారి కృష్ణ, ఆర్టీవో మేఘా గాంధీ,నీటిపారుదల శాఖ జిల్లా అధికారి బాలరాజ్, డి ఈ ఈ సురేష్, టీజీఎండిసి అధికారి రంగారెడ్డి, మక్తల్, మాగనూరు తహసిల్దార్లు, ఎస్.ఐ. లు, కలెక్టరేట్ లోని సంబంధిత సెక్షన్ అధికారులు పాల్గొన్నారు.

# రాంపూర్ అన్నపూర్ణ రైస్ మిల్లులో చోరీ

**బీరువా తాళాలు పగలగొట్టి రూ. 50 వేలు చోరీ.**

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి ):**



మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రాంపూర్ శివారులో మెదక్ హైదరాబాద్ జాతీయ రహదారి కి ఆనుకొని ఉన్న అన్నపూర్ణ రైస్ మిల్ తాళాలు పగలగొట్టి గుర్తు తెలియని వ్యక్తులు ఆదివారం రాత్రి చోరీకి పాల్పడ్డారు. రైస్ మిల్ గేటు తాళాలు ఆఫీస్ రూమ్ తాళాలు పగలగొట్టి లోపలికి ప్రవేశించిన దుండగులు బీరువా తాళాలు ధ్వంసం చేసి అందులో ఉన్న రూ 50 వేల రూపాయలు నగదును దోచుకెళ్ళారు. ఉదయం గ్రామస్తులు మిల్లు యజమాని ఉప్పల మల్లేశంకు సమాచారం ఇవ్వడంతో వచ్చి చూసేసరికి మిల్లు తాళాలు పగలగొట్టబడి ఉన్నాయి. వెంటనే కొల్చారం పోలీసులకు సమాచారం ఇవ్వడంతో సంఘటన స్థలానికి కొల్చారం ఎస్ఐ ముహమ్మద్ గౌస్, క్లూస్ టీం చేరుకొని దొంగతనం కు సంబంధించిన ఆధారాలను సేకరించారు. మెదక్ రూరల్ సిఐ రాజశేఖర్ రెడ్డి రైస్ మిల్లు వద్దకు చేరుకొని దొంగతనం జరిగిన తీరును పరిశీలించారు. మిల్లు యజమాని మల్లేశం ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై మహమ్మద్ గౌస్ తెలిపారు.

# విద్యార్థుల్లో పఠనాశక్తి పెంచడానికి పోటీలు

**మెదక్ జిల్లా బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి ):**



విద్యార్థుల్లో పఠనాసక్తి రోజురోజుకు తగ్గిపోతుందని... పటనా శక్తి పెంపొందించడం కోసం విద్యార్థులకు పద్య పఠనం, భాగవత రామాయణ ఇతిహాసాలకు సంబంధించిన అంశాలపై పరీక్ష పోటీలు నిర్వహించినట్లు రంగంపేట ఆశ్రమ పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ మాధవానంద సరస్వతి స్వామి తెలిపారు. మెదక్ జిల్లాలోని కొల్చారం మండలం రంగంపేట లోని శ్రీ మదనానంద ఆశ్రమంలో ఆరాధన మహోత్సవాలు జరుగుతున్నాయి. సోమవారం జరిగిన కార్యక్రమంలో స్వామి వారు మాట్లాడుతూ విద్యార్థులలో పఠనాసక్తి పెంపొందించడం కోసం మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనం భాగవత రామాయణ ఇతిహాసాల కు సంబంధించిన అంశాలపై పరీక్ష పోటీలు నిర్వహించినట్లు మాధవానంద స్వామి తెలిపారు. ఇలాంటి పరీక్షల వల్ల విద్యార్థుల్లో పటనా శక్తి పెంపొందడంతోపాటు, హిందూ సంస్కృతి సాంప్రదాయాలు పురాణ ఇతిహాసాలపై అవగాహన అవగాహన ఏర్పడుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాల నిర్వహణ వల్ల భవిష్యత్తు తరాలకు మన సంస్కృతి సాంప్రదాయాలు చెప్పిన వారమవుతామన్నారు . అందుకోసమే మండల స్థాయిలో అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పద్య పఠనము రామాయణ భాగవత ఇతిహాసాలపై స్వల్ప రూప ప్రశ్నలతో పరీక్ష పోటీలు నిర్వహించినట్లు తెలిపారు ఇలాంటి కార్యక్రమాలు ఇకముందు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. మండల స్థాయిలో ప్రథమ ద్వితీయ తృతీయ బహుమతులు పొందిన విజేతలకు పాఠశాల స్థాయిలో ప్రథమ దితీయ స్థానాలు పొందిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలను మాధవానంద స్వామి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో నాచారం పీఠాధిపతి మధుసూదనానంద సరస్వతి స్వామి, ప్రముఖ సంస్కృత పండితుడు దోర్బల ప్రభాకర్ శర్మ, కొల్చారం ఎంఈఓ సత్యనారాయణరావు, విశ్రాంత ఉపాధ్యాయులు ప్రభు లింగం తదితరులు పాల్గొన్నారు.

# ఆచన్ పల్లి శ్మాశన వాటిక సమస్యలు తీర్చండి

**బోధన్, డిసెంబర్ 30 ( జనంసాక్షి )**



: ఆచన్ పల్లి శ్మాశన స్థలంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సోమ వారం ఐక్య కులాల సంఘం ఆధ్వర్యంలో బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో కు వినతిపత్రం అందించారు. శక్కర్ నగర్, హనుమాన్ టెక్డీ, పాండుఫారంలో నివసించే ప్రజలు ఉపయోగించే ఆచన్ పల్లి శ్మశాన వాటిక స్థలంలో గల ఒకే ఒక శ్మశాన ఘాట్ (దహన వాటిక) పూర్తిగా శిథిలమయిందన్నారు. ఒకే రోజు రెండు మూడు శవాలు వస్తే వాటిని దహనం చేయడానికి ప్రక్కన ఖాళీ స్థలము కూడా లేదు. అక్కడ పూర్తిగా శ్మశాన వాటికల(గోరి)తో నిండిపోయి వున్నవి. శిథిలవస్తాకు చేరుకున్న ఒకే ఒక దహన వాటికకు తక్షణమే మరమత్తులు చేయించాలని, దగ్గరలో మరో రెండు కొత్త దహన వాటికలను (శ్మశాన ఘాట్) నిర్మించాలన్నారు. లోతట్టు ప్రాంతములో వున్న కొద్దిపాటి స్థలములో మొరము నింపి అక్కడి వరకు వెళ్లడానికి రోడ్డు నిర్మించాలని, ఆచన్ పల్లి శ్మశాన వాటిక స్థలన్నీ శక్కర్ నగర్, హనుమాన్ టేక్ట్, ఆచన్ పల్లి, పాండు ఫారంలో గల మొత్తం పదకొండు వార్డులలో నివశిస్తున్న (సుమారు 50వేల జనాబా) ప్రజల కొరకు అప్పటి ప్రభుత్వం సుమారు 80 సం.రాల క్రితం ఎ.7-30గు.లు స్థలం కేటాయించగా అందులో కొంత స్థలాన్నీ భూ కబ్జా దారులు ఆక్రమించుకున్నారని, అట్టి స్థలాన్ని సర్వే చేయించి తిరిగి శ్మశాన వాటికకు అప్పగించాలని కోరారు. బోధన్ పట్టణంలో గల చికెన్ సెంటర్ వారు కోళ్ళ వ్యర్థాలను శ్మశానవాటిక పరిసరాలలో వేస్తున్నారని దాంతో అంత దుర్గందంగా వుంటుందన్నారు. వాటిని అక్కడ వేయకుండా అపాలన్నారు. అలాగే స్మశాన వాటికలో బోరు వేయించి స్నానాల, గధులు స్త్రీ మరియు పురుషులకు వేరు వేరుగా నిర్మించాలన్నారు. శ్మశాన స్థలంలో రెండు ప్లాటు ఫారములను 1. దింపుడు కళ్ళెం కొరకు 2. పిట్ట(నైవేద్యం)కు పెట్టడానికి (నైవేద్యం) నిర్మించి ఇవ్వాలన్నారు. శ్మశాన స్థలం రాత్రి పూట, పూర్తిగా కనిపించడానికి లైటింగ్ పోల్స్ వేయించి వాటికి లైట్ లు అమర్చాలని ఐక్య కులాల సంఘం ప్రతినిధులు సబ్ కలెక్టర్ ను కోరారు.

జనంసాక్షి www.janamsakshi.org | మంగళవారం 31 డిసెంబర్ 2024

# కమ్యూనిస్టులతోనే సెక్యులరిజానికి రక్ష

- కమ్యూనిజం అజయమైనది
- నల్లగొండలో జరిగిన సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో
- జాతీయ కార్యదర్శి డి.రాజా



**నల్లగొండ బ్యూరో, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** సబ్ కా సాత్,సబ్ కా వికాస్ అని చెబుతున్న ప్రధాని మోడీ దేశ ప్రజల అందరివాడు కాదని ఆయన అదాని,అంబానీలకు మాత్రమే హితుడని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం,ఆహార కొరత, పౌష్టికాహార లోపం తీవ్ర రూపం దాల్చాయని ఆరోపించారు. మతాల పేరుతో దేశంలో గొడవలు రేపి అధికారాన్ని కాపాడుకోవాలన్న దుష్ట ఆలోచనతో మోడీ పరిపాలన కొనసాగిస్తున్నాడని ఆయన ఆరోపించారు.మతోన్మాదానికి సిపిఐ తీవ్ర వ్యతిరేకమని స్పష్టం చేశారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలని రాజా డిమాండ్ చేశారు. అంబేద్కర్ పై ఏమాత్రం గౌరవం ఉన్న ప్రధాని మోడీ అమిత్ షాను వెంటనే తన మంత్రివర్గం నుండి భర్త రఫ్ చేయాలని డిమాండ్ చేశారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటం అనన్య సామాన్యమైందని అన్నారు. భూమికోసం,భుక్తి కోసం,పేద ప్రజల హక్కుల కోసం పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. అధికారం ముఖ్యం కాదని ప్రజల గుండెల్లో పార్టీ నిలవడమే ప్రధాన లక్ష్యంగా కమ్యూనిస్టులు పనిచేయాలని పిలుపునిచ్చారు. రావి నారాయణరెడ్డి,ఆరుట్ల కమలాదేవి, ధర్మ బిక్షం,బండి యాదగిరి, సాకలి అయిలమ్మ,సిపిఐఎం నేత బి.యన్.రెడ్డి తదితర గొప్ప వారంతా నల్లగొండ జిల్లాలోనే పుట్టిన వారని చెప్పారు. కమ్యూనిస్టుల పార్టీ పని అయిపోయిందని ప్రచారం చేసుకుంటున్న కొంతమంది నేతలు, రాజకీయ పార్టీల నాయకులు కమ్యూనిజం అజేయమైనదని గుర్తు చేశారు.దేశంలో మతోన్మాదాన్ని రెచ్చగొట్టి అధికారాన్ని కాపాడుకోవాలని బిజెపి ప్రయత్నిస్తుందని ఆయన ఆరోపించారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీ, జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా,మాజీ ఎమ్మెల్యే, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్రెడ్డి,జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు,కలవన శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి,జిల్లా కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు,బెజవాడ వెంకటేశ్వర్లు,సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,మల్లేపల్లి ఆదిరెడ్డి,ఉజ్జిని యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్ జాన్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించిన మంత్రి కోమటిరెడ్డి

- మృతుని కుటుంబానికి లక్ష రూపాయల ఆర్థిక సహాయం

**మాడ్గులపల్లి, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** మండలంలోని కొత్తగూడెం గ్రామపంచాయతీ మాజీ ఉపసర్పంచ్ గడ్డం జాన్ రెడ్డి రోడ్డు ప్రమాదంలో మృతి చెందాడు. స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుల ద్వారా విషయం తెలుసుకున్న రాష్ట్ర రోడ్లు భవనలు, సినిమాటోగ్రఫి శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి జాన్ రెడ్డి మృతదేహానికి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించి లక్ష రూపాయల ఆర్థిక సహాయం అందజేశారు.మృతుని పిల్లల భవిష్యత్తు చూసుకుంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ సంపత్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ జూకూరి రమేష్, మాజీ జడ్పిటిసి పుల్లెంల సైదులు, మండల అధ్యక్షులు గడ్డం వేణుగోపాల్ రెడ్డి, వడ్డే సైదిరెడ్డి, సిద్ధార్థ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



## ఆరుగ్యారంటీలను తక్షణమే అమలు చేయాలి



**వేములపల్లి, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా ఇచ్చిన 6 గ్యారంటీలను తక్షణమే అమలు చేయాలని బిఆర్ఎస్ జిల్లా నాయకులు కట్టా మల్లేష్ గౌడ్ డిమాండ్ చేశారు.సోమవారం మండలం లోని శెట్టిపాలెం గ్రామంలో తన నివాసంలో అయన మీడియా సమావేశంలో మాట్లాడారు. రైతులకోసం రైతుభరోసా అనే పథకాన్ని ప్రవేశపెట్టిమరిచారని విమర్శించారు. ప్రభుత్వం ఏర్పడి ఏడాది గడుస్తున్న రైతులకు రైతు భరోసా సహాయం రూ.15000 వేల ర కోసం ఎదురుచూస్తున్నారన్నారు. 2 లక్షల రుణం తీసుకున్న రైతులకు మొండి చెయ్యి చూపరన్నారు.మహిళా వ్యవసాయ కూలీలకు 12 వేల రూపాయలు ఎప్పుడు అమలు పరుస్తారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వృద్ధులు వికలాంగులు పెన్షన్ వెంటనే పెంచాలని కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల మేనప్పెస్టులో ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో పిఎసిఎస్ మాజీ చైర్మన్ కాట్రగడ్డ రాజగోపాల్ రావు, పిఎసిఎస్ వైస్ చైర్మన్ పెద్దపంగ సైదులు, కట్టా వెంకటయ్య పాల్గొన్నారు.

# చెరువు ఆక్రమణ తొలగించాలని ఆల్ పార్టీస్ ఏకగ్రీవ తీర్మానం

**ఖమ్మం రూరల్, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** రూరల్ మండలం ఏదులాపురం గ్రామపంచాయతీలో డెవలప్మెంట్ ప్లాన్ సమావేశాన్ని సోమవారం ప్రత్యేక అధికారి ఎంపిఓ రాజారావు ఆధ్వర్యంలో సెక్రటరీ శ్రీధర్ రెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా అధికారులు పలు సమస్యలపై ప్రజల నుంచి పలు అర్జీలను స్వీకరించారు. కాగా ఇందులో భాగంగా ఆల్ పార్టీస్ ప్రధానంగా చెరువు ఆక్రమణపై అధికారులను నిలదీశారు, ఏదులాపురం, వరంగల్ క్రాస్ రోడ్, చిన్న తండా, తాళ్ళేసే తండా , పెద్ద తండా తో పాటు తదితర ప్రాంతాలు మంచినీటి ఎద్దడికి గురవుతున్నట్టు ఆవేదన చెందారు. కావున దీనిని పరిగణలోకి తీసుకొని తక్షణమే రెవెన్యూ,ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకెళ్లి చెరువు ఆక్రమణలు తొలగించి హద్దులను ఏర్పాటు చేయాల్సిందిగా డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఆల్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలను సమీకరించి చెరువు వద్ద పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని హెచ్చరించారు. దీనిపై ప్రత్యేక అధికారి ఎంపీ ఓ రాజారావు మాట్లాడుతూ...తక్షణమే తీర్మానం చేసి రెవెన్యూ ,ఇరిగేషన్ అధికారుల దృష్టికి తీసుకువెళ్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సెక్రటరీ శ్రీధర్ రెడ్డి, సిపిఐ నాయకులు దండి రంగారావు, వెంపటి రాము, మేళ్లచెరువు రవి, మేళ్లచెరువు సాయి, యువజన సంఘం సభ్యులు రెబ్బగుండ్ల గోపి, మేళ్లచెరువు నరేష్, నారపాటి నరేష్, నారపాటి వెంకటేశ్వర్లు, సిపిఎం మండల కార్యదర్శి వురాడి సుదర్శన్ రెడ్డి, ఆరంపులు నరేష్, పంచాయతీ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు.



# యరగండ్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం

- 60 సిమెంట్ బెంచ్‌లు ఏర్పాటు
- గ్రామంలో సొంత నిధులతో అభివృద్ధి పనులు
- గ్రామానికి సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా
- కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పులిమామిడి నరసింహారెడ్డి



**మర్రిగూడ, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** యరగండ్లపల్లి గ్రామాన్ని అభివృద్ధి చేయడమే నా లక్ష్యం అని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు పులిమామిడి నర్సిరెడ్డి అన్నారు, మర్రిగూడ మండలంలోని యరగండ్లపల్లి గ్రామంలో సోమవారం ప్రధాన కూడల్లో దేవాలయాల ఆవరణములో 60 సిమెంట్ బెంచీలు నరసింహారెడ్డి సొంత ఖర్చులతో ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సందర్భంగా నర్సిరెడ్డి మాట్లాడుతూ నిస్వార్థంగా గ్రామానికి సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని గ్రామాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే నా ముందున్న లక్ష్యం అనిగ్రామంలో ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు యువతను వివిధ రంగాల్లో ప్రోత్సహించడమే నా లక్ష్యంగ పెట్టుకొని పని చేస్తానని చెప్పడం జరిగింది, ఈ కార్యక్రమంలో మర్రిగూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రామదాసు శ్రీనివాస్, మాజీ సర్పంచ్లు కాకులవరం అశోక్ రెడ్డి , మాడెం వెంకటయ్య, మాల్ మార్కెట్ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇబ్రహీం, ఏడుదొడ్ల కృష్ణారెడ్డి, మామిడి అంజయ్య ,పొలాగోని అబ్బయ్య, మాడెం జంగయ్య,నిమ్మరసు రమేష్, చిలువేరు యాదయ్య, మామిడి వెంకటయ్య, నకరగోని కొండల్, గ్యార వెంకటేష్, బచ్చునగోని లింగం, వల్లంల శ్రీశైలం, గ్రామ కాంగ్రెస్ పార్టీ నాయకులు గ్రామ పెద్దలు పాల్గొనడం జరిగింది

## డిసెంబర్ 31 రాత్రి వేడుకలను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలి

- డీజే, మైకులు బాణా సంచారం పూర్తిగా నిషేధం
- నిబంధనలు అధికమిస్తే ఎవరిని ఉపేక్షించేది లేదు



**కనగల్లు, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** మండల ప్రజలు .యువత డిసెంబర్ 31 రాత్రి వేడుకలను సాంప్రదాయ పద్ధతిలో జరుపుకోవాలని ఎస్సై పి విష్ణుమూర్తి కోరారు. ఎస్సై విష్ణుమూర్తి మండల ప్రజలకు ముందస్తుగా నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఎస్సై విలేకరులతో మాట్లాడుతూ యువత పార్టీ ఉత్సాహం ప్రదర్శించి మద్యం మత్తులో వాహనములు అతి జాగ్రత్తగా నడిపి ప్రమాదాలకు వెళ్లవద్దని సూచించారు. పోలీసు వారి సూచనలు పాటించి వేడుకలు జరుపుకోవాలని డిసెంబర్ 31 రాత్రి 10 గంటలు దాటితే స్పెషల్ పోలీస్ బృందం నిర్వహించే డ్రంకన్ డ్రైవ్ లో మద్యంసేవించినట్లు గుర్తించిన వెంటనే అలాంటి వారిని అదుపులోకి తీసుకొని కేసులు నమోదు చేస్తామన్నారు పట్టుబడిన వాహనములను సీజ్ చేయడంతో పాటు లైసెన్సులను రద్దు పరచి బైండోవర్ చేయనున్నట్లు తెలియజేశారు. డీజే లు. మైకులు. ఉపయోగించడం బాణాసంచాల్ కాల్చడం లాంటివి పూర్తిగా నిషేధించినట్లు ఈ విషయాన్ని మండల ప్రజలు యువత గుర్తుంచుకోవాలని కోరారు. యువత మంచి మార్గంలో నడవాలని యువత ఒక్కసారి అతనిపై పోలీస్ కేసు నమోదైతే అత నీ కిభవిష్యత్తులో ప్రభుత్వ ఉద్యోగాలు కానీ. ఇతర దేశాలకు వెళ్లాలంటే మీసాలు అమలు చేయడం కానీ పోలీస్ శాఖ నుంచి అనుమతులు ఉండమని తెలిపారు బయట సిటింగులు. గుంపులు గుంపులుగా తిరగడం. అరుపులు. కేకలు వేసి మహిళలను వేధించడం లాంటి వి చేస్తే షీ టీం బృందాలచే పట్టుకొని కేసులు చేస్తామని హెచ్చరించారు.

## టెండర్ కం బహిరంగ వేలం పాట



**కనగల్లు, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** ధర్వేశిపురం (పర్వతగిరి) శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారి ఆలయం వద్ద 2025 సంవత్సరం కాలం పాటు కొబ్బరికాయలు అమ్ముకొనుటకు హక్కుకు నల్లగొండలోని దేవదాయ ధర్మదాయ శాఖ కమిషనర్ కార్యాలయంలో నిర్వహించిన టెండర్ కం బహిరంగ వేలం పాట లో తిరుమలగిరి వాసి ఎం సోమయ్య 65 లక్షల 40 వేల రూపాయలకు పాడి హక్కుదారిగా నిలిచి కొబ్బరికాయ పాటలు సొంతం చేసుకున్నాడు. గతంలో కొబ్బరికాయ పాటకు6 సార్లు పాటలు నిర్వహించిన గత సంవత్సరం కంటే పాట తక్కువగా రావడంతో వాయిదా వేగా జిల్లా అధికారుల మేరకు ఇట్టి పాటను అతనికి ఇవ్వడం జరిగిందని ఆలయ కార్య నిర్వహణ అధికారి జిల్లపల్లి జయరామయ్య తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ ఇన్స్పెక్టర్ బి సుమతి మాజీ సర్పంచ్ సిహెచ్ వెంకట్రెడ్డి మాజీల చైర్మన్‌లు దేప కరుణాకర్ రెడ్డి. నల్లబోతు యాదగిరి. సిహెచ్ నగేష్. ఎన్ సైదులు ఆలయ సిబ్బంది జె. చంద్రయ్య గౌడ్. జి నాగేశ్వరరావు. ఎన్ ఆంజనేయులు కే. ఉపేందర్ రెడ్డి జే. నాగరాజు శ్రీకర్ తదితరులున్నారు

## సీసీఐ పత్తి కొనుగోలు చేయాలని రైతుల రాస్తారోకో



**చారకొండ, డిసెంబరు 30 (జనంసాక్షి) :** మండలంలోని మర్రిపల్లి సమీపంలో జడ్చర్ల- కోదాడ జాతీయ రహదారిపై సీసీఐ ద్వారా పత్తి కొనుగోలు చేయాలని డిమాండ్ చేస్తూ రైతులు సోమవారం రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ... ఆరుగాలం కష్టపడి పండించిన పత్తి పంటను తిరుమల కాటన్ మిల్ వద్ద ఏర్పాటు చేసిన సీసీఐ ద్వారా కొనుగోలు చేయకుండా గత వారం రోజులుగా సీసీఐ అధికారులు రైతులను తీవ్ర ఇబ్బందులు పెడుతున్నారని ఆరోపించారు. ఆగ్రహించిన రైతులు రాస్తారోకో నిర్వహించడంతో రోడ్డుపై భారీగా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు. విషయం తెలుసుకొన్న ఎస్ఐ శంషోద్దీన్ సంఘటన స్థలానికి చేరుకొని మార్కెట్ కార్యదర్శి కిరణ్ తో మాట్లాడి పత్తి కొనుగోలు చేసేందుకు చర్యలు తీసుకొంటామని హామీ ఇవ్వడంతో రైతులు రాస్తారోకో విరమింపజేశారు. కార్యక్రమంలో రైతులు, కుమార్, కృష్ణారెడ్డి, గణేష్, విష్ణు, పాండు, లాలు, లక్ష్మమ్మ, తేరమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ఏప్రిల్ 26న హైదరాబాద్‌లో జమీయత్ ఉలమాయే హింద్ సభ

- నాలుగు డిమాండ్లతో కూడిన భారీ బహిరంగ సభను జయప్రదం చేయండి



**నల్గొండ బ్యూరో, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** హైదరాబాదులో ఏప్రిల్ 26న జమీయత్ ఉలమాయే హింద్ సభను జయప్రదం చేయాలని జమీయత్ సభ్యులు కోరారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఉద్రేకపూరిత ప్రసంగం,మతానికి వ్యతిరేకంగా చట్టం తప్పనిసరి ఏర్పాటు చేయాలని కోరారు.ప్రభుత్వం మత స్థలాలకు రక్షణ కల్పించాలని డిమాండ్ చేశారు.మైనార్టీలకు జనాభా నిష్పత్తి లో రాజకీయ సామాజిక ప్రాతినిధ్యం కల్పించాలన్నారు. కేంద్ర హెూం మంత్రి అమిత్ షా అంబేద్కర్ పై అనుచిత తీవ్రంగా ఖండిస్తున్నాంఅన్నారు.గాంధీజీ మౌలానా అబుల్ కలాం ఆజాద్ భారతదేశాన్ని లౌకిక దేశంగా మార్చారని గుర్తు చేశారు.1991చట్ట ప్రకారం మతపరమైన స్థలాలు, మసీదులు, చర్చిలు, గురుద్వారాల రక్షణకు సంబంధించి చట్టం చేయబడిందని చెప్పారు. ఆ చట్ట ప్రకారం అసెంబ్లీలో బిల్లులను ఆమోదించాలని పేర్కొన్నారు. ఆంధ్ర, తెలంగాణ రాష్ట్ర జమీయత్ ఉల్మాయే హింద్ జనరల్ సెక్రెటరీ హాఫీజ్ పీర్ ఖాలీఖ్ అహ్మద్ సాబీర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసేది ఎర్రజెండా మాత్రమే...

- ప్రజల కోసం అలుపెరగని పోరాటం చేసేది ఎర్రజెండా మాత్రమే...
- సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్



**కోదాడ, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** బడుగు బలహీన వర్గాల పక్షాన నిరంతరం అలుపెరగని పోరాటం చేసేది ఒక ఎర్రజెండా మాత్రమేనని సిపిఐ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు గన్నా చంద్రశేఖర్,పార్టీ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు పేర్కొన్నారు.అనంతగిరి మండలం శాంతినగర్ గ్రామంలో ఆకారపు రత్తయ్య,శెట్టి రామచంద్రయ్య,నీలం శ్రీరాములు,సురభి వెంకటాద్రి,నీలం సత్యనారాయణ,గరిడేపల్లి మల్లయ్య,కరీష తిరపయ్య,అడ్లూరి వీరారెడ్డి,అట్లూరి జానకిరామిరెడ్డి 9 మంది అమరవీరుల త్యాగాలను స్మరించుకుంటూ స్తూపం నిర్మించి ఆవిష్కరించారు. సిపిఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమానికి గన్న చంద్రశేఖర్, బెజవాడ వెంకటేశ్వర్లు వారి ముఖ్య అతిథులుగా హాజరై స్థూపాన్ని ఆవిష్కరించారు. అనంతరం అమరవీరులకు నివాళులు అర్పించి వారి ఆత్మకు శాంతి చేకూరాలని వారి ఆశయ సాధనకు కృషి చేస్తామని నినాదాలను ఇచ్చారు.అనంతరం వారు మాట్లాడుతూ.... 99 సంవత్సరాలు పూర్తి చేసుకుని వందో ఏటా అడుగెడుతున్న సిపిఐ పార్టీ ఎర్రజెండాకు,కమ్యునిజానికి అంతం లేదని పుట్టగొడుల్ల పుట్టుకొచ్చే పార్టీలు అధికారం లేకపోతే కనుమరుగయ్యే పార్టీలు, రోజుకో జెండా మార్చే నాయకులు ఉన్న రోజుల్లో వందేళ్ళ చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ ప్రతి ఒక్కరికీ ఓ దిక్సూచి అని అన్నారు.అధికారం ఉన్న లేకపోయినా సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో పోరాటాలు, ఒడిదుడుకులను ఎదుర్కొని కార్మికులకు ఎనిమిది గంటల పనిదినాలు, ఉపాధిహామీ చట్టం, దున్నే వాడిదే భూమి అంటూ ఎన్నో చట్టాల అమలులో కమ్యూనిస్టుల పాత్ర కీలకంఅని పేర్కొన్నారు.కార్మిక హక్కుల సాధనకై కార్మికుల కోసం, కర్షకుల కోసం, పేదవాడి ఆకలి తీర్చడానికి పోరాటాలు నిర్వహించిన పార్టీ భారత కమ్యూనిస్టు పార్టీ అని,దేశ స్వతంత్రం కోసం తెలంగాణ విముక్తి పోరాటంలో విలీన పోరాటంలో ఎంతో మంది అమరులయ్యారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బద్దం కృష్ణారెడ్డి,అనంతగిరి మండలం ముఖ్య నాయకులు,మహిళలు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కేంద్ర హెూంమంత్రి అమిత్ షా క్షమాపణలు చెప్పాలి

- సీపీఎం ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ధర్నా



**మాడ్గులపల్లి, డిసెంబర్ 30 (జనంసాక్షి) :** పార్లమెంటులో రాజ్యాంగంపై చర్చజరుగుతున్న సందర్భంలో భారత రాజ్యాంగ నిర్మాత డా. బాబా సాహెబ్ అంబేద్కర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేంద్ర హెూం మంత్రి అమిత్ షా దేశ ప్రజలకు తక్షణమే బహిరంగ క్షమాపణలు చెప్పాలని సీపీఎం మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని నార్కట్ పల్లి -అద్దంకి జాతీయ రహదారిపై నల్లజెండాలతో ధర్నా చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ దేశంలో స్వేచ్ఛ, సమానత్వం అంబేద్కర్ రాసిన రాజ్యాంగం వల్లనే సాధ్యమైందన్నారు.బీజేపీ అధికారంలోకి వచ్చాక దళితులపై మైనారిటీలపై దాడులు విపరీతంగా పెరాగాయన్నారు.అంబేద్కర్ ను అవమానిస్తే దేశ ప్రజలందరినీ అవమానించడ మే అన్నారు. అమిత్ షా వ్యాఖ్యలను దేశ ప్రధాని మోడీ సమర్థించడం సిగ్గు చేటు అన్నారు.ఈ దేశ పౌరులందరికీ మత పరమైన స్వేచ్ఛ ఉంటుందని కానీ అది చట్టసభల్లో ఎలా మాట్లాడతారని అన్నారు. ఏ మతానికి చెందిన వారు వారి మతాన్ని దేవుళ్ళని ఆరాదించుకుంటారు కానీ మా దేవుళ్ళని స్మరించుకోండి అంబేద్కర్ ను,రాజ్యాంగాన్ని గౌరవించుకోవడం వల్ల ఉపయోగం లేదనడం యావత్ దేశాన్ని,ప్రజలను అవమానించినట్లే అన్నారు.ఇప్పటికైనా కేంద్ర హెూం శాఖ మంత్రి అమిత్ షా ను భర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.వెంటనే దేశ ప్రజలకు బహిరంగ క్షమాపణలు చెప్పాలన్నారు.లేని పక్షంలో దేశ వ్యాప్తంగా సీపీఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సీపీఎం మండల సీనియర్ నాయకులు దేవిరెడ్డి అశోక్ రెడ్డి,మండల కమిటీ సభ్యులు పుల్లెంల శ్రీకర్, పఠాని శ్రీను,జూకూరి నాగయ్య, అయితగాని విష్ణు,గడగోజు వెంకటాచారి మరియు నాయకులు భూపతి రెడ్డి,ఎలిజాల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# న్యూ ఇయర్ ఆఫర్..

## రూ.277కే 60 రోజుల వ్యాలిడిటీ, 120జీబీ డేటా.. ఆలోపు రీఛార్జ్ చేసుకుంటేనే..!




మొబైల్ వినియోగదారులకు కొత్త సంవత్సరం వేళ కంపెనీలు సరికొత్త ఆఫర్లు అందిస్తున్నాయి. అయితే, రీఛార్జ్ ధరలు ఎక్కువగా ఉండడంతో చాలా మంది ఇతర టెలికాం నెట్‌వర్క్ మారాలనుకుంటున్నారు. గత కొన్ని రోజులుగా అదే జరుగుతోంది. ఇలాంటి పరిస్థితులను తమకు అనుకూలంగా మార్చుకునేందుకు ప్రభుత్వ రంగ టెలికాం సంస్థ భారత్ సంచార్ నిగమ్ లిమిటెడ్ సరికొత్త రీఛార్జ్ ప్లాన్లు తీసుకొస్తోంది. ఈ నూతన సంవత్సరం సందర్భంగా తమ నెట్‌వర్క్ యూజర్లకు ఓ బంపర్ ఆఫర్ తీసుకొచ్చింది. నెలకే రూ.300 పైన వసూలు చేస్తున్న ఈ రోజుల్లో కేవలం రూ.277కే 60 రోజుల వ్యాలిటీడీ ప్యాక్ తీసుకొచ్చింది.రూ.277తో రీఛార్జ్ చేసుకుంటే అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్ రావడంతో పాటు 120 జీబీ హై స్పీడ్ డేటా లభిస్తుంది. ఈ ప్లాన్ రీఛార్జ్ చేసుకున్న వారు రోజుకు గరిష్ఠంగా 2జీబీ డేటా వినియోగించుకోవచ్చు. అంటే 60 రోజులకు 120 జీబీ వస్తుంది. అయితే, ఈ ఆఫర్ జనవరి 16, 2025 వరకే అందుబాటులో ఉంటుంది. ఆలోపు రీఛార్జ్ చేసుకున్న వారికి మాత్రమే ఈ ప్లాన్ వర్తిస్తుంది. ఆ తర్వాత అందుబాటులో ఉండకపోవచ్చు. న్యూ ఇయర్ సందర్భంగా ఈ ప్రత్యేక ప్లాన్ తీసుకొచ్చినట్లు తెలుస్తోంది. ఈ మేరకు సోషల్ మీడియా ఎక్స్ అకౌంట్ వేదికగా ఓ ట్వీట్ చేసింది బీఎస్ఎన్ఎల్.ఎక్కువ డేటాతో ఈ పండగల సీజన్ మరింత సంతోషకరంగా మారనుంది. రూ. 277తో రీఛార్జ్ చేసుకుని 120జీబీ పొందండి. 60 రోజుల వ్యాలిడిటీ ఉంటుంది. ఈ ఆఫర్ జనవరి 16, 2025 వరకు అందుబాటులో ఉంటుంది' అని బీఎస్ఎన్ఎల్ పేర్కొంది. రోజు వారీ డేటా పరిమితి ముగిసిన తర్వాత 40కేబీపీఎస్‌కి డేటా స్పీడ్ తగ్గించబడుతుందని తెలిపింది.రిలయన్స్ జియో, భారతీ ఎయిర్‌టెల్, వొడాఫోన్ ఐడియాలు కొద్ది రోజుల క్రితమే రీఛార్జ్ ప్లాన్ల ధరలను భారీగా పెంచేశాయి. దీంతో చాలా మంది బీఎస్ఎన్ఎల్‌కి మారుతున్నారు. ప్రతి నెలా ప్రభుత్వ నెట్‌వర్క్‌కి మారుతున్న వారి సంఖ్య పెరుగుతోంది. అయితే, ఇప్పటికీ 5జీ కేటగిరీలో జియోనే కస్టమర్లను ఆకర్షించడంలో టాప్‌లో కొనసాగుతోంది. బీఎస్ఎన్ఎల్ సిగ్నల్ సరిగా రావట్లేదని, డేటా స్పీడ్ చాలా స్లోగా ఉందనే ఫిర్యాదులు అందుతున్నాయి. ఈ క్రమంలో కస్టమర్లను ఆకర్షించేందుకు కొత్త కొత్త ప్లాన్లు తీసుకొస్తోంది.

# మీకు పీఎఫ్ అకౌంట్ ఉందా? డబ్బులు ఎప్పుడెప్పుడు విత్

మీకు పీఎఫ్ అకౌంట్ ఉందా? మరి అసలు పీఎఫ్ డబ్బులు ఎలా వస్తాయి.. ఎంతొస్తాయి.. వడ్డీ ఎంత.. ఎప్పుడెప్పుడు డబ్బులు తీసుకోవచ్చు.. ఎంతొస్తాయి. ఇలా క్లారిటీ ఉందా.? పీఎఫ్ గురించి అన్ని వివరాలు తెలుసుకోవాలి. అన్నింటిపై అవగాహన పెంచుకోవాలి. సంఘటిత రంగంలో పనిచేస్తున్న ఉద్యోగులకు పీఎఫ్ ఖాతా ఉంటుంది. దీనిని ఈపీఎఫ్ఓ నిర్వహిస్తుంటుంది. కంపెనీ ప్రతి నెలా మీ జీతంలో నుంచి 12 శాతం పీఎఫ్ అకౌంట్లో వేస్తుంది. కంపెనీ కూడా ఇంతే మొత్తం యాడ్ చేయాలి. ఇందులో పీఎఫ్ అకౌంట్లోకి 3 శాతానికిపైగా వెళ్తుంది. మరో 8 శాతానికిపైగా ఈపీఎస్ అకౌంట్లో యాడ్ అవుతుంది. ఇక ప్రతి ఆర్థిక సంవత్సరం చివర్లో.. పీఎఫ్ నిధులపై కేంద్రం వడ్డీ అందిస్తుంది. ప్రస్తుతం 8.25 శాతం వడ్డీ వస్తుంది.ఈపీఎఫ్‌లో జమవుతున్న నగదు మొత్తం.. రిటైర్మెంట్ కోసం ఉద్దేశించిందే అయినప్పటికీ చందాదారులు కొన్ని సందర్భాల్లో పూర్తిగా లేదా పాక్షికంగా నగదు విత్‌డ్రా చేసుకునే అవకాశం కల్పిస్తోంది. వైద్య చికిత్సలు, ఇంటి రెనోవేషన్, వివాహం, చదువులు వంటి సందర్భాల్లో ఈ నిధుల నుంచి డబ్బులు తీసుకోవచ్చు. దీని గురించి చూద్దాం. ఆన్‌లైన్ లేదా ఆఫ్‌లైన్ ద్వారా పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు.ఆన్‌లైన్ విత్‌డ్రా కోసం మీ దగ్గర యూఏఎన్ నంబర్, పాస్‌వర్డ్ ఉండాలి. ఇది యాక్టివేషన్లో ఉండాలి. కేవైసీ పూర్తి చేసి ఉండాలి. ఇ- నామినేషన్ ఫైల్ చేసి ఉండాలి. మొబైల్ నంబర్ కూడా అప్డేట్‌లో ఉండాలి. ఆధార్ సీడింగ్ పూర్తి చేసి ఉండాలి. ఇవన్నీ కచ్చితంగా ఉంటేనే.. విత్‌డ్రా కుదురుతుంది. ఆఫ్‌లైన్‌లో అయితే నేరుగా




ఈపీఎఫ్ఓ కార్యాలయానికి వెళ్లి ఫారం నింపి.. రిలేటెడ్ డాక్యుమెంట్స్ సమర్పించి సబ్మిట్ చేయాల్సి ఉంటుంది.

ఉద్యోగం నుంచి రిటైర్ అయినప్పుడు.. రెండు నెలలు లేదా అంతకంటే ఎక్కువ కాలం నిరుద్యోగిగా ఉన్నప్పుడు పూర్తి మొత్తం విత్‌డ్రా చేసుకోవచ్చు. రిటైర్మెంట్ కంటే ముందే ఉద్యోగి మరణిస్తే.. కుటుంబసభ్యులు పీఎఫ్ విత్‌డ్రా చేసుకోవచ్చు.ఉద్యోగి తన లేదా తన కుటుంబ సభ్యుల పెళ్లి సందర్భాల్లో లేదా పిల్లల విద్య కోసం పీఎఫ్ బ్యాలెన్స్ నుంచి 50 శాతం వరకు నగదు తీసుకోవచ్చు. ఇంకా ఇంటి స్థలం కొనుగోలు లేదా ఇంటి నిర్మాణం కోసం, హోం లోన్ పేమెంట్స్ కోసం, రిపెయిర్ కోసం పరిమితి మేరకు పీఎఫ్ డబ్బులు తీసుకోవచ్చు. వీటిని కూడా ఇటీవల ఈపీఎఫ్ఓ .. ఆటో సెటిల్మెంట్ పరిధిలోకి తీసుకొచ్చింది. అంటే త్వరగానే క్లెయిమ్ సెటిల్ అవుతుందన్నమాట. ఇక పీఎఫ్ విత్‌డ్రా కోసం అడ్రస్ ప్రూఫ్, పీఎఫ్ అకౌంట్ నంబర్, పీఎఫ్ జాయినింగ్ డేట్, ఫారం- 19, బ్యాంక్ అకౌంట్ డీటెయిల్స్, రిటైర్మెంట్ డేట్, క్యాన్సిల్డ్ చెక్, ఫారం- 31, పాన్ కార్డు వంటివి అవసరం పడతాయి.

### జియో, ఎల్‌జీ, ఫ్లిప్‌కార్ట్.. 2025లోనూ బిగ్

## ఐపీఓల సందడి!

స్టాక్ మార్కెట్‌లో ఈ ఏడాది అనేక పబ్లిక్ ఇష్యూలు సందడి చేశాయి. ఏడాది మొదలుకొని.. క్యాలెండర్ సంవత్సరం చివరి వారం వరకు చిన్నా, పెద్దా ఐపీఓలు వస్తూనే ఉన్నాయి. ఇలా ఐపీఓల ద్వారా కంపెనీలు సమీకరించిన మొత్తం రూ.1.62 లక్షల కోట్ల పైనే. వీటికి క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషనల్ ప్లేస్‌మెంట్స్ , రైట్స్ ఇష్యూలు అదనం. ఇవన్నీ కలుపుకొంటే ఈ ఏడాది ఈక్విటీ మార్కెట్ల నుంచి కంపెనీలు సమీకరించిన మొత్తం అక్షరాలా రూ.3 లక్షల కోట్లు దాటింది. ఈ ఒరవడి వచ్చే ఏడాదీ కొనసాగొచ్చని నిపుణులు అంచనా వేస్తున్నారు. పేరు మోసిన కంపెనీలు ఈ జాబితాలో ఉన్నాయి.2024లో బజాజ్ హౌసింగ్ ఫైనాన్స్, స్విగ్గీ, ఎన్టీపీసీ గ్రీన్ ఎనర్జీ, ఓలా ఎలక్ట్రిక్ కంపెనీలు మార్కెట్ నుంచి నిధులు సమీకరిం చాయి. దాదాపు 90 కంపెనీలు పబ్లిక్ ఇష్యూకు వచ్చా యి. ప్రముఖ ఆటోమొబైల్ సంస్థ హ్యుందాయ్ మోటా ర్స్ రూ.27,870 కోట్ల ఐపీఓ ఈ ఏడాది అతిపెద్ద పబ్లిక్ ఇష్యూగా నిలిచింది. 2022లో వచ్చిన ఎల్ఐసీ ఐపీఓను (రూ.20,557 కోట్లు) దాటేసి అతిపెద్ద ఐపీఓ రికార్డును నెలకొల్పింది. వచ్చే ఏడాది ఈ రికార్డ్ అధిగమించే అవకాశం ఉందని మార్కెట్ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.2025లో పేరు మోసిన కంపెనీలు ఐపీఓకు రానున్నాయి. అందులో దక్షిణ కొరియా కు చెందిన ఎల్‌జీ ఎలక్ట్రానిక్స్ ఇండియా విభాగం ఒకటి. 15 బిలియన్ డాలర్ల మార్కెట్ విలువతో ఐపీఓకు రానున్నట్లు సమాచా రం.వాల్ మార్ట్‌కు చెందిన ఇ-కామర్స్ దిగ్గజం ఫ్లిప్‌కార్ట్ సైతం వచ్చే ఏడాది ఐపీఓకు వచ్చే అవకాశం ఉంది.

ఇందులో భాగంగా తన హోల్డింగ్ కంపెనీని సింగపూర్ నుంచి భారత్‌కు తరలించేందుకు సన్నాహాలు మొదలుపెట్టింది. మణప్పురం ఫైనాన్స్, ముత్తూట్ ఫైనాన్స్, బ్రిగేడ్ ఎంటర్‌ప్రైజెస్, కెనరా బ్యాంక్, గ్రీవ్స్ కాటన్‌కు చెందిన అనుబంధ సంస్థలు కూడా 2025లో ఐపీఓకు రానున్నాయి.

# అదానీ నుంచి రూ.450 కోట్ల ఆర్డర్.. దూసుకెళ్లిన స్టాక్.. లక్ష పెడితే రూ.2.27 లక్షలు!

మిడ్ క్యాప్ కేటగిరి డిఫెన్స్ సెక్టార్ కంపెనీ కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ కీలక ప్రకటన చేసింది. తమకు కొత్త ఆర్డర్ లభించినట్లు ప్రకటించిన క్రమంలో ఈ షేరు ధర శుక్రవారంతో ముగిసిన స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్‌లో 5 శాతం పెరిగి అప్పర్ సర్క్యూట్ కొట్టింది. దేశంలోని అతిపెద్ద వ్యాపార సంస్థల్లో ఒకటైన అదానీ గ్రూప్ నుంచి భారీ ఆర్డర్ వచ్చినట్లు కంపెనీ ప్రకటించింది. ఈ క్రమంలో ఈ షేరు ధరలో భారీ ర్యాలీ కనిపించింది. ఈ స్టాక్ కొనుగోలు చేసేందుకు మదుపరులు ఎగబడ్డారు. మరోవైపు ఈ షేరు గత ఏడాదిలో 127 శాతం లాభాన్ని అందించి మల్టీబ్యాగర్ స్టాక్ గా నిలిచింది.కొచ్చిన్ షిప్ యార్డ్ కేంద్ర ప్రభుత్వ యాజమాన్యంలోని పబ్లిక్ సెక్టార్ అండర్ టేకింగ్ (పీఎస్యూ) కంపెనీ.అదానీ పోర్ట్స్ అండ్ సెజ్ అనుబంధ సంస్థ ఓషన్ స్పార్కిల్ లిమిటెడ్ నుంచి ఎనిమిది 70 బొల్లార్డ్ పుల్ ఏఎస్డీ టగ్‌లు



అందించేందుకు కొచ్చిన్ షిప్ యార్డ్ అనుబంధ సంస్థ ఉడిపి కొచ్చిన్ షిప్ యార్డ్‌తో ఒప్పందం కుదుర్చుకున్నట్లు ప్రకటించింది. ఈ ప్రాజెక్ట్ విలువ రూ.450 కోట్లుగా ఉంటుందని తెలిపింది. ఇప్పటికే మూడు 70%% బొల్లార్డ్ పుల్ ఏఎస్డీ టగ్‌ల ఆర్డర్ ఉడిపి కొచ్చిన్ షిప్ యార్డ్‌కి ఇచ్చింది. ప్రస్తుతం అవి కన్‌స్ట్రక్షన్‌లో ఉన్నాయి. మరోవైపు కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ షేరుకి బై రేటింగ్ ఇచ్చింది ప్రముఖ బ్రోకరేజ్ సంస్థ ఆంటిక్యూ రీసెర్చ్. దీనిలో భాగంగా కొత్త టార్గెట్ రూ. 1627 అందిస్తున్నట్లు బ్రోకరేజ్ సూచించింది.

స్టాక్ మార్కెట్ చివరి ట్రేడింగ్ సెషన్ (శుక్రవారం) రోజున కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ షేరు 5 శాతానికిపైగా లాభపడి అప్పర్ సర్క్యూట్ రూ. 1539.05 తాకింది. ఈ షేరు 52 వారాల గరిష్ఠ ధర రూ. 2979.45 వద్ద ఉండగా.. 52 వారాల కనిష్ఠ ధర రూ. 611.28 వద్ద ఉంది. గత వారంలో ఈ షేరు 2 శాతం నష్టపోగా.. గత నెల రోజుల్లో ఈ షేరు 2 శాతం పడిపోయింది. గత ఆరు నెలల్లో 32 శాతం నష్టపోయింది. ఇక గత ఏడాది కాలంలో 127 శాతం లాభపడింది. ఏడాది క్రితం ఇందులో రూ.1 లక్ష

పెట్టి షేర్లు కొనుగోలు చేసిన వారికి రూ.2.27 లక్షలు అందించింది.

గత ఐదేళ్లలో 673 శాతం లాభాన్ని అందించింది. లక్ష పెట్టిన వారికి

రూ.7.73 లక్షలు అందించింది. ప్రస్తుతం ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 40,490 కోట్లుగా ఉంది.దేశంలో నౌకలు తయారు చేసే అతిపెద్ద కంపెనీగా కొచ్చిన్ షిప్ యార్డ్ లిమిటెడ్ ఉంది. ఈ కంపెనీ ఇండియన్ నేవీ కోసం యుద్ధ నౌకలను తయారు చేస్తుంటుంది. డబుల్ హల్డ్ ఆయిల్ ట్యాంకర్స్ తయారు చేస్తోంది. ఈ కంపెనీని ఏప్రిల్ 29, 1972 సంవత్సరంలో ప్రారంభించారు.

# గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యం.??

హైదరాబాద్: కాంగ్రెస్ ప్రభుత్వానికి గురుకులాలంటే ఎందుకింత నిర్లక్ష్యమో అర్థం కావడం లేదని, బీఆర్ఎస్ పాలనలో గురుకులు ఒక వెలుగు వెలిగితే ఇప్పుడు అంధకారంలో మగ్గుతున్నాయని మాజీ మంత్రి కేటీఆర్ విమర్శించారు. పదేండ్లలో ఎవరెస్ట్ శిఖరమంత ఎత్తు ఎదిగిన గురుకులాల గౌరవం.. ఏడాదిలో ఎందుకు పడిపోయిందని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ప్రశ్నించారు. గురుకులాలను ఉద్దేశపూర్వకంగా పక్కనపెట్టే ప్రయత్నం చేస్తున్నారా అని మండిపడ్డారు. ఇది కక్ష, శిక్ష్యా లేక నిర్లక్ష్యమా అని ఎక్స్ వేదికగా కాంగ్రెస్ సర్కార్‌ను నిలదీశారు. మండలానికి ఒక్క గురుకుల పాఠశాలకు మాత్రమే పరిమితం చేసే కుట్ర దాగి ఉందా అని సందేహం వ్యక్తం చేశారు. అందుకే ఉద్దేశపూర్వకంగా విద్యార్థుల్లో, విద్యార్థుల తల్లిదండ్రులలో అభద్రతా భావం పెంచుతున్నారా అన్నారు. ఏడాదిలో 50 మందికి పైగా విద్యార్థులు మరణించినా ప్రభుత్వం ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని దుయ్యబట్టారు. ప్రతిష్ఠాత్మకంగా సీఎం నుంచి మంత్రుల వరకు కామన్ డైట్ అంటూ అట్టహాసంగా ప్రారంభించింది ఆరంభ శూరత్వమేనా అంటూ విమర్శించారు. కేసీఆర్ పాలనలో దేశానికి ఆదర్శం, నేడు అంతులేని నిర్లక్ష్యమంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు గురుకులాల నుండి పారిపోయే పరిస్థితికి కారణమెవ్వరని ప్రశ్నించారు.



# అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు

### సీఎం యోగి ఆదిత్యనాథ్ నివాసం కింద శివలింగం : అఖిలేఖ్ యాదవ్

లక్నో: ఉత్తరప్రదేశ్ మాజీ సీఎం, సమాజ్‌వాదీ పార్టీ (ఎస్పీ) అధ్యక్షుడు అఖిలేష్ యాదవ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం యోగి ఆదిత్యనాథ్ అధికార నివాసం కింద శివలింగం ఉందని అన్నారు. ఈ నేపథ్యంలో అక్కడ కూడా తవ్వకాలు జరుపాలని ఆయన డిమాండ్ చేశారు. కొన్ని రోజుల కిందట సంభాల్‌లో మొఘల్ కాలం నాటి మసీదు సర్వే నేపథ్యంలో అల్లర్లు జరిగాయి. ఈ ఘర్షణలో పలువురు మరణించగా పదుల సంఖ్యలో గాయపడ్డారు. ఈ సంఘటన తర్వాత సంభాల్‌లో పలు చోట్ల తవ్వకాలతోపాటు ఇళ్ల కూల్చివేతలు కొనసాగుతున్నాయి. కాగా, అఖిలేష్ యాదవ్ సోమవారం దీని గురించి



మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలోని బీజేపీ ప్రభుత్వం తన వైఫల్యాలు కప్పిపుచ్చడానికి, ప్రజా సమస్యల నుంచి దృష్టిని మరల్చడానికి పలు ప్రాంతాల్లో తవ్వకాలు జరుపుతోందని ఆయన విమర్శించారు. అమాయకుల ఇళ్లను బుల్డోజర్లతో అక్రమంగా కూల్చివేస్తున్నారని ఆరోపించారు. 'సీఎం అధికార నివాసం కింద కూడా శివుడి రూపాన్ని సూచించే స్థూపాకార శివలింగం ఉందని మేం భావిస్తున్నాం. అక్కడ కూడా తవ్వకాలు జరుపాలి' అని అన్నారు. మరోవైపు అఖిలేష్ యాదవ్ వ్యాఖ్యలను బీజేపీ ఖండించింది. ఓటు బ్యాంకు రాజకీయాల కోసం శివలింగం గురించి ఇలా మాట్లాడటం సిగ్గుచేటని బీజేపీ అధికార ప్రతినిధి షెహజాద్ పూనావాలా విమర్శించారు.

# మన్మోహన్‌సింగ్ అస్తికలను

# యమూనా నదిలో కలిపిన కుటుంబ సభ్యులు

ఢిల్లీ: మాజీ ప్రధానమంత్రి, ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ మరణించిన విషయం తెలిసిందే. ఈనెల 26న ఢిల్లీలోని ఎయిమ్స్‌లో తుదిశ్వాస విడిచారు. ఢిల్లీలోని నిగమ్‌బోధ్ ఘాట్‌లో శనివారం ఆయన



అంత్యక్రియలు జరిగాయి. కేంద్రం అధికార లాంఛనాలతో ఆయనకు తుది వీడ్కోలు పలికింది. మన్మోహన్ పెద్ద కూతురు ఉపిందర్ సింగ్ తన తండ్రికి అంతిమ సంస్కారాలు నిర్వహించారు. ఈ నేపథ్యంలో తాజాగా మన్మోహన్ అస్తికలను కుటుంబ సభ్యులు యమునా నదిలో కలిపారు. మజ్ను కా తిలా గురుద్వారా సమీపంలోని అష్ట్ ఘాట్ వద్ద సిక్కు సంప్రదాయాలను అనుసరించి ఆదివారం ఆయన అస్తికలను నదిలో నిమజ్జనం చేశారు. మన్మోహన్ సింగ్ సతీమణి, ముగ్గురు కుమార్తెలు, ఇతర కుటుంబ సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మన్మోహన్ సింగ్‌కు ఢిల్లీలో స్మారకాన్ని నిర్మించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఇందుకు అనువైన స్థలాన్ని త్వరలోనే నిర్ణయిస్తామని పేర్కొన్నది. కాగా, స్మారక నిర్మాణం జరగనున్న స్థలంలోనే అంత్యక్రియలు జరపాలని అంతకుముందు కాంగ్రెస్ పార్టీ డిమాండ్ చేసింది. మన్మోహన్ అంత్యక్రియలు, స్మారకానికి స్థలాన్ని నిర్ణయించకుండా బీజేపీ ప్రభుత్వం ఉద్దేశపూర్వకంగానే దేశ తొలి సిక్కు ప్రధానమంత్రిని అవమానిస్తున్నదని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది.

### ప్రజలను ఆకట్టుకునేందుకు

# కేజ్రీవాల్ విశ్వ ప్రయత్నాలు

## అర్చకులకు రూ. 18 వేల వేతనం ఇస్తామని ప్రకటన

ఢిల్లీ: ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికలు సమీపిస్తున్నాయి. వచ్చే ఏడాది ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ కసరత్తు చేస్తోంది. ఈ నేపథ్యంలో ఎన్నికలు సమీపిస్తుండటంతో అధికార ఆమ్ ఆద్మీ పార్టీ ప్రజలను ఆకట్టుకునేందుకు కీలక హామీలు ఇస్తోంది. ఈ నేపథ్యంలో ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ సోమవారం కీలక ప్రకటన చేశారు.



ఆలయాలు, గురుద్వారాల్లో పనిచేసే పూజారులు, గ్రంథీలకు కేజ్రీ వరాల జల్లు కురిపించారు. తాము అధికారంలోకి వస్తే.. వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందజేస్తామని ప్రకటించారు. సోమవారం కేజ్రీవాల్ విలేకరులతో మాట్లాడుతూ.. 'పురోహితులు, గ్రంథీలు మన ఆచారాలను భవిష్యత్తు తరాలకు అందజేయడంలో కీలక పాత్ర పోషిస్తున్నారు. సమాజానికి వారు నిస్వార్థంగా సేవ చేస్తున్నారు. దురదృష్టవశాత్తు వారి ఆర్థిక శ్రేయస్సును ఎవరూ పట్టించుకోవడం లేదు. మేం అధికారంలోకి వస్తే వారికి నెలకు రూ.18 వేలు గౌరవ వేతనం అందిస్తాం' అని కేజ్రీవాల్ అన్నారు. ఈ పథకానికి సంబంధించిన రిజిస్ట్రేషన్ రేపటి నుంచే ప్రారంభం అవుతుందని కేజ్రీ వెల్లడించారు. హనుమాన్ ఆలయంలో తానే స్వయంగా ఈ ప్రక్రియను ప్రారంభిస్తానని తెలిపారు. ఈ ప్రక్రియకు

అడ్డుపడొద్దని ఈ సందర్భంగా బీజేపీని కేజ్రీ అభ్యర్థించారు. 'రిజిస్ట్రేషన్ ప్రక్రియలో అడ్డంకులు సృష్టించవద్దని నేను బీజేపీని అభ్యర్థిస్తున్నాను. దీన్ని అడ్డుకోవడం పాపం చేసినట్లే అవుతుంది' అని వ్యాఖ్యానించారు.

# కరీంనగర్‌లో నిషేధాజ్ఞలు

**డిసెంబర్ 31న తీగల వంతెన, లోయర్ మానేరు డ్యాంపైకి వెళ్లరాదు**

**కరీంనగర్ పోలీసు కమిషనర్ అభిషేక్ మహంతి**



**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి) :**

కరీంనగర్ కమీషనరేటులో డిసెంబర్ 31న నూతన సంవత్సర కోసం జరుపుకునే వేడుకల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కరీంనగర్ పోలీసులు పకడ్బందీ చర్యలు చేపట్టారు. దానిలో భాగంగా 31వ తేదీ మంగళవారం సాయంత్రం 6 గంటల నుండి జనవరి 01వ తేదీ బుధవారం ఉదయం 5గంటల వరకు కరీంనగర్ పట్టణ శివారులోని తీగల వంతెన , లోయర్ మానేరు డాం కట్టపైకి వెళ్ళుటకు అనుమతించబోమని, అక్కడ వేడుకల నిర్వహించుట నిషేదించడమైనదని కరీంనగర్ పోలీస్ కమీషనర్ అభిషేక్ మొహంతి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనదారులు ఈ విషయాన్నీ గమనించి ఇతర మార్గాల్లో వెళ్లాలన్నారు. అంతేకాకుండా రోడ్లమీద కూడా ఎటువంటి వేడుకలు నిర్వహించుటకుగాని, డీజే లను వినియోగించడం నిషేదాజ్ఞలు ఉన్నాయన్నారు. బైక్ సైలెన్సర్లను మార్చి శబ్దకాలుష్యం చేస్తూ రోడ్లపై తిరగడం, ట్రిపుల్ రైడింగ్ చేస్తూ పట్టుబడిన వారిపై చట్ట ప్రకారం కేసులు నమోదు చేస్తూ, కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. మద్యం సేవించి వాహనము నడుపుతూ పట్టుబడినా, ఎవరైనా ముందస్తు అనుమతులు లేకుండా జనసముహముగా ఏర్పడి కార్యక్రమాలు నిర్వహించినా, ప్రైవేట్ పార్టీలు నిర్వహించినా లేదా చట్ట వ్యతిరేక, అసాంఘీక కార్యకలాపాలు లేదా ప్రజాశాంతికి భంగం కలిగించే చర్యలకు పాల్పడిన వారిపై చట్ట ప్రకారం చాలా కఠినంగా వ్యవహరించడంతోపాటు నూతన చట్టాలకనుగుణంగా పలుసెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. పై విషయాన్ని దృష్టిలో ఉంచుకొని కరీంనగర్ కమీషనరేట్ పరిధిలోని ప్రజలు ప్రశాంత వాతావరణంలో చట్ట పరిధిలో నూతన సంవత్సర వేడుకలు నిర్వహించుకోవాలని సూచించారు.

# నాగిరెడ్డిపేటకు ట్రాఫిక్ తిప్పలు





**నాగిరెడ్డిపేట, డిసెంబర్ 30 (జనంసాక్షి)**

మండల కేంద్రంలో జరుగుతున్న నేషనల్ హైవే రోడ్డు పనులతో సోమవారం తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలిగింది.ప్రతి సోమవారం మండల కేంద్రంలో వారాంతపు సంత ఉండడంతో మండల కేంద్రం చుట్టూ ఉన్న గ్రామాలు చినూర్,వాడి, మాల్తుమ్మెద ,పోచారం,గోలింగాల,వదల్పర్తి, లింగంపల్లి,తాండూర్ గ్రామాల ప్రజలు పెద్ద ఎత్తున సోమవారం మండల కేంద్రంలో జరిగే మార్కెట్ సంతకు వస్తుంటారు. నేషనల్ హైవే రోడ్డు పనులు కొనసాగుతున్నందున రోడ్డుకు ప్రజలు ఇరువైపులా వాహనాలు నిలపడంతో ప్రజలు రాకపోకలకు తీవ్ర ఇబ్బందులు ఎదురయ్యాయి. నేషనల్ హైవే రోడ్డు కాంట్రాక్టర్ మండల కేంద్రంలో రోడ్డు వెడల్పు పనులు చేస్తూ ఎలాంటి సూచిక బోర్డులు ఏర్పాటు చేయకపోవడంతో వాహనదారులు ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ప్రజలు ఆరోపిస్తున్నారు.నేషనల్ హైవే రోడ్డు పనులను నత్త నడకన కొనసాగిస్తున్నారని,పనులు చేపట్టడంలో జాప్యం జరగడంతో ప్రజలకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నేషనల్ హైవే రోడ్డు వెడల్పు పనులను త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# స్టేషన్‌కు వచ్చే బాధితులకు నమ్మకం, భరోసా కల్పించాలి

**రామగుండం పోలీస్ కమీషనర్ ఎం. శ్రీనివాస్ ఐపిఎస్**

**మంథని, (జనంసాక్షి)**



వార్షిక తనిఖీల్లో భాగంగా మంథని పోలీస్ స్టేషన్ ను రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్ ఐపిఎస్., ఐజి సోమవారం తనిఖీ చేశారు. ఈ తనిఖీల్లో భాగంగా మంథని పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్‌కు పోలీస్ అధికారులు మొక్కను అందజేసి స్వాగతం పలకగా, సాయుధ పోలీసులు గౌరవ వందనం చేశారు. అనంతరం ముందుగా పోలీస్ కమిషనర్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి పోలీస్ స్టేషన్ లోపల రైటర్ రూమ్, లాక్ అప్ రూమ్ పరిశీలించారు. అనంతరం పోలీస్ కమిషనర్ స్టేషన్ రిసెప్షన్ సిబ్బంది పనితీరును, రికార్డ్స్ పరిశీలించడంతో పాటు వచ్చిన ఫిర్యాదులపై ఎలాంటి చర్యలు తీసుకోవడం జరిగిందని, ఆన్లైన్ చేస్తున్నారా అని పోలీస్ కమిషనర్ గారు సిబ్బంది, అధికారులను అడిగి తెలుసుకున్నారు. అలాగే అండర్ ఇన్వెస్టిగేషన్ లో ఉన్న సిడి ఫైల్స్ ను, పెండింగ్ ట్రాయల్లో ఉన్న సిడి ఫైళ్లను, గ్రేవ్ కేసెస్ లలో ఉన్న సిడి ఫైళ్లను పరిశీలించారు. నిందితుల అరెస్ట్, రౌడీ షీటర్ల వివరాలు, కోర్ట్ లో పెండింగ్ లో వున్న కేసులు, వాటికి సంబందించిన దర్యాప్తు వివరాలను, రోడ్డు ప్రమాదాల నివారణకు, నేరాల నియంత్రణకు తీసుకుంటున్న చర్యలు సమస్యత్మక గ్రామాల వివరాలు, ట్రబుల్ మాంగర్స్, రౌడీ షీటర్స్ వివరాలు పోలీస్ కమిషనర్ గారు సబ్ ఇన్స్పెక్టరు ను అడిగి తెలుసుకున్నారు. అలాగే స్టేషన్ లో నిర్వహిస్తున్న పలురకాల రికార్డులను పోలీస్ కమిషనర్ పరిశించారు.పోలీస్ స్టేషన్ లో పని చేస్తూన్న సిబ్బంది తో మాట్లాడి ఎవరికైనా ఏదైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తెలుసుకోవడం జరిగింది ఏదైనా సమస్యలు ఉంటే అధికారుల దృష్టి కి తీసుకురావాలి అని వ్యక్తిగత, ఇతర సమస్యలతో ఒత్తిడికి లోనై అవాంచనియా ఘటనలకు పాల్పడం చేస్తున్నారు అన్నారు. అధికారుల, సిబ్బంది యొక్క బాగోగులు, సంక్షేమం ఉన్నత అధికారులుగా బాధ్యత అని కావున ఏదైనా సమస్య ఉంటే అధికారులకు తెలపాలిని సూచించారు. ఈ తనిఖిల్లో పెద్దపల్లి డీసీపీ చేతన ఐపిఎస్, గోదావరిఖని ఎసిపి మడత రమేష్, మంథని సీఐ బి. రాజు, మంథని ఎస్ఐ రమేష్ ఉన్నారు.

# సిరిసిల్ల-కరీంనగర్ రోడ్డుపై బైఠాయింపు

**సిరిసిల్ల టౌన్, డిసెంబర్ 30 (జనంసాక్షి) :**



సమగ్ర శిక్ష ఉద్యోగులు సోమవారం సిరిసిల్ల-కరీంనగర్ రోడ్డుపై బైఠాయించి భోజనాలు చేస్తూ నిరసన తెలియజేశారు. ఉద్యోగులు తమ సమస్యలను పరిష్కరించాలంటూ చేస్తున్న దీక్ష సోమవారం 21వ రోజుకు చేరుకోగా వారు వినూత్న రీతిలో నిరసన తెలియజేశారు. దీక్షా శిబిరం వద్ద వంటావార్పు చేసి రోడ్డుపై బైఠాయించి భోజనాలు చేశారు. రెగ్యులర్ ఉపాధ్యాయులు తమ విధులను వదిలి, సమగ్ర శిక్షకు సంబంధించిన ఉద్యోగుల విధులను చేపట్టి మా పొట్టలు కొట్టరాదని వారు నినాదాలు చేశారు.
శ్రమ దోపిడీని అరికట్టి, ప్రభుత్వం సమాన పనికి సమాన వేతనం ఉండే విధంగా చూడాలన్నారు. దీక్ష శిబిరాన్ని సోమవారం రిటైర్డ్ ఆర్జేడీ శ్రీమతి సుహాసిని, ఇల్లంతకుంట పిఆర్టియు మండల బాధ్యులు సందీప్ రెడ్డి, చందు, జాతీయ మానవ హక్కుల మండలి జిల్లా అధ్యక్షులు నవీన్ కుమార్, ప్రభాకర్ తదితరులు సందర్శించి సంఘీభావాన్ని తెలిపారు. ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష అన్ని భాగాలకు చెందిన ఉద్యోగులు పాల్గొన్నారు.

# కోటార్మూర్ చెరువు ఎఫ్టిఎల్‌లో ఆక్రమణలు..



**ఆక్రమించిన చెరువు స్థలాలను పరిశీలించిన వివిధ శాఖల అధికారులు.**

**ఆర్మూర్,డిసెంబర్ 30 (జనం సాక్షి):**

ఆర్మూర్ పట్టణంలోని కోటార్మూర్ పెద్ద చెరువు ప్రాంతాన్ని కొందరు వ్యక్తులు మొరంతో భర్తీ చేస్తున్నట్లు వరుస ఫిర్యాదులు జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదులు అందాయి.ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు సోమవారం రెవెన్యూ, నీటిపారుదల, మున్సిపల్ శాఖల అధికారులు సంయుక్తంగా పరిశీలించారు.కోటార్మూర్ పెద్ద చెరువులో ఆక్రమించిన స్థలాలను తహసిల్దార్ గజానన్, నీటిపారుదల శాఖ డి ఈ కృష్ణమూర్తి, మున్సిపల్ కమిషనర్ రాజు పరిశీలించారు. చెరువు ప్రాంతాన్ని పట రూపంలో గుర్తిస్తూ పరిశీలించి ఎఫ్ టి ఎల్ స్థలం కబ్జాకు గురైందని అంచనాకు వచ్చారు. ఎఫ్ టి ఎల్ స్థలంతో పాటు బఫర్ జోన్ ఎంత ఉందని గుర్తిస్తామన్నారు.చెరువు స్థలాన్ని గుర్తించిన తర్వాత చర్యలు చేపడతామని తెలిపారు. వీరి వెంట నీటిపారుదల శాఖ ఏఈ నాగరాజు, మండల రెవెన్యూ ఇన్స్ పెక్టర్ దశరథ్, మండల సర్వేయర్ రత్నం, మున్సిపల్ సానిటరీ ఇన్స్ పెక్టర్ గజానంద్, మూడు శాఖల సిబ్బంది ఉన్నారు.

# అదుపులో శాంతి భద్రతలు

**కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో వార్షిక సమావేశం**

**కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి) :**



కరీంనగర్ పోలీస్ కమిషనరేట్ కేంద్రంలో వార్షిక మీడియా సమావేశాన్ని పోలీస్ కమిషనర్ అభిషేక మహంతి నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, ఈ సంవత్సరంలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని తెలిపారు. 2024 సంవత్సరంలో కమిటీ వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్లకు కలిపి 18,625 ఫిర్యాదులు అందాయని పేర్కొన్నారు. డయల్ 100 ద్వారా 46,191 ఫిర్యాదులు రాగా అట్టి ఫిర్యా దులపై స్పందించామని తెలిపారు. 2025లో విసిబిల్ పోలీసింగ్ పై దృష్టి పెడుతామన్నారు. కమిషనరేట్ వ్యాప్తంగా 2023 సంవత్సరంలో రాబరీ డెకాయిటి కలిపి 08 కేసులు నమోదుకాగా, 2024 లో 05 కేసులు నమోదయ్యాయి. గత సంవత్సరంతో పొలిస్తే రాబరీ డెకాయిటి కేసులు 38% తగ్గినవి.
కమీషనరేట్ వ్యాప్తంగా 2024 సంవత్సరంలో భూతగాదాలకు సంబందించి మరియు నకిలీ పత్రాలు సృష్టించి భూమి కాజేసిన ఘటనల్లో 113 కేసులు నమోదై, 179 మంది అరెస్ట్ చేయబడ్డారు. అందులో 60 కేసులు నకిలి సరిహద్దులు సృష్టించినందుకు నమోదు కాబడినవి. ట్రాఫిక్ నియంత్రణ, రోడ్డు ప్రమాదాల నివారణ, రోడ్డు భద్రతా చర్యల్లో భాగంగా పలు శాఖల (ట్రాఫిక్, మున్సిపల్ ఆర్ అండ్ బి, ఆర్.టి.సి., హెచ్.కె. ఆర్. రోడ్ వేస్, స్మార్ట్ సిటీ) అధికారులతో కమిషనరేట్ కేంద్రంలో 2024 లో 03 సమన్వయ సమావేశాలు నిర్వహించాము. ప్రజలతో మంచి సత్సంబంధాలను కలిగివుండి, భాదితులకు వెంటనే ప్రతిస్పందించే ఖచ్చితమైన పోలీసు సేవలు కరీంనగర్ కమీషనరేట్ ప్రజలకు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో డీసీపీ లు, ఎసిపి లు, సీఐ లు, ఎస్.ఐ లు, పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ ప్రాంతంలోని గౌడ సొసైటీలను పునరుద్ధరించాలి

**ములుగు ప్రతినిధి, డిసెంబర్ 30(జనంసాక్షి)**



: ఏజెన్సీ ప్రాంతంలోని గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తులకు ఎస్టి సర్టిఫికెట్ ఇవ్వాలని ములుగు జాయింట్ కలెక్టర్ మహేందర్ జి కి తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్ గౌడ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ ఆధ్వర్యంలో వినతిపత్రం ఇవ్వడం జరిగింది. అనంతరం తెలంగాణ గౌడ సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు తోటకూరి శ్రీకాంత్ గౌడ్, గౌడ జేఏసీ ములుగు జిల్లా అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ మాట్లాడుతూ 1950 రాజ్యాంగం ఆర్డర్ ప్రకారం ఆర్టికల్ 342 ప్రకారం జీవో నెంబర్ 2 2014 జీవో 5 2015 విభజన చట్ట ప్రకారం ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గౌడ కులస్తులను ఎస్టీలుగా గుర్తించినారు. కొన్ని ప్రాంతాలలో ఎస్టీ సర్టిఫికెట్స్ ఇచ్చినారు. ఏజెన్సీ ప్రాంతాలలో గౌడ కులస్తులు తాటి చెట్టు పై నుండి పడి మరణిస్తే ఎక్స్గ్రేషియా రావడం లేదు. ప్రతిపక్షంలో కాంగ్రెస్ పార్టీ ఉన్నప్పుడు రేవంత్ రెడ్డి నిండు అసెంబ్లీ సమావేశాల్లో ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గౌడ కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్స్ ఇవ్వాలని గతంలో రేవంత్ రెడ్డి శాసనసభలో డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాలలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని కూడా గత శాసనసభలో డిమాండ్ చేశారు. కావున కాంగ్రెస్ పార్టీ అధికారం ఉన్నందున ఏజెన్సీ ప్రాంతంలో గౌడ సొసైటీలను పునరుద్ధరించాలని ఏజెన్సీ ప్రాంతంలో నివసిస్తున్న గౌడ కులస్తులకు ఎస్టీ సర్టిఫికెట్స్ ఇవ్వాలని కోరారు. భద్రాచలం, పినపాక, ములుగు, ఇల్లందు, మహబూబాద్, ఖమ్మం, అదిలాబాద్ తదితర ఏజెన్సీ ప్రాంతాల లో గౌడ సొసైటీలు పునరుద్ధరించాలని మరియు ఏజెన్సీ ప్రాంతాలలో నివసిస్తున్న గౌడ కులస్తులకు ఎస్టి సర్టిఫికెట్స్ ఇవ్వాలని కోరారు. . ఈ కార్యక్రమంలో శ్రీపతి రాజు గౌడ్, ఓ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ విద్యను బలోపేతం చేయాలి

**నూగూర్ వెంకటాపురం, డిసెంబర్ 30(జనంసాక్షి) :**



ఏటూరునాగారం ఐటీడీ ఏ అధికారులు ఏజెన్సీ విద్యను నాశనం చేస్తున్నారని ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆగ్రహం వ్యక్తం చేసింది. సోమవారం వెంకటాపురం మండల కేంద్రంలోని అటవీ శాఖా విశ్రాంతి భవనం లో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఆదివాసీ సంఘాల నాయకులు అయిన ఉయిక శంకర్, పూనెం సాయి, కొర్స నర్సింహా మూర్తి పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏటూరునాగారం గిరిజన సంక్షేమ శాఖా గిరిజన విద్యను భ్రష్టు పట్టిస్తోందని అన్నారు. గిరిజన ప్రాథమిక పాఠశాలలు ఉపాధ్యాయులు లేక ఒక్కోటి మూత పడుతు న్నాయన్నారు. ఏజెన్సీ విద్య కుంట పడడానికి ప్రాజెక్ట్ అధికారి చేతగాని తనమే అన్నారు. ఏజెన్సీ విద్య బలోపేతం కొరకు ఆదివాసీ సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఏటూరునాగారం ఐటీడీఏను వేలమంది తో ముట్టడిస్తామని హెచ్చరించారు.

# సింగరేణి ప్రభావి గ్రామాలకు పెద్దపీట

**మంథని, (జనంసాక్షి)**



సింగరేణి సంస్థ ప్రభావిత గ్రామాలకు పెద్దపీట వేస్తుందని గ్రామాల్లో మెడికల్ క్యాంపులు రోడ్లు వీధిదీపాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని సింగరేణి అధికారులు తెలిపారు. ఆర్జీ-2 ఏరియా వకిల్ పల్లి గనికి సంబంధించి జరిగిన ప్రజా అభిప్రాయ సేకరణలో వచ్చిన అభిప్రాయాలను పరిగణలోకి తీసుకోని రేమేడియేషన్ మేషర్స్ క్రింద వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడంలో బాగంగా సోమవారం కమాన్ పూర్ మండలం పెంచికల్ పెట్ గ్రామములో ఆర్జీ-2 ఏరియా సింగరేణి యాజమాన్యం ఆద్వర్యంలో ఉచిత వైద్య శిభిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఎస్ఓ టు జీఎం ఏం.రాముడు ముఖ్య అతిధిగా హాజరై వైద్య శిభిరాన్ని ప్రారంభించారు. సింగరేణి సంస్థ ఉత్పత్తి ఉత్పాదకత కాకుండా పరిసర ప్రభావిత గ్రామాల మౌలిక వసతుల కోసం సింగరేణి సంస్థ ఎప్పుడు సామాజిక భాద్యతగా ముందుంతుందని, అందులో బాగంగానే ఉచిత వైద్య శిభిరాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని ఎస్ఓ టు జీఎంఏం.రాముడు అన్నారు. పెంచికల్ పెట్ గ్రామ ప్రజలు ఈ ఉచిత వైద్య శిభిరాన్ని వినియోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రెటరీ జిగురు రవీందర్, కొండ వెంకటేష్ పెంచికల్ పెట్ గ్రామ సర్పంచ్,డిజిఎం పర్సనల్ %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, మెడికల్ సూపరింటెండెంట్ డా.. మహిపాల్, పర్యావరణ అధికారి వేణు మరియు ప్యారా మెడికల్ సిబ్బంది, పెంచికల్ పెట్ గ్రామప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# క్రైం రేటు స్వల్పంగా పెరిగినా.. అదుపులో శాంతి భద్రతలు

**జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే వార్షిక క్రైం రిపోర్టు పై ప్రెస్ మీట్**



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):**

గత సంవత్సరంతో పోల్చి చూసుకుంటే జిల్లాలో క్రైం రేటు స్వల్పంగా పెరిగిందని, నేరస్తులకు నేరానికి తగ్గ శిక్షలు విధించడంలో పూర్తిగా సఫలీకృతం అయ్యామని, జిల్లాలో శాంతి భద్రతలు అదుపులో ఉన్నాయని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే అన్నారు. సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో 2024 సంవత్సరానికి సంబంధించిన వార్షిక క్రైం రిపోర్టు పై నిర్వహించిన ప్రెస్ మీట్ లో ఎస్పి మాట్లాడారు. 2024 సంవత్సరం లో జరిగిన నేరాలు, నిందితులకు పడిన శిక్షలు, ఎన్ఫోర్స్మెంట్ వర్క్, నేరాల నియంత్రణకు తీసుకొన్న ప్రత్యేక చర్యలు తదితర అంశాలపై మీడియా సమావేశంలో ఆయన వివరించారు. సమాజంలో శాంతిని నెలకొల్పడంలో, ప్రజల ధన, మాన, ప్రాణాలకు రక్షణ కల్పించడంలో పోలీస్ శాఖ కీలక పాత్ర పోషిస్తుందని అన్నారు. నేరాలను నివారించడంలో అప్రమత్తంగా వ్యవహరిస్తూ, పౌరుల భద్రత, శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్నామని పేర్కొన్నారు. గత సంవత్సరం డిసెంబర్ లో జరిగిన అసెంబ్లీ ఎన్నికలతో పాటు, 2024 సంవత్సరంలో జిల్లాలో శాంతి భద్రతలకు విఘాతం కలగకుండా, మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో కూడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా కట్టుదిట్టంగా వ్యవహరిస్తూ పార్లమెంటు ఎన్నికలు, వీవీఐపీ, ఇతర విఐపి ల పర్యటనలు, వివిధ పండుగల సమయంలో కట్టుదిట్టమయిన చర్యలు తీసుకున్నట్టు తెలిపారు. గత సంవత్సరంలో జిల్లా పరిధిలో 3062 కేసులు నమోదవ్వగా, ఈ సంవత్సరం డిసెంబర్ 27 వరకు 3306 కేసులు నమోదు అయ్యాయని వివరించారు. వివిధ రకాల నివారణా చర్యలు చేపట్టి రోడ్డు ప్రమాదాలను నివారించగలిగామని, ముమ్మరంగా డ్రంకన్ డ్రైవ్ తనిఖీలు చేపట్టి, డ్రంకన్ డ్రైవ్ లను గణనీయంగా తగ్గించామని, నేరాలకు పాల్పడకుండా నియంత్రిస్తూ, ప్రజలకు భరోసా కల్పించామని, సైబర్ నేరాల పట్ల ప్రజలకు, విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించామని, భరోసా సెంటర్ల ఏర్పాటు, ర్యాగింగ్, ఈవ్ టీజింగ్ లపై పాఠశాల, కళాశాలల, మెడికల్ కళాశాల విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పిస్తూ, భరోసాను నింపామని తెలిపారు. గ్రామాల్లో, పట్టణాల్లో దొంగతనాల నివారణ కోసం సీసీ కెమెరాల ఆవస్యకతను వివరించామని, డ్రగ్స్, గంజాయిపై పటిష్ట నిఘా ఏర్పాటు చేశామని ఎస్పీ చెప్పారు. ఈ కార్యక్రమంలో భూపాలపల్లి అదనపు ఎస్పీ బోనాల కిషన్, భూపాలపల్లి డీఎస్పీ ఏ. సంపత్ రావు, డీఎస్పీ నారాయణ నాయక్, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ రమేష్ పాల్గొన్నారు.

## అన్ని రంగాల అభివృద్ధిలో మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర

**-మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**మంథని, (జనంసాక్షి )**



దేశం లోని అన్ని రంగాల అభివృద్ధిలో మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ చెరగని ముద్ర వేసుకున్నారని ఐటీ, పరిశ్రమలు శాఖ మంత్రి దుదిల్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మరణం పట్ల ప్రత్యేక అసెంబ్లీ సమావేశాన్ని నిర్వహించి సభ్యులందరూ సంతాపం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ.. ఆర్థిక సంస్కరణలను తీసుకువచ్చి భారత దేశ ఆర్థిక వ్యవస్థను గాడిలో పెట్టిన ఘనత మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ కె దక్కుతుందన్నారు. మన్మోహన్ సింగ్ లాంటి ఆర్థిక నిపుణుడు మరొకరు ప్రస్తుత కాలంలో ఎవరు లేరనడంలో అతిశక్తి లేదన్నారు. ఆయన మృతి దేశానికి తీరని లోటు అని అన్నారు.

## పెంచిన హమాలి కార్మికుల రేట్లు వెంటనే అమలు చేయాలి

**లేనిపక్షంలో జనవరి 1 వ తేదీ నుంచి సమ్మె**

**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో డిసెంబర్ 30 (జనం సాక్షి) :**



కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లాలో పనిచేస్తున్న హమాలి కార్మికుల కు పెంచిన వేతన రేట్లను వెంటనే అమలు చేయాలని జిల్లా ప్రధాన కార్యదర్శి భోగే ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ డేవిడ్ కు వారు వినతిపత్రం అందజేశారు. తేదీ: 01-01-2024 ప్రకారం ప్రభుత్వం పెంచిన హమాలి కార్మికుల రేట్లను పెంచుతూ ఉత్తర్వులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. హమాలి కార్మికులకు ఈఎస్ఐ , పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, క్వింటాలకు రూ. 26 నుంచి 35 కు పెంచాలని కోరారు. హమాలి కార్మికులను నాలుగో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలని కోరారు. హమాలి కార్మికుల యూనిఫా%శీ% ల స్టిచ్చింగ్ చార్జీలు రు. 1300 ల నుండి రెండు వేలకు పెంచాలని కోరారు. గోదాముల్లో కార్మికుల అవసరమును వట్టి కార్మికులను నియమించుకునే అధికారం కల్పించాలని అన్నారు. అడిషనల్ కలెక్టర్కు వినతిపత్రం సమర్పించిన వారిలో జిల్లా కార్యదర్శి బొట్టుపల్లి సుధాకర్, ఉపాధ్యక్షులు కుమార్, సభ్యులు రాజు, రాజన్న, దొందు రావు తదితరలు పాల్గొన్నారు.

## అక్రమ మట్టి దందాలను ఆపాలి

**పర్యావరణాన్ని కాపాడాలని వినతి**

**బెల్లంపల్లి, డిసెంబర్ 30 (జనంసాక్షి)**



బెల్లంపల్లి పట్టణంలో అక్రమ మట్టి దందాను ఆపి పర్యావరణాన్ని కాపాడాలని కోరుతూ సోమవారం బెల్లంపల్లి తహసీల్దార్ జ్యోత్స్నకు ప్రజావాణి కార్యక్రమంలో ఎంసీపీఐయూ నాయకులు వినతిపత్రాన్ని అందజేశారు. ఈసందర్భంగా ఎంసిపిఐయూ జిల్లా కార్యదర్శి సబ్బని రాజేంద్ర ప్రసాద్, సహాయ కార్యదర్శి పసులేటి వెంకటేష్ మాట్లాడుతూ బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల దగ్గర్లో, ఫుడ్ ప్రాసెస్సింగ్ యూనిట్ కు సంబందించిన భూముల్లో నుండి ట్రాక్టర్లతోటి అక్రమంగా మట్టి తరలిస్తూ చదునుగా ఉన్న భూమిని గుంటలు చేస్తూ లక్షలాది రూపాయల మట్టి దందా ట్రాక్టర్ యజమానులు చేస్తున్నా రన్నారు. బెల్లంపల్లి పాలిటెక్నిక్ కళాశాల దగ్గర్లో, ఫుడ్ ప్రాసిసింగ్ యూనిట్ కి సంబందించిన భూమిలో నుండి కొన్ని నెలల నుండి ట్రాక్టర్ యజమానులు అక్రమంగా మట్టిదందా చేస్తున్నారని, ప్రభుత్వం అనుమతి ఇచ్చినట్టు విచ్చలవిడిగా ఈ మట్టిదందా పట్టపగలు చేస్తున్నారన్నారు. ఉదయం 6 గంటల నుండి రాత్రి 8 గంటలవరకు అక్రమ మట్టి దందా కొనసాగిస్తూ లక్షలాది రూపాయలను దండుకుంటున్నారని ఆరోపించారు. ఇంత పెద్ద ఎత్తున అక్రమంగా మట్టి దందా రోజుకు 20 నుండి 30 ట్రాక్టర్లతో మట్టిని తరలిస్తున్న కూడా సంబంధిత అధికారులు ఎవరు కూడా ఇటువైపు కన్నెత్తి చూడడం లేదని అన్నారు. అక్రమ మట్టి దందాను ఆపడం లేదని, ఈ అక్రమ మట్టి దందా వల్ల పర్యావరణం దెబ్బతింటుందని, ఇండ్ల ముందు నుండి ఈ మట్టి ట్రాక్టర్లు పోవడం వల్ల ఈ మట్టి గాలికి ఎగిరి ప్రజల కళ్ళల్లో పడుతుందని, అంతేకాకుండా ప్రమాదాలు జరిగే అవకాశం ఉందని అన్నారు. వెంటనే అధికారులు చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

## యాస్పిరేషన్ జిల్లాగా భూపాలపల్లి







### నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో (జనంసాక్షి):**

యాస్పిరేషన్ పారా మీటర్ల నమోదులో జాగ్రత్తలు పాటించాలని నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు అన్నారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నీతి ఆయోగ్ ప్రభరి అధికారి పౌసమి బసు, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ తో కలిసి విద్య, వైద్యం, వ్యవసాయం, ఉద్యాన, సంక్షేమ, డిఆర్డీఏ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ప్రభరి అధికారి మాట్లాడుతూ.. నీతి ఆయోగ్ భూపాలపల్లి జిల్లాను యాస్పిరేషన్ జిల్లాగా ప్రకటించినట్లు తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు పారా మీటర్ల నమోదులో వ్యత్యాసం రాకుండా పకడ్బందీగా నమోదు చేయాలని సూచించారు. పారా మీటర్ల నమోదు ప్రాముఖ్యతను వివరించారు. అనుకున్న లక్ష్యాలను సాధించడానికి డేటా ఖచ్చితత్వం అవసరమని, అందుకు సంబంధిత అధికారులు నిర్లక్ష్యం లేకుండా పనిచేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంబంధిత శాఖల అధికారులు, వారి విభాగాలకు సంబంధించి జరుగుతున్న కార్యక్రమాలు, సమస్యలపై ప్రస్తావించారు. అంగన్ వాడి కేంద్రాల్లో క్రమం తప్పక బరువు చూస్తూ పిల్లల ఆరోగ్య పరిరక్షణకు చర్యలు చేపట్టాలని అన్నారు. పిల్లల ఆరోగ్య సంరక్షణ పై ప్రత్యేక ఫోకస్ చేయాలని సూచించారు. అనంతరం గణపురం మండలంలోని చెల్పూర్ మిల్లెట్ ప్రాసెసింగ్ యూనిట్ ను పరిశీలించారు. మిల్లెట్స్ తయారి విధానాన్ని పరిశీలించారు. మహిళా స్వయం సహాయక సంఘ సభ్యులతో యూనిట్ నిర్వహణ గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, సిపిఓ బాబురావు, జిల్లా వైద్యాదికారి డా మధుసూదన్, డిఆర్డీఓ నరేష్, డీఈఓ రాజేందర్, సంక్షేమ అధికారి చిన్నయ్య, వ్యవసాయ అధికారి విజయ భాస్కర్, పశు సంవర్ధక శాఖ అధికారి కుమారస్వామి, పీఆర్ ఈఈ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ కి జెడ్ పిహెచ్ఎస్ యాచారం విద్యార్థులు



**యాచారం, డిసెంబర్ 30 (జనం సాక్షి)**

ఈ నెల డిసెంబర్ 19వ తేదిన సరూర్ నగర్ స్టేడియం గ్రౌండ్ నిర్వహించిన అథ్లెటిక్స్ యు-14(కిడ్స్ జవెలీన్)వీభాగంలో యాచారం జెడ్ పి హెచ్ ఎస్ లో 7వ తరగతి తదువుతున్న క్రిషిక, ప్రధమ స్థానంలో నిలిచి గోల్డ్ మెడల్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపిక కావడం జరిగింది. ఈ నెల 31, 1 , 2వ తేదీలలో హన్మకొండ లో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొన నుంది. 10వ తరగతి చదువుతున్న అక్షిత పారా అథ్లెటిక్స్ విభాగంలో లాంగ్ జంప్, 100 మీటర్స్, 200 మీటర్స్, షాట్ పుట్ విభాగాలలో ఎంపికై ఈ నెల 31జనవరి 1 , 2 తేదీలలో గచ్చిబౌలిలో నిర్వహించే రాష్ట్ర స్థాయి క్రీడలలో పాల్గొన నుంది. ఈ సందర్భంగా అక్షిత, క్రిషిక లకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నరసింహ అభినదనలు తెలిపారు, ఈ కార్యక్రంలో ఉపాధ్యాయులు భోజయ్య, సీతరాం, వెంకట్ రెడ్డి నీరజ, గాయత్రి, సునీత, యాచారం మండల సీఎం కప్ ఇంచార్జి పి డి మల్లేష్ పాల్గొన్నారు

## వేసవి కార్యాచరణ కోసం సూక్ష్మస్థాయి ప్రణాళికలు

**అధికారులకు ఎండీ అశోక్ రెడ్డి ఆదేశం తాగునీటి సరఫరాపై జూమ్ మీటింగ్**

**హైదరాబాద్ (జనంసాక్షి)**



వేసవి కార్యాచరణ కోసం సూక్ష్మ స్థాయి ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారుల్ని ఎండీ అశోక్ రెడ్డి ఆదేశించారు. జలమండలి ఉన్నతాధికారులు, సీజీఎం, జీఎంలతో ఆయన జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎండీ మాట్లాడుతూ.. వేసవిలో సమర్థంగా తాగునీరు సరఫరా చేసేందుకు ఇప్పటి నుంచే ప్రణాళికలు రూపొందించాలన్నారు. గత వేసవిలో డిమాండ్ ను దృష్టిలో ఉంచుకుని ఇప్పటి నుంచే సిద్ధం కావాలన్నారు. వేసవిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ఫిబ్రవరి 15 నుంచి జూన్ 15 వరకు 120 రోజుల పాటు స్పెషల్ డ్రైవ్ చేపడతామని వెల్లడించారు. ఒక సంవత్సరంలో ప్రధానంగా 6 డివిజన్లలోని 20 సెక్షన్ల నుంచి అధికంగా ట్యాంకర్లు బుక్ అయ్యాయని తెలిపారు. గత వేసవిలో వంద కుటుంబాలు 31 వేల ట్రిప్పులను బుక్ చేశారన్న ఆయన.. వారికి ఈ పరిస్థితి ఎందుకు తలెత్తిందో కారణాలు తెలుసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఈ ఏడాది ట్యాంకర్లు అధికంగా బుక్ చేసుకునే ప్రాంతాల్లో స్పెషల్ ఆఫీసర్ లను నియమిస్తామని ఎండీ తెలిపారు. వీరు పరిస్థితుల్ని పర్యవేక్షిస్తారన్నారు. డీజీఎం స్థాయిలో డివిజన్ కు ఒక నోడల్ ఆఫీసర్లను సైతం నియమిస్తామన్నారు.

ఈడీ మయాంక్ మిట్టల్ మాట్లాడుతూ... ట్రాన్స్ మిషన్ లైన్ల మీద ఎమర్జెన్సీ, జంక్షన్ పనులు, వాల్వ్, లీకేజీ పనులు పూర్తి చేసుకోవాలని అధికారుల్ని ఆదేశించారు. ఇందుకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేసి సమర్పించాలని పేర్కొన్నారు. ఈ మీటింగ్ లో ఈడీ మయాంక్ మిట్టల్, ఈఎన్సీ రెవెన్యూ డైరెక్టర్ వీఎల్ ప్రవీణ్ కుమార్, ఆపరేషన్ డైరెక్టర్లు స్వామి, అమరేందర్ రెడ్డి, పర్సనల్ డైరెక్టర్ సుదర్శన్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు శ్రీ నారాయణ విద్యార్థులు

**గణపురం, డిసెంబర్ 30 ( జనం సాక్షి:)**



మండల కేంద్రంలోని శ్రీ నారాయణ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి రెజ్లింగ్ పోటీలకు ఎంపికయ్యారు. ఈనెల 16 నుండి 22వ తేదీ వరకు భూపాలపల్లిలో జరిగిన జిల్లా స్థాయి పోటీల్లో ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఏడుగురు విద్యార్థులు రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. 45 కేజీల విభాగంలో ఉదయ్ తేజ్, అక్షిత, 47 కేజీల విభాగంలో ఆర్ రేవంత్, రక్షిత, 67 కేజీల పట్టిక ఎండి నూరుద్దీన్, 70 కేజీల విభాగంలో ఏ సుజిత్,లు ఎంపిక కాగ హన్మకొండ జేఎన్ఎస్ లో జరిగే రాష్ట్రస్థాయి క్రీడ పోటీల్లో ఈ నెల 30నుండి వచ్చే నెల రెండు వరకు జరిగే రాష్ట్ర స్థాయి క్రీడల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఛైర్మన్ ఎన్ .రవి, కరస్పాండెంట్ ఎ.భానుచందర్ , ప్రిన్సిపాల్ ఎ.స్రవంతి పిఇటి దేవేందర్ , కార్తీక్ లు అభినందించారు.

## తెలంగాణ ఒలింపిక్ సంఘం సంయుక్త కార్యదర్శిగా కొండా విజయ్

### పిఎసి ఛైర్మన్ అరికెపూడి అభినందన

**శేరిలింగంపల్లి, డిసెంబర్ 30 (జనంసాక్షి)**

: తెలంగాణ రాష్ట్రం ఒలంపిక్ సంఘం సంయుక్త కార్యదర్శిగా తెలంగాణ రాష్ట్ర హాకీ సంఘం అధ్యక్షులు కొండా విజయ్ కుమార్ నియమితులైన నేపథ్యంలో రాష్ట్ర ప్రజాపద్దుల కమిటీ ఛైర్మన్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ సోమవారం ఆయనను ప్రత్యేకంగా అభినందించారు. ఇందులో భాగంగా నియామక పత్రం అందుకున్న అనంతరం కొండా విజయ్ పిఎసి ఛైర్మన్ అరికెపూడి గాంధీని ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలుసుకోవడంతో అరికపూడి కొండా విజయ్కు పుష్పగుచ్చాన్ని అందించి శాలువతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విశ్వక్రీడల సముదాయంగా పేరుపొందిన ఒలంపిక్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర సంయుక్త కార్యదర్శిగా యువకుడైన కొండా విజయ్ నియామకం కావడంపట్ల ఆయన హర్షాన్ని వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం నుండి రాష్ట్ర ఒలంపిక్ సంఘానికి ప్రాతినిధ్యం లభించడం ఎంతో శుభసూచకమని, శేరిలింగంపల్లి ప్రాంతంలోని యువకులకు ఇది స్ఫూర్తిదాయకంగా నిలుస్తుందని అరికపూడి అభిప్రాయం వ్యక్తం చేశారు. క్రీడారంగ అభివృద్ధితోపాటు క్రీడాకారుల సంక్షేమంకోసం నిరంతరం కృషిచేస్తున్న కొండా విజయ్ కి రానున్న రోజుల్లో



మరిన్ని ఉన్నతమైన పదవులు లభించి అత్యున్నత స్థాయికి చేరుకోవాలని గాంధీ ఆశాభావం వ్యక్తంచేశారు. క్రీడల అభివృద్ధికోసం తనవంతు కృషి చేస్తానని, ప్రభుత్వం నుండి ప్రత్యేక నిధులను విడుదల చేయించి శేరిలింగంపల్లి ప్రాంతంలో మరిన్ని క్రీడా ప్రాంగణాల అభివృద్ధికి కృషి చేస్తానని ఆయన భరోసాను వ్యక్తం చేశారు. సిఎం కప్ లో భాగంగా గచ్చిబౌలి స్టేడియం నిర్వహిస్తున్న స్విమ్మింగ్ పోటీలకు ముఖ్య అతిథిగా హాజరు కావాలని స్విమ్మింగ్ అసోసియేషన్ అధ్యక్షుడు పట్లోళ్ల చంద్రశేఖర్ రెడ్డి ఈ సందర్భంగా పిఎసి ఛైర్మన్ ను ఆహ్వానించారు.

జనంసాక్షి
www.janamsakshi.org
మంగళవారం
31 డిసెంబర్ 2024

# రైతుభరోసాపై కొలిక్కిరాని కసరత్తు

- ఏడాదవుతున్నా విధివిధానాలపై అస్పష్టత
- వరుసభేటీలు తప్ప నిర్ణయంలో ఆలస్యం



హైదరాబాద్, డిసెంబర్ 30 (జనంసాక్షి) : రైతుభరోసాపై ఇప్పటికీ ప్రభుత్వం వద్ద స్పష్టత కానరావడం లేదు. అసలుసిసలు రైతులకే భరోసా అని ప్రచారం చేస్తున్నా..అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ఇంకా స్పష్టత ఇవ్వడం లేదు. ఏడాదైనా విధివిధానాలు రూపందించలేదు. భూమి ఉన్నంత మాత్రాన భరోసా ఇవ్వకుండా సన్నచిన్నకారు రైతులను గుర్తించి ఇవ్వడం ద్వారా ప్రభుత్వ ఖజానాపై భారం లేకుండా చేయాలి. సంక్రాంతి పండుగ తర్వాతే అన్నదాతల ఖాతాల్లో రైతు భరోసా నిధులు జమ చేస్తామని సీఎం రేవంత్ రెడ్డి ఇప్పటికే ప్రకటించగా.. దీని అమలు చేసే దిశగా ప్రభుత్వం కసరత్తు ప్రారంభించినా విధివిధానాలపై స్పష్టత లేదు.సాగుభూమికే రైతు భరోసా ఇవ్వాలనే యోచనలో ఉన్న ప్రభుత్వం ఎన్ని ఎకరాల వరకూ అమలు చేయాలనే దానిపై ఓ స్పష్టతకు ఇంకా రానట్లు తెలుస్తోంది. ఈ క్రమంలో మరోసారి భేటీ అయ్యి చర్చించనుంది. అటు.. ట్యాక్స్ పేయర్స్, ప్రభుత్వ ఉద్యోగులను రైతు భరోసాకు అనర్హులుగా ప్రకటించాలని నిర్ణయించినట్లు సమాచారం. దీనిపై ఇంకా స్పష్టత రావాల్సి ఉంది. గూగుల్ డేటా, శాటిలైట్ ఆధారంగా సాగు విస్తీర్ణం లెక్కించేందుకు పలు కంపెనీల నుంచి సమాచారం సేకరిస్తున్నట్లు తెలుస్తోంది. సచివాలయంలో రైతు భరోసాపై ఆదివారం సబ్ కమిటీ భేటీ అయ్యింది. కమిటీ ఛైర్మన్ భట్టి విక్రమార్కతో పాటు మంత్రులు, కమిటీ సభ్యులు తుమ్మల నాగేశ్వరరావు, శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. రైతు భరోసా ఇచ్చేందుకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం భట్టి తెలిపారు. రానున్న యాసంగి పంటకు రైతు భరోసా అందించేందుకు ఖరారు చేయాల్సిన విధి విధానాలపై మంత్రులు కసరత్తు చేశారు. పథకం ప్రారంభమైన నాటి నుంచి నేటి వరకూ రైతు భరోసా అందించిన తీరు.. క్యాబినెట్ సబ్ కమిటీ రాష్ట్రవ్యాప్తంగా పర్యటించిన క్రమంలో రైతులు వ్యక్తం చేసిన అభిప్రాయాలు, అధికారులు సేకరించిన సమాచారంపై సుదీర్ఘంగా చర్చించారు. అయితే, రైతు భరోసా విధి విధానాలపై మరోసారి భేటీ కావాలని సబ్ కమిటీ నిర్ణయించింది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులున్నా ఇచ్చిన మాట ప్రకారమే ముందుకు వెళ్తామని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క స్పష్టం చేశారు. 'ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం రైతు భరోసా ఇచ్చి తీరుతాం. రాష్ట్ర బడ్జెట్‌లో వ్యవసాయ అనుబంధ రంగాలకు ప్రభుత్వం రూ.72,659 కోట్లు కేటాయించింది. రైతు రుణ మాఫీ కింద 2 నెలల వ్యవధిలోనే రూ.21 వేల కోట్ల నగదును రైతుల బ్యాంక్ ఖాతాల్లో జమ చేశారు. వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చేలా రైతుల సంక్షేమానికి కృషి చేసేందుకు వ్యవసాయ కమిషన్ ఏర్పాటు చేశాం. గత ప్రభుత్వ హయాంలో నిర్మించిన రైతువేదికలను పూర్తిస్థాయిలో వినియోగంలోకి తీసుకు రావాలని నిర్ణయించారు.110 రైతు వేదికల్లో రూ.4 కోట్లకు పైగా నిధులు వెచ్చించి వీడియో కాన్ఫరెన్స్ యూనిట్లు ఏర్పాటు చేశారు. పంటల బీమా పథకం కింద ప్రీమియం మొత్తాన్ని రాష్ట్ర ప్రభుత్వమే రైతుల పక్షాన చెల్లిస్తుంది. ఈ ఏడాది లక్ష ఎకరాల ఆయిల్ ఫామ్ సాగు చేపట్టాలని ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. 2023 - 24 ఏడాదికి ఆయిల్ సాగు పథకం కింద కేంద్ర ప్రభుత్వం రూ.80.10 కోట్లు విడుదల చేయగా.. రాష్ట్ర వాటా కలుపుకొని మొత్తంగా రూ.133.5 కోట్లు విడుదల చేశాం. రైతుల నుంచి కొనుగోలు చేసే సన్నధాన్యానికి 500 బోనస్ ప్రకటించారు. అయితే రైతులకు ఇకముందు రుణమాఫీలు లేకుండా స్పష్టమైన వ్యవసాయ విధానలతో ముందుకు సాగాల్సి ఉంది. ఇకపోతే ఖరీఫ్ రైతులకు తెలంగాణ ప్రభుత్వం చేదు వార్త వినిపించింది. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వబోమని తెలిపింది. ఈ మేరకు మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు తెలిపారు. రైతు భరోసాకు బదులుగా ప్రతీ సన్న ధాన్యం పండించిన రైతుకు 500 రూపాయల బోనస్ ఇస్తామని తుమ్మల ప్రకటించారు. పంట వేసిన రైతుకే రైతు భరోసా ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్టుగా ఆయన తెలిపారు. వ్యవసాయం చేయని వారికి రైతు భరోసా ఇవ్వబోమని తేల్చి చెప్పారు. ఈ ఖరీఫ్ సీజన్ కు రైతు భరోసా ఇవ్వలేము. మార్పులకు అనుగుణంగా రైతులను మారుస్తాం. ఆర్థిక వెసులుబాటు లేకపోయినా ముఖ్యమంత్రి రుణమాఫీ అంశాన్ని తన భుజాన వేసుకున్నారు. గతంలో వైఎస్సార్ హయాంలో 70 వేల కోట్ల రుణమాఫీ చేశారు. పంటల బీమా గతంలో లేకపోయినప్పటికీ ఇప్పుడు రాష్ట్రంలో అమలు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించిందని తెలిపారు. ప్రతీ రైతు పంటకు ప్రభుత్వమే ప్రీమియం చెల్లిస్తుందని, రాష్ట్రంలో పండే అన్ని పంటలను ఎంఎస్పీ ప్రకారమే కొనుగోలు చేస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం కొనుగోలు చేసిన అన్ని పంటలను కేంద్రం కూడా కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. అయితే వ్యవసాయ రంగం, రైతుల విషయంలో కాంగ్రెస్ చేసిన వాగ్దానాలు అమలు చేసితీరుతామన్నారు.

# విద్యార్థులపై లాఠీఛార్జి అమానుషం

- చలికాలంలో జల ఫిరంగులు ప్రయోగిస్తారా?
- బీహార్ ఘటనపై మండిపడ్డ ప్రియాంక



న్యూఢిల్లీ, డిసెంబర్ 30 (జనంసాక్షి) : బీహార్‌లో ఆందోళన చేస్తున్న విద్యార్థులపై లాఠీఛార్జి చేయడాన్ని కాంగ్రెస్ ఎంపీ ప్రియాంకా గాంధీ తీవ్రంగా ఖండించారు. డబుల్ ఇంజిన్ పాలనలో యువతపై డబుల్ దౌర్జన్యాలు చేస్తున్నారన్నారు. ఈ చలిలో విద్యార్థులపై జలఫిరంగులు ప్రయోగించడం, లాఠీఛార్జి చేయడం అమానుషమని ఆవేదన వ్యక్తంచేశారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఇటీవల నిర్వహించిన ప్రిలిమినరీ పరీక్షల్లో అవకతవకలు జరిగాయని ఆరోపిస్తూ ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగిన విషయం తెలిసిందే. వారిని అడ్డుకోవడానికి పోలీసులు జల ఫిరంగులు ప్రయోగించి.. బిహార్‌లో మూడు రోజుల వ్యవధిలో ప్రభుత్వం రెండుసార్లు విద్యార్థులను చిత్రహింసలకు గురిచేసిందని మండిపడ్డారు. పరీక్షల్లో అవినీతి, రిగ్గింగ్‌లు, పేపర్ లీక్‌లను అరికట్టడం తమ బాధ్యత అనే విషయం మరిచిపోయిందన్నారు. తమకు జరిగిన అన్యాయానికి వ్యతిరేకంగా విద్యార్థులు పోరాడుతుంటే సహించలేక వారిని అణచివేయడానికి ప్రయత్నిస్తోందని దుయ్యబట్టారు. బిహార్ మాజీ ఉప ముఖ్యమంత్రి తేజస్వియాదవ్ మాట్లాడుతూ.. అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా బాధాకరమని అన్నారు. 'బీపీఎస్సీ అభ్యర్థులపై పోలీసుల చర్య చాలా దారుణం. చాలామందికి తీవ్ర గాయాలయ్యాయి. బయటకు వచ్చిన వీడియోలను చూస్తుంటే వారెంత బాధను అనుభవించారో అర్థమవుతోంది' అని ఆవేదన వ్యక్తంచేశారు. ఇది నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణ అన్నారు. ఆప్ రాజ్యసభ ఎంపీ సంజయ్ సింగ్ ఈ సంఘటనను నిరంకుశ ప్రభుత్వ నియంతృత్వానికి ఉదాహరణగా అభివర్ణించారు. అన్యాయానికి వ్యతిరేకంగా పోరాడుతున్న యువతతో పోలీసులు క్రూరంగా ప్రవర్తించడం ప్రభుత్వ నియంతృత్వాన్ని మరోసారి ప్రజలకు తెలియజేసిందని అన్నారు. విద్యార్థిగా ఎన్నో ఉద్యమాలు చేసి.. సీఎం స్థాయికి ఎదిగిన నీతీశ్ కుమార్ ప్రభుత్వం నుంచి ఈ ప్రవర్తనను తానెప్పుడూ ఊహించలేదని అన్నారు. విద్యార్థులతో అధికారులు చర్చలు జరిపి సమస్యను పరిష్కరించాలని కోరారు. బిహార్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ల్లో అవకతవకల విషయంలో ఆదివారం వేలాదిమంది అభ్యర్థులు పట్నాలోని గాంధీ మైదాన్ వద్ద నిరసనకు దిగారు. జన్ సురాజ్ పార్టీ వ్యవస్థాపకుడు ప్రశాంత్ కిశోర్ విద్యార్థులకు పూర్తి మద్దతును ప్రకటించారు. పరీక్షను రద్దు చేసి.. కొత్తగా మళ్లీ నిర్వహించాలని డిమాండ్ చేస్తున్నారు. అభ్యర్థులను పోలీసులు అడ్డుకోవడంతో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. దీంతో కిశోర్‌తోపాటు పలువురు విద్యార్థులపైనా పోలీసులు కేసులు నమోదు చేసి, అదుపులోకి తీసుకున్నారు.



# కుంభమేళాకు ప్రత్యేక రైలు ప్యాకేజీలు

హైదరాబాద్, డిసెంబర్30 (జనంసాక్షి) : తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లాలనుకునే వారకి దక్షిణమధ్యరైల్వే గుడ్ న్యూస్ తెలిపింది. ఇప్పటికే ప్రయాగ్ రాజ్ లో ఏర్పాట్లు వేగంగా జరుగుతున్నాయి. గంగా.. యమునా.. సరస్వతి నదులు కలిసే ప్రదేశంలో స్నానం చేస్తే జన్మ .. జన్మల పాపాల నుంచి విముక్తి లభిస్తుందని హిందువులు నమ్ముతుంటారు. తెలుగు రాష్ట్రాల నుంచి కుంభమేళాకు వెళ్లే భక్తులకు ఐఆర్‌టిసి ప్రత్యేక ప్యాకేజీని ప్రవేశపెట్టింది. కుంభమేళా టూర్ ప్యాకేజీలో 8 రోజుల ( 7 రాత్రులు) పర్యటనలో మూడు పుణ్య క్షేత్రాలను సందర్శించుకోవచ్చు. సికింద్రాబాద్ నుంచి బయలు దేరే ఈరైలు తెలుగు రాష్ట్రాల మీదుగా కాశీ.. అయోధ్య.. ప్రయాగ్ రాజ్ వెళ్తుంది. జనవరి 19 తేదీన సికింద్రాబాద్ లో ఈ ట్రైన్ ప్రారంభమవుతుంది. ఈ ట్రైన్ లో మొత్తం 576 సీట్లు ఉండగా వాటిలో స్లీపర్ 320.. థర్డ్ ఏసీ 206.. సెకండ్ ఏసీ 50 ఉన్నాయి. సికింద్రాబాద్, భువనగిరి, జనగాం, కాజీపేట, వరంగల్, మహబూబాబాద్, డోర్నకల్, ఖమ్మం, మధిర, విజయవాడ, ఏలూరు, రాజమండ్రి, సామర్లకోట, తుని, దువ్వాడ, పెందుర్తి, విజయనగరం స్టేషన్లలో బోర్డింగ్.. డీబోర్డింగ్ కు అవకాశం ఉంటుంది.

# కాంగ్రెస్ కమీషన్ల సర్కార్

- 14 శాతం కమీషన్ ఇస్తేనే పెండింగ్ బిల్లులు మంజూరు
- ఈ విషయంలో మంత్రుల మధ్యే వార్ మొదలైంది
- కేంద్ర హెూం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్



కరీంనగర్ బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి) : కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోసారి సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏ బిల్లు మంజూరు కావాలన్నా 8 నుండి 14 శాతం కమీషన్లు దండుకుంటోందని ఆరోపించారు. కాంగ్రెస్ కేబినెట్ లో కొందరు నిజాయితీ మంత్రులున్నారని, వారికి ఈ విషయం ఏ మాత్రం నచ్చడం లేదన్నారు. ఈ కమీషన్లపై కాంగ్రెస్ లోనే అంతర్యుద్ధం నడుస్తోందని, ఎప్పుడైనా ఈ కమీషన్ల భాగోతం బద్దలు కావొచ్చని అన్నారు. కమీషన్ల మోజులో పడి ఢిల్లీ కాంగ్రెస్ నేతలకు కప్పం కడుతూ తమ సీటును కాపాడుకోవడానికే కాంగ్రెస్ పాలకులు పరిమితమయ్యారే తప్ప ప్రజా సమస్యలను పూర్తిగా గాలికొదిలేశారని మండిపడ్డారు. రాష్ట్రంలో పెండింగ్ బిల్లులు మంజూరు కాక రాష్ట్రవ్యాప్తంగా 12 వేల 769 మంది మాజీ సర్పంచులు రోడ్డున పడ్డా రేవంత్ రెడ్డి సర్కార్ కు చీమ కుట్టినట్లయినా లేదని మండిపడ్డారు. మాజీ సర్పంచులకు కిషన్ రెడ్డి నాయకత్వంలో బీజేపీ అండగా నిలుస్తోందన్నారు. మాజీ సర్పంచుల పక్షాన అతి త్వరలోనే ఉద్యమిస్తామన్నారు. సోమవారం రోజు మధ్యాహ్నం తాజా మాజీ సర్పంచుల రాష్ట్ర సంఘం అధ్యక్షులు అక్కినపల్లి కరుణాకర్ ఆధ్వర్యంలో కరీంనగర్, పెద్దపల్లి, సిరిసిల్ల, జగిత్యాల జిల్లాల నాయకులు జోగు లక్ష్మీరాజం, కనివేని శ్రీనివాస్, తాడెపు ఎల్లం, ఏలేటి నర్సింహారెడ్డి తదితరులతో కలిసి పెద్ద ఎత్తున జేఏసీ నాయకులు కరీంనగర్ ఎంపీ కార్యాలయానికి తరలివచ్చి బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించారు. ఈ సందర్భంగా కరుణాకర్ మాట్లాడుతూ...ఈ రాష్ట్రంలో ఎన్నో సమస్యలపై పోరాడి పరిష్కారం చూపిన నాయకుడు బండి సంజయ్ అని మాజీ సర్పంచులు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా ఆయన దృష్టికి తీసుకొచ్చి పరిష్కరిస్తారనే నమ్మకంతో కలిసి వినతి పత్రం సమర్పించామని మేం ప్రజల కోసం పనులు చేసి అప్పుల పాలైతే కనీసం పెండింగ్ బిల్లులు మంజూరు చేయకపోవడంతో ఇయాళ రోడ్డున పడ్డామని మా పక్షాన పోరాడాలని సంజయన్నను కోరామన్నారు. అండగా ఉంటానన్న భరోసానిచ్చిన బండి సంజయ్ అన్నకు రుణపడి ఉంటామని పేర్కొన్నారు. అనంతరం బండి సంజయ్ వారితో కలిసి మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ సర్కార్ తీరుపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో బీజేపీ నాయకత్వం ఎప్పుడు సమావేశమైనా తాజా మాజీ సర్పంచుల పెండింగ్ బిల్లుల అంశం చర్చకు వస్తుందని, మాజీ సర్పంచుల ప్రజల కోసమే పనులు చేశారు. సొంత డబ్బు ఖర్చు పెట్టి అభివృద్ధి పనులు చేసిన మాజీ సర్పంచులకు అండగా ఉండాలని నిర్ణయించామని వాస్తవానికి రాష్ట్రవ్యాప్తంగా 12వేల 769 మంది తాజా మాజీ సర్పంచులున్నరని వీళ్లందరికీ దాదాపు 13 వందల కోట్ల రూపాయలు బిల్లులు రావాలని గ్రామాల్లో చేసిన అభివృద్ధి పనులకుగాను ఒక్కో సర్పంచుకు 3 లక్షల నుండి కోటి రూపాయల వరకు బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. రాష్ట్రంలో క్రైం రేటు పెరిగిందనే అంశంపై అడిగిన ప్రశ్నకు 22శాతం క్రైం రేటు పెరిగింది. మహిళలపై అత్యాచారాలు 28 శాతం పెరిగింది. శాంతి భద్రతలను కాపాడాలేని చేతగాని సర్కార్ నడుస్తోంది. వీళ్లకు ప్రజల బాధలు పట్టవు. ఢిల్లీకి పోయి కప్పం కట్టి పదవులను కాపాడుకోవడంపై ఉన్న శ్రద్ధ ప్రజలను ఆదుకోవాలని లేదని 6 గ్యారంటీలను అమలు చేయాలనే ధ్యాస లేదన్నారు. ఈ కార్యక్రమంలో కేంద్ర మంత్రి బండి సంజయ్ ను కలిసి వినతి పత్రం సమర్పించిన వారిలో తాజా మాజీ సర్పంచుల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు అక్కెనపల్లి కరుణాకర్, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు జోగు లక్ష్మీరాజ్యం సాగర్, పెద్దపెల్లి జిల్లా అధ్యక్షులు కనవేనా శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రధాన కార్యదర్శి తాడేపు ఎల్లం, రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జ్ సిరికొండ శ్రీనివాస్, జగిత్యాల కన్వీనర్ ఏలేటి నరసింహారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు మేచినేని నవీన్ రావు, కరండ్ల మధుకర్, రాష్ట్ర ఉపాధ్యక్షులు కంకణాల విజయేందర్ రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి, వేముల దామోదర్, సిరిసిల్ల జిల్లా సలహాదారు బొజ్జామ్ మల్లేశం, గున్నాల లక్ష్మణ్ , చిట్టినేని శ్రీనివాసరావు, ఆరే మహేందర్, ఎండి నజీర్, గంగాధర్, కరుణాకర్, రాచూరి రాజేష్, ఇట్లా సతీష్, తదితరులు పాల్గొన్నారు.

# నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి

- 3న ప్రారంభించనున్న సిఎం రేవంత్

హైదరాబాద్, డిసెంబర్30 (జనంసాక్షి) : ప్రతిష్టాత్మక అఖిల భారత పారిశ్రామిక ప్రదర్శన నుమాయిష్‌కు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. దేశంలోనే అతిపెద్దదైన ఈ ఎగ్జిబిషన్ ప్రతి సంవత్సరం జనవరి 1న నాంపల్లి గ్రౌండ్‌లో వేడుకగా నిర్వహిస్తారు. కానీ, మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ మృతి కారణంగా వారం రోజులు సంతాపదినాలుగా ప్రకటించడంతో ఈసారి జనవరి 3కి వాయిదా పడింది. జనవరి 3 నుంచి ఫిబ్రవరి 15 వరకూ జరగనున్న నుమాయిష్ సీఎం రేవంత్‌రెడ్డి ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా మంత్రులు శ్రీధర్ బాబు, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొన్నం ప్రభాకర్, టీపీసీసీ ప్రెసిడెంట్ మహేష్ గౌడ్‌లు హాజరుకానున్నట్లు సమాచారం. నుమాయిష్‌కు.. జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ఖ్యాతి లభించింది. ప్రతి సంవత్సరం కనీసం 25 లక్షల మంది సందర్శకులు ఈ ప్రదర్శనకు తరలివస్తుంటారు. షెడ్యూల్ ప్రకారం ఏటా 46 రోజుల పాటు సాగే ఈ ప్రదర్శన ఈసారి 44 రోజులే జరగనుంది. ఇప్పటికే నాంపల్లి గ్రౌండ్స్‌లో ఎగ్జిబిషన్‌కు సంబంధించిన ఏర్పాట్లు పూర్తిచేశారు నిర్వాహకులు. నుమాయిష్ ద్వారా ఈసారి 10వేల మంది లబ్ది పొందబోతున్నారు. నాంపల్లి గ్రౌండ్స్‌లోని 26 ఎకరాల్లో ఏర్పాటు అయ్యే నుమాయిష్‌లో.. ఈసారి దాదాపు 2300 స్టాల్స్ ఏర్పాటు కానున్నాయి. ఇందులో కళాత్మక వస్తువులు, వస్త్రాలు, హ్యాండీక్రాఫ్ట్స్, పిల్లలకు టాయ్స్, ప్లే థీమ్స్, ఫుడ్ కోర్టులు, అమ్యూజ్‌మెంట్ పార్కులు ఇంకా రకరకాల వస్తువులు ప్రదర్శిస్తారు. దేశవ్యాప్తంగా ఉన్న పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ, ప్రైవేటు వ్యాపారులు ఈ ఎగ్జిబిషన్‌లో స్టాళ్లు నిర్వహిస్తుంటారు. ఇప్పటికే దరఖాస్తులు చేసుకున్న వారికి స్టాళ్ల కేటాయింపు పూర్తయినట్లు ఎగ్జిబిషన్ నిర్వాహకులు వెల్లడించారు. నుమాయిష్‌లో ఈసారి కొన్ని ప్రత్యేకతలు ఉండబోతున్నాయి. అవేంటంటే, జనవరి 6న మహిళలకు, జనవరి 31న పిల్లలకు స్పెషల్ డేలుగా కేటాయించారు. వాటర్‌కలర్ పెయింటింగ్స్, రంగోలి, ఫ్లవర్ అరేంజ్‌మెంట్స్, మెహందీ పోటీలు ఉండనున్నాయి. సందర్శకులు ఎంట్రీ అయిన 45 నిమిషాల వరకూ ఉచిత వైఫై సదుపాయం కల్పించ నున్నారు నిర్వాహకులు. 'ఎగ్జిబిషన్ యాప్' ద్వారా ముఖ్యమైన సమాచారం తెలుసుకోవచ్చు. నుమాయిష్ వెళ్లేవారి కోసం ఆర్టీసీ ప్రత్యేక బస్సులు నడపనుంది. మెట్రోలో వెళ్లాలనుకునేవారు గాంధీభవన్‌లో దిగి అక్కడి నుంచి 5 నిమిషాల్లో నాంపల్లి ఎగ్జిబిషన్ గ్రౌండ్స్ చేరుకోవచ్చు. ఎంట్రీ టికెట్ ధర రూ.50లుగా నిర్ణయించారు. పిల్లలకు ఉచితం. శని, ఆదివారాల్లో సాయంత్రం 4 నుంచి రాత్రి 11 గంటల వరకూ తెరిచి ఉంటుంది. మిగిలిన రోజుల్లో రాత్రి 10.30 వరకూ ఉంటుంది. మహిళల కోసం ప్రత్యేక స్టాల్స్ ఏర్పాటు చేసింది.

# మోడీ అదానీ, అంబానీల హితుడు

- మతోన్మాదాన్ని రెచ్చగొట్టి దేశాన్ని పాలిస్తున్న బిజెపి
- కమ్యూనిస్టులతోనే సెక్యులరిజానికి రక్ష
- నల్లగొండలో జరిగిన సిపిఐ శతాబ్ది ఉత్సవాలలో జాతీయ కార్యదర్శి డి.రాజా




నల్లగొండ బ్యూరో, డిసెంబర్ 30 (జనం సాక్షి) : సబ్ కా సాత్,సబ్ కా వికాస్ అని చెబుతున్న ప్రధాని మోడీ దేశ ప్రజల అందరివాడు కాదని ఆయన అదాని,అంబానీలకు మాత్రమే హితుడని సిపిఐ జాతీయ ప్రధాన కార్యదర్శి డి రాజా అన్నారు. నల్లగొండ పట్టణంలోని ఎన్జీ కళాశాల ఆవరణలో సోమవారం జరిగిన సిపిఐ శతాబ్ది ఉత్సవాలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.మోడీ పాలనలో దేశంలో నిరుద్యోగం,ఆహార కొరత, పౌష్టికాహార లోపం తీవ్ర రూపం దాల్చాయని ఆరోపించారు. మతాల పేరుతో దేశంలో గొడవలు రేపి అధికారాన్ని కాపాడుకోవాలన్న దుష్ట ఆలోచనతో మోడీ పరిపాలన కొనసాగిస్తున్నాడని ఆయన ఆరోపించారు.మతోన్మాదానికి సిపిఐ తీవ్ర వ్యతిరేకమని స్పష్టం చేశారు. ఉద్యమ స్ఫూర్తితో సిపిఐ పార్టీ ని గ్రామ గ్రామాన మరింత బలోపేతం చేసి పార్టీని పునర్నిర్మానం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. శతాబ్ది ఉత్సవాలకు సిపిఐ కార్యకర్తలు ఎర్ర అంగీలు,ఎర్ర చీరలు కట్టుకొని క్రమశిక్షణ గల కార్యకర్తలుగా రావడం తనను ఎంతో ఆనందాన్ని కలిగిస్తుందని సంతోషం వ్యక్తం చేశారు. సిపిఐ మాజీ జాతీయ ప్రధాన కార్యదర్శి సురవరం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ కమ్యూనిస్టుల పోరాటం అనన్య సామాన్యమైందని అన్నారు. భూమికోసం,భుక్తి కోసం,పేద ప్రజల హక్కుల కోసం పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. అధికారం ముఖ్యం కాదని ప్రజల గుండెల్లో పార్టీ నిలవడమే ప్రధాన లక్ష్యంగా కమ్యూనిస్టులు పనిచేయాలని పిలుపునిచ్చారు. సిపిఐ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి,ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు మాట్లాడుతూ సూర్యచంద్రులు,భూమి మీద మానవజాతి ఉన్నంతకాలం కమ్యూనిస్టులకు మరణం లేదని అన్నారు. చేపట్టాలని వచ్చిన కాంక్షతో పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ కాదని పేద ప్రజల రక్తంతో పుట్టిన పార్టీ కమ్యూనిస్టు పార్టీ అని అన్నారు. కమ్యూనిస్టులు బేధాభిప్రాయాలను పక్కనపెట్టి అన్ని ఎర్రజెండా పార్టీలు ఏకం కావాలని కూనంనేని సాంబశివరావు పిలుపునిచ్చారు. పార్టీ ప్రారంభించి 100 సంవత్సరాలైనా ఇంకా నవ యవ్వనంతో పార్టీ ముందుకు పోతుందన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీ, జాతీయ కార్యదర్శి సయ్యద్ అజీజ్ పాషా,మాజీ ఎమ్మెల్యే, జాతీయ కార్యవర్గ సభ్యుడు చాడ వెంకట్రెడ్డి,జాతీయ కార్యవర్గ సభ్యులు పశ్య పద్మ, రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు భాగం హేమంతరావు,కలవన శంకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి,జిల్లా కార్యదర్శులు నెల్లికంటి సత్యం, గోదా శ్రీరాములు,బెజవాడ వెంకటేశ్వర్లు, సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు,మల్లేపల్లి ఆదిరెడ్డి, ఉజ్జిని యాదగిరిరావు పాల్గొన్నారు.

# ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి

యువతకు ఆర్టీసీ ఎండి సజ్జన్నార్ హెచ్చరిక



హైదరాబాద్, డిసెంబర్ 30 (జనం సాక్షి) : బెట్టింగ్ యాప్‌లు ఎంతో మంది ప్రాణాలను బలి తీసుకుంటున్నాయని టీజీఆర్టీసీ ఎండీ, ఐపీఎస్ అధికారి వీసీ సజ్జనార్ అన్నారు. కాసులకు కక్కుర్తిపడి వాటికి ప్రచారం చేయొద్దని సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్లకు ఆయన సూచించారు. ఈమేరకు 'ఎక్స్'లో పోస్టు చేశారు. 'రాత్రికి రాత్రే కోటీశ్వరులు కావొచ్చని.. ఇన్‌ఫ్లుయెన్సర్లు సోషల్ మీడియాలో విడుదల చేసే వీడియోల వల్ల అమాయకులు ఆన్‌లైన్ బెట్టింగ్ మహమ్మారికి బానిసలవుతున్నారు. బంగారు జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. స్వలాభం కోసం ప్రజాశ్రేయస్సును విస్మరించడం ఎంత వరకు సమంజసం? సమాజ క్షేమం పట్టని మీ పెడధోరణులు క్షమించరానివి. కష్టపడకుండానే కాసులు పోగేసుకోవాలన్న ఆలోచన అనర్థమని యువత గుర్తించాలి. స్వార్థ సోషల్ మీడియా ఇన్‌ఫ్లుయెన్సర్ల మాటలు నమ్మి ఆన్‌లైన్ బెట్టింగ్ మాయలో పడకండి. ఇలాంటి సంఘ విద్రోహ శక్తులకు దూరంగా ఉండండి' అని సజ్జనార్ పేర్కొన్నారు.

Printed, Published and Owned by M.M.RAHMAN Printed at M/s. Manair Enterprises, Plot No. 16E/4, IDA, Kattedan, Ranga Reddy Dist, Telangana - 500077, Published at #119&120, 1st Floor, Down Town Mall, Lakdikapul, Hyderabad, Telangana-500004. Editor : M.M.RAHMAN RNINo. APTEL/2013/50370